మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ 09 సోమవారం డిసెంబర్ 2024 పేజీలు 8-12 వెల: రూ.6 సంపుటి:3 సంచిక: 84
Navabhoomi daily fallows..

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ



- నేటి నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం
- శాసనసభ,శాసనమండలి సమావేశాలు ప్రారంభం
- తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై సీఎం ప్రకటన
- సభ ముందుకు 2 కొత్త బిల్లులతో పాటు కీలక బిల్లులు
- ఏడాది పాలనను వివరించేందుకు సర్కార్ సిద్ధం

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ఖరారయ్యాయి. డిసెంబర్ 9వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సోమవారం ఉదయం 10.30 గంటలకు శాసన సభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఉదయం 10:30గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభం అవుతాయి. మొదటి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయనున్నారు. సభలో ఏడు చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వంప్రవేశ పెట్టనుంది.

**గవర్నర్ ఆమోదం ..**
ఈనెల 9వ తేదీ నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి గవర్నర్ నుంచి ఆమోదం లభించింది. దాంతో శాసనసభ కార్యదర్శి నర్సింహాచార్యులు ఉత్తర్వులను జారీ చేశారు. అసెంబ్లీతో పాటే శాసన మండలి సమావేశాలు కూడా సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 9న ఉదయం 10.30 గంటలకు ఉభయ సభలు ప్రారంభమవుతాయి. ఈ సమావేశాల్లో రెండు కొత్త బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, రికార్డ్స్ ఆఫ్ రైట్స్(ఆర్‌వోఆర్) బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. గతంలో ఇద్దరు వరకు

## లంచాల మయం

- అవును లంచాలిస్తున్నామని బహాటంగా చెప్పిన ట్రేడర్లు
- తాజా సర్వేలో తేల్చేసిన 66 శాతం వ్యాపారులు..!
- లంచం ఇచ్చి ప్రభుత్వ సేవలు పొందుతున్నామన్న వ్యాపారులు
- ఇప్పటివరకూ వివిధ అనుమతులు, కొటేషన్లు, ఆర్డర్ల కోసం
- తాము వివిధ ప్రభుత్వ శాఖలకు, అధికారులకు లంచాలు
- లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వే కలకలం



హైదరాబాద్-నవభూమిబ్యూరో
భారత్‌లో లంచాల సంస్కృతి ఏ స్థాయిలో ఉందో తెలియజేసే తాజా సర్వే నివేదిక ఒకటి బయటికి వచ్చింది. ఆన్ లైన్ ప్లాట్ ఫామ్ లోకల్ సర్కిల్స్ తాజాగా వ్యాపారాలపై నిర్వహించిన సర్వేలో షాకింగ్ విషయాలు బయటికి వచ్చాయి. ఇందులో ప్రభుత్వానికి వివిధ వ్యాపారులు ఏ మేరకు లంచాలు ఇస్తున్నారో తేలింది. లంచం ద్వారా వారు ఏయే ప్రభుత్వ సేవలు పొందుతున్నారో కూడా ఇందులో వెల్లడైంది.
లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో ఏకంగా 66 శాతం మంది వ్యాపారులు తాము లంచం ఇచ్చి ప్రభుత్వ సేవలు పొందుతున్నట్లు తేల్చిచెప్పేశారు. ఇప్పటివరకూ వివిధ అనుమతులు, కొటేషన్లు, ఆర్డర్ల కోసం తాము ఇలా వివిధ ప్రభుత్వ శాఖలకు, అధికారులకు లంచాలు సమర్పించుకున్నట్లు వారు వెల్లడించారు. ఇందులో తూనికలు కొలతలు, ఆహారం, డ్రగ్ కంట్రోల్, జీఎస్టీ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఆరోగ్యశాఖలు ఉన్నట్లు వారు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 18 వేల మంది వ్యాపారాలు పాల్గొన్న ఈ సర్వేలో 54 శాతం మంది తమను లంచం ఇవ్వక తప్పని పరిస్థితులు కల్పిస్తున్నారని అభిప్రాయపడ్డారు. అలాగే 46 శాతం మంది తాము స్వచ్ఛందంగా లంచాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల అనుమతి ప్రక్రియను వేగవంతం చేయడానికి, లైసెన్స్ నకిలీ కాపీలను పొందడం లేదా ఆస్తి విషయాలతో ఏదైనా చేయాలనుకున్నప్పుడు లంచాలు తప్పనిసరిగా మారినట్లు సర్వే నివేదిక చెబుతోంది. ఈ సర్వేలో పాల్గొన్న 66 శాతం వ్యాపారులు గత 12 నెలల్లో ఏదో రూపంలో ఎవరో ఒకరికి లంచం ఇచ్చినట్లు చెప్పారు. కేవలం 16 శాతం మాత్రం తాము ఎవరికీ లంచం ఇవ్వలేదని తెలిపారు. మరో 19 శాతం మంది తాము ఎవరికీ లంచం ఇవ్వాల్సిన అవసరం రాలేదని చెప్తున్నారు.

## విగ్రహ మార్పు మూర్ఖత్వమే..

- తెలుగు తల్లి విగ్రహంలో మార్పులపై తొలిసారిగా స్పందించిన కేసీఆర్
- ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? మార్పులు చేసుకుంటూ పోతే ఎలా?
- నామీద కోపంతో తెలుగుతల్లి విగ్రహానికి మార్పులు చేస్తున్నారు..
- హైడ్రా, లగచర్ల పరిణామాలతో దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రతిష్ఠకు మసక
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ
- సభలో వ్యవహరించాల్సిన తీరుపై కేసీఆర్ మార్గదర్శనం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన ఆదివారం పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసంలో కొనసాగుతున్న ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమవారం నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఏడాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక విధానాలు, ఆయా వర్గాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అసెంబ్లీ వేదికగా ఎత్తిచూపేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాల కు రావాలని, అంశాల వారీగా ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలన్నారు కేసీఆర్. ఉద్యమంలో తెలంగాణ తల్లి అందించిన స్ఫూర్తిని వివరించాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడం మూర్ఖత్వమని

## 17న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ముర్ము

- శీతాకాల విడిది కోసం రాక
- ఐదురోజుల పాటు నగరంలోనే బస
- 20న సైనిక్‌పురి సీడీఎం కళాశాలలో 'కలర్స్ ప్రజెంటేషన్'లో ముర్ము

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న హైదరాబాద్‌కు రానున్నారు. 21వ తేదీ వరకు ఆమె ఇక్కడే ఉండనున్నారు. 17న మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఆమె నగరానికి చేరుకుంటారు. 18, 19 తేదీల్లో రాష్ట్రపతి నిలయంలోనే ఉంటారు. 20న సికింద్రాబాద్ సైనిక్‌పురిలోని సీడీఎం

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నేడే

- లక్ష మంది మహిళలతో సీఎం రేవంత్ సభ
- ముగియనున్న ఉత్సవాలు
- అనంతరం సీఎం రేవంత్ బహిరంగ సభ
- నేటితో ముగియనున్న ప్రజా విజయోత్సవాలు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం సాయంత్రం 6.05 గంటలకు సచివాలయంలో దాదాపు లక్ష మంది మహిళల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొ ననున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర

## అడుగడుగునా నకిలీ డాక్టర్లు!

- హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఇప్పటివరకు వంద మంది నకిలీ డాక్టర్ల గుట్టురట్టు
- తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీల్లో ఈ భయంకర నిజాలు
- ఎంబీబీఎస్ కానీ.. ఇతర ఎలాంటి పత్రాలు లేకుండానే ప్రాక్టీస్
- తిరుమలగిరిలో మరో నకిలీ వైద్యుడు మోతాదుకు మించి సూదులు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
హైదరాబాద్‌లో శంకర్ దాదా ఎంబీబీఎస్‌లు.. ఎంత మంది ఉన్నారంటే..? ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో వీరి సంఖ్య వందకుపైగానే ఉన్నట్లు వెల్లడైంది. ప్రజల ఆరోగ్యంతో కొంత మంది నకిలీ వైద్యులు ఆటలాడుతున్నారు. అక్కడ ఇక్కడ అని కాకుండా ఎక్కడ చూసినా నకిలీ వైద్యులు పదుల సంఖ్యలో కనిపిస్తున్నారు. ఒకప్పుడు పల్లెల్లోనే కనిపించే నకిలీ వైద్యులు పట్టణాల్లోనూ పెరిగిపోతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో వీరి సంఖ్య వందకుపైగానే ఉన్నట్లు వెల్లడైంది. అన్నింటా అభివృద్ధి సాధిస్తూ దూసుకెళ్తున్న హైదరాబాద్ మహానగరం నకిలీ వైద్యులకు అడ్డాగా మారుతోంది. ప్రజల అనారోగ్యాన్ని ఆసరా చేసుకుని చాలా మంది నకిలీ వైద్యులు పుట్టుకొస్తున్నారు. ఎలాంటి సర్టిఫికెట్లు లేకున్నా నాడీ పట్టి తెలియని వైద్యం అందిస్తున్నారు. చాలా మంది రోగులు ప్రాణాలు కోల్పోయేందుకు కారణం అవుతున్నారు. మరికొందరి ప్రాణాల మీదకు తీసుకొస్తున్నారు. చివరకు పేషెంట్ సీరియస్ అని చావు కబురు చల్లగా చెప్పి ఇతర ఆసుపత్రులకు పంపిస్తున్నా రు. నగరం వ్యాప్తంగానూ ఈ ఫేక్ గాళ్లు విస్తరించారు. ఇటీవల హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఇప్పటివరకు వంద మంది నకిలీ డాక్టర్ల గుట్టురట్టయింది. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీల్లో ఈ భయంకర నిజాలు బయటపడ్డాయి. ఎంబీబీఎస్ కానీ.. ఇతర ఎలాంటి పత్రాలు లేకుండానే ప్రాక్టీస్ చేస్తున్నట్లుగా వెలుగులోకి వచ్చింది. డెంటల్ డిగ్రీ పొందిన ఓ వైద్యురాలు నాగోలులో క్లినిక్ నిర్వహిస్తోంది. డెంటల్ పేరిట పర్మిషన్ పొంది.. ఏకంగా చర్మ వ్యాధులకు చికిత్స చేస్తున్నారు. డెర్మటాలజిస్టులు చేయాల్సిన కాస్మటాలజీ వైద్యాన్ని, హెయిర్ ట్రాన్స్‌పాంట్ చేస్తున్నట్లు తనిఖీల్లో వెలుగు చూసింది. తిరుమలగిరిలో మరో నకిలీ వైద్య డు ప్రాక్టీస్ ప్రారంభించాడు. రోగులకు ఇష్టం వచ్చినట్లుగా యాంటిబయోటిక్ ఇంజక్షన్లు, ఐవీ ఫ్లూయిడ్స్

## సంధ్య థియేటర్ ఘటనలో కీలక నిందితుల అరెస్ట్

- వెలుగులోకి సంచలన విషయాలు వెల్లడి
- ఈ ఘటనకు సంబంధించి ముగ్గురి అరెస్టు
- సంధ్య థియేటర్ యజమానితో పాటు మేనేజర్,
- భద్రత చర్యలు చేపట్టని సెక్యూరిటీ మేనేజర్ అరెస్టు
- సినీ హీరో అల్లుఅర్జున్ హాజరవుతారన్న సమాచారం
- లేదన్న డీసీపీ ఆకాంక్ష యాదవ్



2

**హైదరాబాద్-నవభూమి:** పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప -2 సినిమా చూసేందుకు వచ్చి అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు సంచలన విషయాలు మీడియా ముందుకు తెచ్చారు. ఈ ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. సంధ్య థియేటర్ యజమానితోపాటు మేనేజర్‌ను అరెస్టు చేశారు. సరైన భద్రతా చర్యలు చేపట్టని సెక్యూరిటీ మేనేజర్‌ను కూడా అరెస్టు చేశారు. ముగ్గురిని అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీసులు రిమాండ్‌కు పంపించారు.

**వెలుగులోకి సంచలన విషయాలు...**
కాగా.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై

## ధరణి పోర్టల్ ప్రక్షాళన

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కీలక ప్రకటన
- రైతులకు మరింత మేలు జరిగేలా ధరణి పోర్టల్ అభివృద్ధి
- ధరణి పోర్టల్ ప్రక్షాళనకై ఇదివరకే ఓ నిపుణుల కమిటీ
- కమిటీ సూచనలు,సిఫార్సులు పరిగణనలోకి తీసుకుంటాం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
ధరణి పోర్టల్‌లో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతులకు మరింత మేలు జరిగేలా దీన్ని అభివృద్ధి పర్చనున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఈ పోర్టల్‌ను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తామని అన్నారు. ధరణి పోర్టల్ ప్రక్షాళన కోసం ఇదివరకే ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కమిటీ ఇచ్చిన అన్ని సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని,

## తండ్రీ వర్సెస్ కొడుకు!

- మంచు ఫ్యామిలీలో ఆస్తి మంటలు
- మోహన్‌బాబు,మంచు మనోజ్‌ను తీవ్రంగా కొట్టారని వార్తలు
- తీవ్ర గాయాలతో ఆసుపత్రికి వచ్చిన మనోజ్
- పరస్పర ఫిర్యాదులతో మోహన్‌బాబు ఇంటికి పోలీసులు
- ఫిర్యాదులు వాస్తవమేనన్న పోలీసులు
- ఈ ప్రచారంలో వాస్తవం లేదన్న మోహన్‌బాబు టీం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
మోహన్ బాబు - మనోజ్'... మంచు ఫ్యామిలీలోని మంటల్లో నిజమెంత? ఆ సంగతులు అలా ఉంటే... తాజాగా మోహన్ బాబు, మంచు మనోజ్ లు పరస్పరం దాడులు చేసుకున్నారంటూ ఓ వార్త వైరల్ గా మారింది. గతంలో ఓసారి మంచు విష్ణు - మంచు మనోజ్ ఇద్దరూ ఒకరినొకరు కొట్టుకున్నారంటూ ఓ వీడియో నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే. అయితే.. అదేమీ లేదని, ఓ షో కోసమే ఇదంతా చేశామని మనోజ్ చెప్పుకొచ్చారు! ఆ సంగతులు అలా ఉంటే... తాజాగా మోహన్ బాబు, మంచు మనోజ్ లు పరస్పరం దాడులు చేసుకున్నారంటూ ఓ వార్త వైరల్ గా మారింది. అవును... మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ లు ఒకరినొకరు దాడులు చేసుకున్నారని.. ఈ సమయంలో మోహన్ బాబు టీమ్ మనోజ్ పై గట్టిగానే దాడి చేసిందని.. వారిద్దరూ '100'కు డయల్ చేశారని.. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారని.. మనోజ్ గాయాలతో స్టేషన్ కి వెళ్లి మరీ ఫిర్యాదు చేశారని కథనాలొస్తున్నాయి! దీంతో... ఈ విషయం ఒక్కసారిగా వైరల్ గా మారింది. దీనిపై మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ సంచలన

## బంగాళాఖాతంలో అల్పపీడనం

- బంగాళాఖాతంలో అల్పపీడనం
- నేటికి బలపడే అవకాశం..
- దక్షిణ కోస్తా, సీమలో వర్షాలు
- 11 నుంచి మరింత పెరిగే చాన్స్

2



**విశాఖపట్నం-నవభూమిబ్యూరో:** ఆగ్నేయ బంగాళాఖాతం దానికి ఆనుకుని హిందూ మహాసముద్రంలో ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో శనివారం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి ఆదివారానికి బలపడనుంది. ఆ తర్వాతా అదే దిశలో పయనించి ఈనెల 11వ తేదీ నాటికి నైరుతి బంగాళాఖాతంలో ప్రవేశించి, శ్రీలంక, తమిళనాడు మధ్య తీరం దిశగా రానుందని వాతావరణ శాఖ తెలిపింది.
దీని ప్రభావంతో ఈనెల 11వ తేదీ నుంచి దక్షిణ కోస్తా, రాయలసీమల్లో వర్షాలు పెరుగుతాయని పేర్కొంది. కాగా, శనివారం దక్షిణ కోస్తా,

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్ | సోమవారం | 09 । డిసెంబర్ । 2024



## మూసీలో పోసిన మట్టిని వెంటనే తొలగించాలి

**హైదరాబాద్-నవభూమి:** మంచిరేవుల వద్ద మూసీ నది పరివాహక ప్రాంతంలో పోసిన మట్టిని వెంటనే తొలగించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పలు నిర్మాణ సంస్థలను ఆదేశించారు. నది పరివాహకంలో ఎలా మట్టి పోస్తారంటూ ఆదిత్య, ఎన్‌సీసీ, రాజపుష్ప నిర్మాణ సంస్థలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మంచిరేవుల వద్ద మూసీ పరివాహక ప్రాంతాన్ని రంగనాథ్ పరిశీలించారు.రంగారెడ్డి జిల్లా గండిపేట మండల పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ అల్కాపురి టౌన్‌షిప్‌లో అనుహర్ హోమ్స్ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన మార్నింగ్ రాగా గేటెడ్ కమ్యూనిటీని రంగనాథ్ సందర్శించారు. రాగా గేటెడ్ కమ్యూనిటీలో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్‌గా వినియోగించడంపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు రంగనాథ్ క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక మున్సిపల్ కమిషనర్‌తోపాటు నివాసితులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను విచారించారు. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకున్న ప్రకారమే నిర్మాణాన్ని ఉంచాలని, ఎలాంటి వ్యాపార లావాదేవీలు జరకుండా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు.అక్రమ నిర్మాణాలు, వినియోగంపై తెలంగాణ మున్సిపల్ యాక్ట్ సెక్షన్ 178(2) ప్రకారం హైడ్రాకు సమకూరిన అధికారాల మేరకు హైడ్రా తనిఖీలు చేపట్టిందని కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా రాగా కమ్యూనిటీలో గ్రౌండ్‌ఫ్లోర్‌ను కమర్షియల్‌గా మార్చిన పక్షంలో నిర్మాణ సామర్థ్యం సరిపోదని ఆయన సూచించారు.



## గజ్వేల్‌లో హిట్ అండ్ రన్.. ఇద్దరు కానిస్టేబుళ్లు దుర్మరణం



**గజ్వేల్-నవభూమి:** సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం పట్టణంలోని జాలిగామ బైపాస్ రోడ్డుపై గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు కానిస్టేబుళ్లు మృతిచెందారు. మృతులను పరందాములు, వెంకటేశ్‌గా గుర్తింరు. వీరిలో పరందాములు రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో, వెంకటేశ్ దౌల్తాబాద్ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అయితే వీరిద్దరు ఈసీఎల్‌లో జరుగుతున్న మారథాన్ రన్నింగ్‌లో పాల్గొనడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కాగా, కానిస్టేబుళ్ల మృతిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

## హైదరాబాద్‌లోని పలు చోట్ల వాన..



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌లో వర్షం కురుస్తున్నది. ఆదివారం తెల్లవారుజాము నుంచే పలు చోట్ల వాన పడుతున్నది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, బేగంపేట, కూకట్‌పల్లి, బాలానగర్, కుత్బుల్లాపూర్, మూసాపేట, నాంపల్లి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తున్నది. నగరం మొత్తం మేఘావృతమై ఉన్నది. ఇక రాష్ట్రంలోని పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఆగ్నేయ బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న ఈక్వటోరియల్ హిందూ మహా సముంద్రం మీదుగా ఉన్న ఆవర్తన ప్రభావంతో అల్పపీడనం ఏర్పడిందని ఐఎండీ తెలిపింది. ఆదివారం సాయంత్రానికి అది బలపడే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

## తెలంగాణ తల్లి విగ్రహంపై అసభ్యకర పోస్టులు

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ తల్లి విగ్రహం మీద అసభ్య పదజాలంతో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న జర్నలిస్టు శంకర్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శనివారం బేగంబజార్ పోలీసులకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శులు కైలాశ్ సజ్జన్, జంగా శ్రీనివాసరావు, హైదరాబాద్ కోఆర్డినేటర్ వీఎస్ వంశీలు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. స్త్రీలనే గౌరవం కూడా లేకుండా కేవలం రాజకీయ లబ్ధికోసం సీఎం రేవంత్ రెడ్డి సతీమణి, కుమార్తెల ఫొటోలను జత చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహం పట్ల సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెడుతున్నారన్నారు. జర్నలిస్టు శంకర్, యూట్యూబ్ చానల్ నిర్వాహకులు గతంలోనూ ఇలాంటి పోస్టులు చేశారని, శంకర్ జైలుకు కూడా వెళ్లాడని ఫిర్యాదులో గుర్తుచేశారు. వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

## సంధ్య థియేటర్ ఘటనలో కీలక నిందితుల అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్పా -2 సినిమా చూసేందుకు వచ్చిన దిల్‌సుక్‌నగర్‌కు చెందిన రేవతి అనే మహిళ మృతిచెందింది. ఈ విషయాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకుని విచారణ చేపట్టారు. ఈ కేసులో ముగ్గురిని ఇవాళ అరెస్ట్ చేశారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

**(1వపేజీ తరువాయి)**రాయలసీమల్లో అక్కడక్కడ వర్షాలు కురిశాయి. ఉత్తరాంధ్రలో ఏజెన్సీ, మారుమూల ప్రాంతాల్లో చలి స్వల్పంగా పెరిగింది. కళింగపట్నంలో 20.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## బండి సంజయ్ ఆ వ్యాఖ్యలు బాధించాయి.. మంత్రి సీతక్క భావోద్వేగం



**హైదరాబాద్-నవభూమి:** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మాత్రమే నక్సల్స్ ఉద్యమంలో పాల్గొన్నానని.. వరంగల్‌లో లాయర్‌గా పనిచేశానని గుర్తుచేశారు. తాను మూడు సార్లు ప్రజా ప్రతినిదిగా పనిచేశానని అన్నారు. బీజేపీ పార్టీలో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్‌ది ఏ భావజాలమో బండి సంజయ్ తెలుసుకోవాలని అన్నారు.

%వీఅఅఆరవతీ ూవవష్ట్రుఎఝ%: బండి సంజయ్ ఆ వ్యాఖ్యలు బాధించాయి.. మంత్రి సీతక్క భావోద్వేగం

మహబూబాబాద్: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నాయని మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క ఇవాళ(ఆదివారం) పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడుతూ... తమ ప్రభుత్వానికి సంవత్సర కాలంలో ప్రజలు ఆమోదం తెలిపారన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో అర్బన్ నక్సలెట్స్ ఉన్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్న వాఖ్యలను ఖండిస్తున్నానని మంత్రి సీతక్క అన్నారు.

తాను మాత్రమే నక్సల్స్ ఉద్యమంలో పాల్గొన్నానని.. వరంగల్‌లో లాయర్‌గా పనిచేశానని గుర్తుచేశారు. తాను మూడుసార్లు ప్రజా ప్రతినిదిగా పనిచేశానని అన్నారు. బీజేపీ పార్టీలో ఉన్న ఎంపీ ఈటల రాజేందర్‌ది ఏ భావజాలమో బండి సంజయ్ తెలుసుకోవాలన్నారు. నేరుగా బండి సంజయ్ తనపై కామెంట్స్ చేయండి , కానీ క్యాబినెట్ అంతటిని అనడం సరికాదని అన్నారు. బీజేపీ మద్దతుతో టీడీపీ నుంచి గతంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని గుర్తుచేశారు. వరంగల్, కరీంనగర్ పోరాటాల గడ్డ అని.. ఈ విషయం బండి సంజయ్ తెలుసుకోవాలని మంత్రి సీతక్క చెప్పారు.బీజేపీ అగ్ర నాయకులు మోదీ, అమిత్ షాలు మావోయిస్టులను జన జీవన స్రవంతిలోకి రమ్మని అంటుంటే బండి సంజయ్ తమను అర్బన్ నక్సలెట్స్ అనడం శోచనీయమన్నారు. తాను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి తనను చాలా విధాలుగా సోషల్ మీడియాలో ట్రోల్ చేసి మనసును నొప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. బండి సంజయ్ తన వాఖ్యలను వెనుక్కు తీసుకోవాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.ఎన్‌కౌంటర్ లేని తెలంగాణ, శాంతి భద్రతల తెలంగాణనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదలకు ఇళ్లు, భూములు పంపిణీ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసిందని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మార్కెట్ పదవులు పొందగానే సరిపోదు అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో రైతులకు రుణాలు రీ షెడ్యూల్ చేయకపోవడంతో రుణమాఫీ అర్హతను కోల్పోయారని మంత్రి సీతక్క తెలిపారు.

## వస్తే గౌరవం పెరుగుతోంది.. లేకుంటే..



**హైదరాబాద్-నవభూమి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కల సాకారం చేసిన తల్లి సోనియా గాంధీ జన్మదినం రేపు అంటే.. డిసెంబర్ 9వ తేదీ అని.. ఈ నేపథ్యంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఏర్పాట్లను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణ అంటే దొరలు, దొరసానులు కాదన్నారు. రజాకార్లపై తిరుగుబాటు చేసిన సాధారణ మహిళలని ఆయన తెలిపారు. వారి చరిత్ర తెలంగాణలో ఉందని ఆయన వివరించారు. ఆ క్రమంలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సాధారణ మహిళ రూపంలో తయారు చేశామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు.అయితే తెలంగాణ తల్లి ఆవిష్కరణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వస్తే.. ఆయన గౌరవం పెరుగుతోందని.. ఆయన ఈ కార్యక్రమానికి హాజరుకాకుంటే తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణతో సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీజేపీలో నాటి ఎమ్మెల్యే యండల లక్ష్మీనారాయణ తన పదవికీ రాజీనామా చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ కిషన్ రెడ్డి మాత్రం తన పదవికి రాజీనామా చేయలేదని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు హాజరు కాని నేతలకు తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ రావాలని ఆహ్వానిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆహ్వానించింది. శనివారం అంటే.. డిసెంబర్ 7వ తేదీన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.

మరోవైపు తెలంగాణ తల్లి విగ్రహాన్ని గతంలో నాటి టీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ తయారు చేయించారు. తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ సైతం తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో ఇరు విగ్రహాలు మధ్య రూపు రేఖల్లో తీవ్ర మార్పు ఉంది. దీంతో అటు ప్రతిపక్ష బీఆర్ఎస్, ఇటు అధికార కాంగ్రెస్ పార్టీల నేత మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

ఇంకోవైపు 2014లో నాటి యూపీఏ అధ్యక్షురాలు సోనియాగాంధీ 23 జిల్లాలతో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో.. ఆ రాష్ట్ర వాసుల కల సాకారమైనట్లు అయింది. దీంతో సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9వ తేదీ. దాంతో ఆ రోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు.

# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**(1వపేజీ తరువాయి)**సంతానం ఉన్న వారికి మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండేది. అయితే ప్రభుత్వం దీనిని సవరించి ముగ్గురి సంతానం ఉన్నా పోటీ చేసే అవకాశం కల్పించబోతోంది.

రేపు శాసన సభ ముందుకు ఐదు ఆర్డినెన్సులు, రెండు వార్షిక నివేదికలు రానున్నాయి. తెలంగాణ జీతాలు, పింఛన్ల చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) ఆర్డినెన్సును సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టనున్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (సవరణ) ఆర్డినెన్సు 2024ను సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టనున్నారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (సవరణ) ఆర్డినెన్సు 2024ను సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టనున్నారు. తెలంగాణ వస్తువుల, సేవల పన్ను (సవరణ) ఆర్డినెన్సు 2024ను సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) ఆర్డినెన్సు 2024ను సభలో మంత్రి సీతక్క ప్రవేశ పెట్టనున్నారు. తెలంగాణ విద్యుత్ ఆర్థిక సంస్థ లిమిటెడ్ 9వ వార్షిక నివేదిక 2022-23 ప్రతిని సభకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివేదించనున్నారు. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ 7వ వార్షిక నివేదిక 2021-22 ప్రతిని సభకు మంత్రి కొండా సురేఖ నివేదించనున్నారు.

దీనికి సంబంధించినదే పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు. అలాగే ప్రస్తుత రెవెన్యూ చట్టంలో మార్పులు చేసి, కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చేందుకు ఆర్‌వోఆర్ బిల్లును సభలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకోనుంది. అలాగే ఇదివరకు ఉన్న గ్రామ సహాయకులు(వీఏవో), గ్రామ రెవెన్యూ అధికారుల(వీఆర్‌వో) తరహాలో ప్రభుత్వం ఒక కొత్త పోస్టును సృష్టించి, నియామకాలు చేయనుంది. సర్వీసులో ఉన్న కొంత మందిని, ప్రత్యక్ష ఎంపిక ద్వారా మరికొంత మందిని ఈ పోస్టుల్లో నియమించే అవకాశాలున్నాయి. ఇలాంటి అంశాలన్నీ ఆర్ఓఆర్ బిల్లులో ఉన్నాయి. ఈ కొత్త బిల్లులు కాకుండా మరో ఐదు ఆర్డినెన్స్‌లను సభలో ప్రవేశపెట్టి ఆమోదించనుంది.

ఈ సమావేశాల్లో రైతు భరోసా పథకంపై కీలక చర్చ జరగనుంది. దీని విధివిధానాలపై ఇప్పటికే ప్రభుత్వం ఒక ముసాయిదాను తయారు చేసింది. రైతు భరోసా సహాయాన్ని ఎన్ని ఎకరాలకు పరిమితం చేయాలి, ఎలాంటి భూములకు ఇవ్వాలి, కౌలు రైతుల సంగతి ఏమిటి వంటి అంశాలపై చర్చించనున్నారని సమాచారం.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తైన నేపథ్యంలో.. ఈ అసెంబ్లీ సమావేశాలు మరింత రసవత్తరంగా మారే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన, రుణమాఫీ, హైడ్రా, మూసీ ప్రక్షాళణ, రైతు భరోసా వంటి కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. ఇక ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షం.. గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు, లగచర్ల ఘటన, రైతు భరోసా, బోనస్ వంటి అంశాలపై చర్చకు పట్టుపట్టే అవకాశం కనిపిస్తోంది. వీటన్నింటికంటే మరో ముఖ్యమైన అంశం ఈ సమావేశాల్లో మరింత ఉత్కంఠ రేపనుంది.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఒక్కసారి మాత్రమే అది కూడా ఒక్క రోజు మాత్రమే ప్రతిపక్షనేత కేసీఆర్ సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో అసెంబ్లీకి హాజరైన కేసీఆర్.. ఆ రోజు సమావేశం ముగియక ముందే వెళ్లిపోయారు. ఈసారైనా అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా.. లేదా.. అనేది ఆసక్తికరంగా మారింది. ఒక వేళ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ప్రభుత్వ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందనేది మరింత ఆసక్తికరంగా మారింది.

## తండ్రీ వర్సెస్ కొడుకు!

**(1వపేజీ తరువాయి)**కథనాలు ప్రసారం అవ్వడం మొదలైంది. అయితే... ఈ ప్రచారంలో వాస్తవం లేదని.. ఇదంతా అసత్య ప్రచారమని.. ఆస్తి వ్యవహారంలో మంచు మోహన్ బాబు మనోజ్ లు గొడవపడ్డారనేది.. ఫిర్యాదులు చేసుకున్నారనేది అవాస్తవమని పీఆర్ టీమ్ ఖండించింది. ఈ నేపథ్యంలో గొడవ జరిగిన మాట వాస్తవం అని కొంత మంది... అసత్య ప్రచారం అని ఇంకొంతమంది... మనోజ్ స్టేషన్ కి వెళ్లి ఉంటే మీడియాకు కనిపించే వారని మరికొంతమంది ఈ వ్యవహారంపై స్పందిస్తున్నారు. మరోపక్క.. నిప్పులు లేనిదే పొగ రాదని.. ఆ ఫ్యామిలీ నుంచి ఎవరొకరు మీడియా ముందుకు వచ్చి స్పష్టత ఇస్తే తప్ప క్లారిటీ రాదని అంటున్నారు.మంచు మోహన్ బాబు కుటుంబంలో తండ్రి కొడుకుల మధ్య చోటు చేసుకున్న విభేదాల వార్తలు ఈరోజు ఉదయం నుంచి మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ హల్చల్ చేస్తున్నాయి. మంచు మనోజ్ మోహన్ బాబు తనపై, తన భార్య మౌనికపై దాడి చేశాడని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు వార్తలు వచ్చిన వేళ మోహన్ బాబు కుటుంబంలో ఎటువంటి దాడి జరగలేదని మోహన్ బాబు పిఆర్ఓ వివరణ ఇచ్చాడు. మంచు మోహన్ బాబు ఇంట్లో విభేదాలు అయితే అసలు ఏమీ జరగకుండానే మంచు మోహన్ బాబు ఫ్యామిలీ గురించి ఇంత చర్చ జరుగుతుందా అంటే కచ్చితంగా కాదు అనే తాజా పరిణామాలు చెబుతున్నాయి. నిప్పు లేకుండా పొగ రాదు అన్నది ఎంత నిజమో మంచు కుటుంబంలో విభేదాలు ఉండడం వల్లే వార్తలు వచ్చాయి అన్నది అంతే నిజం. అయితే ఈ ఈ వాస్తవం తాజాగా పోలీసులు చేసిన వ్యాఖ్యలతో అర్థమవుతుంది. "తండ్రైన మంచు మనోజ్..ఇక్కడే అసలు ట్విస్ట్" డయల్ 100కు మోహన్ బాబు ఇంటి నుండి కాల్ మంచు మోహన్ బాబు ఇంటికి వెళ్లిన పహాడీ షరీఫ్ ఎస్ఐ మోహన్ బాబు ఇంట్లో గొడవల గురించి క్లారిటీ ఇచ్చారు. తమకు మోహన్ బాబు ఇంటి నుంచి 100 నెంబర్‌కు ఇంట్లో గొడవవుతుంది అన్న కాల్ వచ్చిందని దీంతో తాము హుటాహుటిన జల్ పల్లిలోని మోహన్ బాబు ఇంటికి వెళ్ళామని పేర్కొన్నారు . గొడవ కారణంగానే 100కు కాల్ ఇక రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని మోహన్ బాబు కుటుంబ సభ్యులకు చెప్పామని అయితే వారు కుటుంబంలోని ఇంటర్నల్ సమస్యల కారణంగా కాల్ చేసినట్టుగా పేర్కొన్నారు. ఫిర్యాదు ఇవ్వడానికి మోహన్ బాబు కుటుంబ సభ్యులు సుముఖంగా లేనట్టు పహాడీ షరీఫ్ ఎస్ఐ మాటలను బట్టి అర్థమవుతుంది. పరువు కోసం స్టేట్ మెంట్ ఇచ్చిన మంచు ఫ్యామిలీ మోహన్ బాబు కుటుంబ గొడవల గురించి మీడియాలో వార్తలు ప్రసారం కావడంతో అప్రమత్తమైన మంచు కుటుంబం వారి పరువు మర్యాదలకు భంగం వాటిల్లుతుందని గ్రహించి తమ కుటుంబంలో ఎటువంటి గొడవలు లేవని, ఎవరు ఎవరిపైన ఎటు వంటి దాడి చేయలేదని, పోలీసులకు ఫిర్యాదు చేయ లేదని మీడియాలోనూ సోషల్ మీడియాలోనూ అవాస్త వాలను ప్రసారం చేస్తున్నారని స్టేట్మెంట్ ఇచ్చారు. "పహాడీ షరీఫ్ ఎస్ఐ వ్యాఖ్యలతో గుట్టు రట్టు అయ్యింది.

## విగ్రహ మార్పు మూర్ఖత్వమే..

**(1వపేజీ తరువాయి)**కేసీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు. "హైడ్రా, లగచర్ల పరిణామాలతో దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రతిష్ఠ ఏ విధంగా మసకబారుతోం దని.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలపై ప్రజల ఎదురు చూపులు, నిరసన వంటి అంశాలను సభ దృష్టికి తేవడానికి ఏయే చర్యలు తీసుకోవాలి? వంటి అంశాలపై కేసీఆర్ మార్గనిర్దేశం చేస్తున్నట్లు సమాచారం.

## అడుగడుగునా నకిలీ డాక్టర్లు!

**(1వపేజీ తరువాయి)**ఇస్తున్నాడు. మోతాదుకు మించి ఇస్తున్నట్లుగా గుర్తించారు. దాంతో అతనిపై కేసు నమోదు చేశారు. మరోవ్యక్తి ఏకంగా విదేశాల్లో ఎంబీబీఎస్ చదివినట్లుగా ఎండీ అని బోర్డు పెట్టి వైద్యసేవ చేస్తున్నాడు. ఈయన చర్మ వ్యాధి నిపుణుడిగా చలామణి అవుతున్నాడు. వైద్యులుగా చలామణి అవుతున్న వీరి వద్ద ఎలాంటి పట్టాలు లేవు. ఇక కొందరేమో నకిలీ పట్టాలు సృష్టించి వాటిని లామినేషన్ చేయించి క్లినిక్‌లలో పెడుతున్నారు. ఇక.. నకిలీ వైద్యులు ఇలా పుట్టుకొస్తుంటే.. నకిలీ మెడికల్ షాపులు కూడా వందలాది సంఖ్యలో వెలుగుచూస్తున్నారు. దాదాపు 140 వరకు ఇలాంటి దుకాణాలను ఔషధ నియంత్రణ శాఖ గుర్తించింది. ఇదే నకిలీ వైద్యులు.. నకిలీ వైద్యం అందిస్తూనే నకిలీ మందు షాపులు పెడుతున్నారు. వాటి ద్వారా మెడిసిన్ విక్రయిస్తున్నారు. అటు హోల్‌సెల్ డీలర్లు సైతం ఇలాంటి క్లినిక్‌లకు మెడిసిన్స్ సరఫరా చేస్తున్నారు. మరోవైపు.. పెద్ద పెద్ద ఆసుపత్రులకు వెళ్తే కన్సల్టెన్సీ ఫీజు ఎక్కువ అవుతుందని.. వ్యాధుల బారిన పడిన వారు వీరినే ఆశ్రయిస్తుండడం మరింత ఆందోళన కలిగించే అంశం. వారికి ఇష్టారాజ్యంగా స్టెరాయిడ్స్, నకిలీ మందులు అందిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు. ప్రజలు సైతం అలర్ట్‌గా ఉండాలని, లేదంటే ప్రాణాల మీదకు వచ్చే ప్రమాదం లేకపోలేదని వైద్యారోగ్య శాఖ సూచిస్తోంది.

## ధరణి పోర్టల్ ప్రక్షాళన

**(1వపేజీ తరువాయి)**సిఫారసులకు అనుగుణంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈ పోర్టల్ నిర్వహణ బాధ్యతను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసి)కి బదిలాయించనట్లు చెప్పారు. "శుభవార్త.. త్వరలో మహిళల ఖాతాలలో 5 లక్షలు.. ముహూర్తం ఫిక్స్!" అలాగే తెలంగాణ రికార్డ్స్ ఆఫ్ రైట్ 2020 చట్టంలో లోపాలను సరిదిద్దనున్నట్లు మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఈ చట్టంలో మార్పులు చేస్తామని, కొత్త ఆర్ఓఆర్ చట్టం 2024ను ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కొత్త ధరణి యాప్, ఆర్ఓఆర్ చట్టం వల్ల మేలు జరుగుతుందని పునరుద్ఘాటించారు. రైతులు, భూములు ఉన్న ఆసాములు, ప్రజలకు భరోసా, భద్రత కలిగించేలా ధరణిలో మార్పులు ఉంటాయని పొంగులేటి హామీ ఇచ్చారు. దశలవారీగా కొన్ని మార్పులను తీసుకొచ్చామని పేర్కొన్నారు. గతంలో పోర్టల్‌లో ఉండే 33 మాడ్యుళ్లల్లో ఏదైనా ఒకదాంట్లో మార్పులు చేయాల్సి వస్తే కొన్ని సమస్యలు ఉత్పన్నం అయ్యేవని చెప్పారు. ఆ మాడ్యుల్‌లో చేసిన మార్పులు ఏమిటనేది పబ్లిక్ డొమైన్‌లో డిస్ప్లే అయ్యేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.

## 17న హైదరాబాద్‌కు రాష్ట్రపతి ముర్ము

**(1వపేజీ తరువాయి)**కాలేజ్‌లో నిర్వహించే 'కలర్స్ ప్రజెంటేషన్' కార్యక్రమంలో పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం 4-5 గంటల మధ్య రాష్ట్రపతి నిలయంలో వివిధ రంగాల ప్రముఖులు, అధికారులతో కలిసి ఆమె తేనీటి విందులో పాల్గొంటారు.21న ఉదయం కోఠి ఉమెన్స్ కళాశాలను సందర్శించి కళాశాల అవరణలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం బేగంపేట్‌కు చేరుకొని ఢిల్లీకి బయలుదేరుతారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లపై దృష్టిపెట్టారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, కంటోన్మెంట్ బోర్డు సీఈవోల పర్యవేక్షణలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతికుమారి ఆదేశించారు.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నేడే


**(1వపేజీ తరువాయి)**వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను హైదరాబాద్‌కు తీసుకురానున్నారు. లక్ష మంది జనసమీకరణ నేపథ్యంలో సచివాలయం పరిసర ప్రాంతాల ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లించనున్నారు. విగ్రహావిష్కరణ నుంచి రాత్రి వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విగ్రహావిష్కరణ, బహిరంగ సభ తరువాత రాత్రి 7.30 గంటలకు ఎన్టీఆర్ మార్గ్ వద్ద డ్రోన్ షో, 8గంటలకు బాణసంచా ప్రదర్శన ఉంటుంది. అనంతరం హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో ప్రముఖ సినీ సంగీత దర్శకుడు తమన్ నేతృత్వంలో మ్యూజికల్ కార్యక్రమం నిర్వహిస్తారు. కాగా, తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలోని ప్రధాన ద్వారం ఎదురుగా ప్రభుత్వం ఏర్పాటుచేసింది. విగ్రహావిష్కరణ నేపథ్యంలో విగ్రహానికి రెండువైపులా వేదికలను సిద్ధం చేశారు. ఎడమ వైపు ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు కూర్చునేందుకు వీలుగా ఒక వేది కను, మరోవైపు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం మరో వేదికను సిద్ధం చేశారు. ఈ రెండు వేదికలకు ఎదురుగా అతిథులు, ప్రముఖులతో పాటు మహిళలు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు ఏర్పాటు చేస్తున్నారు.

వివాదాలు, ఆరోపణల నడుమ..

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన తెలంగాణ తల్లి విగ్రహం పలు వివాదాలు, ఆరోపణల నడుమ సోమవారం ఆవిష్కరణ కాబోతోంది. గత ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహంలో రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని, దొరసాని తరహాలో ఉందని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆరోపించింది. ఈ క్రమంలోనే గతేడాది డిసెంబరులో అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ తల్లి విగ్రహంపై దృష్టిపెట్టింది. విగ్రహం ఎలా ఉండాలనే దానిపై సమాలోచనలు జరిపి.. ప్రస్తుత విగ్రహాన్ని రూపొందించారు. అయితే కాంగ్రెస్ ఆవిష్కరించబోయే విగ్రహ నమూనాను విడుదల చేసినప్పటి నుంచి ప్రతిపక్ష బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. అధికార పార్టీ రూపొందించిన విగ్రహం తెలంగాణ తల్లి కాదని, కాంగ్రెస్ తల్లి అంటూ తీవ్రంగా విమర్శించారు. ఇక గత విగ్రహంలో ఉన్నట్లుగా కిరీటం ప్రస్తుత విగ్రహంలో ఎందుకు లేదంటూ కూడా ఆ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ నెల 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న 'ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు' సోమవారంతో ముగియనున్నాయి.

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నుంచి నడుచుకుంటూ తన చాంబర్‌కు వెళ్లారు.

## అత్యవసరమైతే ట్యాపింగ్!



**న్యూఢిల్లీ-నవభూమి:** అత్యవసర పరిస్థితుల్లో ఐజీ లేదా ఆ పైస్థాయి పోలీసు అధికారి ఫోన్ ట్యాపింగ్‌కు ఆదేశాలు జారీ చేయవచ్చని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఫోన్ ట్యాపింగ్ తాజా నిబంధనలను జారీ చేస్తూ కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ శుక్రవారం ఓ నోటిఫికేషన్‌ను వెలువరించింది. ట్యాపింగ్‌కు ఆదేశాలు జారీ చేసిన అధికారి ఏడు పని దినాల్లో సదరు ఆదేశాలు నిజమైనవేనని నిర్ధారించకపోతే.. ట్యాపింగ్ ద్వారా సేకరించిన వివరాలను దేనికీ ఉపయోగించవద్దని ఈ నిబంధనల్లో పేర్కొన్నారు. రెండు పనిదినాల్లో ఆ వివరాల తాలూకు పత్రాలను ధ్వంసం చేయాలని స్పష్టం చేశారు. ఏదైనా



మారుమూల ప్రాంతంలో ఫోన్ ట్యాపింగ్ కోసం ఆదేశాలు జారీ చేయటానికి సంబంధిత అధికారికి సాధ్యం కాకపోతే, ఆ అధికారి తర్వాత స్థానంలో ఉన్న అధికారి (ఐజీ ర్యాంకుకు తగ్గని వారు) ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపారు. సదరు అధికారి కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందినవారై ఉండవచ్చని పేర్కొన్నారు. కాగా, ట్యాపింగ్ ఆదేశాలను కేంద్రస్థాయిలోనైతే క్యాబినెట్ కార్యదర్శి, న్యాయశాఖ, టెలికాం శాఖల కార్యదర్శులతో కూడిన కమిటీ సమీక్షించాల్సి ఉంటుందని.. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ కార్యదర్శి, న్యాయ, హోంశాఖల కార్యదర్శులతో కూడిన కమిటీ సమీక్షించాలని కేంద్రం స్పష్టం చేసింది.

## ప్రతిపక్షాలు ప్రజాతీర్పును స్వాగతించాలి : ఏక్‌నాథ్ షిండే



**ముంబై - నవభూమి:** మహారాష్ట్రలో అధికార మహాయుతి కూటమి గెలుపుపై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తుండటాన్ని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే స్పందించారు. ఓడినప్పుడల్లా ఈవీఎంలను తప్పుపట్టడం వారికి అలవాటుగా మారిందని విమర్శించారు. మహారాష్ట్ర ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మెజారిటీని ప్రతిపక్షాలు స్వాగతించాలని ఆయన సూచించారు. గడిచిన రెండేళ్ల మహాయుతి కూటమి పాలనలో ఎన్నో పనులు చేశామని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశామని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. దాని ఫలితమే ఈ ఎన్నికల్లో తమ విజయమని అన్నారు. ఇటీవల మహారాష్ట్రతోపాటు జార?ండ్ అసెంబ్లీకి, వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కూడా ఎన్నికలు జరిగాయని, అక్కడ వాళ్లే (ప్రతిపక్షాలు) గెలిచారని, కాబట్టి అక్కడ ఈవీఎంలు బాగున్నట్లని షిండే విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో తమకు 43.55 శాతం ఓట్లు రాగా, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమికి 43.71 శాతం ఓట్లు పోలయ్యాయని ఏక్‌నాథ్ షిండే చెప్పారు. కేవలం 0.16 శాతం ఓట్ల తేడావల్ల వాళ్లు 31 స్థానాల్లో గెలిస్తే.. తాము 17 స్థానాల్లో మాత్రమే గెలిచామని తెలిపారు. అప్పుడు వాళ్లు ఈవీఎంలపై ఎందుకు వ్యతిరేకత వ్యక్తం చేయలేదని ప్రశ్నించారు. ఈవీఎంల స్కామ్‌ను సాకుగా చూపి ఆదివారం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేయలేదని, కానీ ఇవాళ చేశారని, అంటే ఒకరోజులో ఈవీఎంల స్కామ్ ముగిసిపోయిందా..? అని ఆయన నిలదీశారు.

## ఒకరిపై ఒకరు కాల్పులు.. ఉదంపూర్‌లో ఇద్దరు పోలీసులు మృతి..!



**శ్రీనగర్-నవభూమి:** జమ్మూకశ్మీర్‌లోని ఉదంపూర్‌లో ఇద్దరు పోలీసులను కాల్చివేశారు. ఈ ఘటనలో మరో పోలీస్ గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఆదివారం ఉదంపూర్ జిల్లా కేంద్రంలోని కాళీమాత ఆలయం వెలుపల పోలీస్ వ్యాన్‌లో బుల్లెట్ గాయాలతో మృతి చెందిన పోలీసుల మృతదేహాలు కనిపించాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బృందం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడంతోనే ఇద్దరు మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఇద్దరి మధ్య కలహాలే కారణమని అనుమానిస్తున్నారు. రహమ్‌బాల్ ప్రాంతంలో వాగ్వాదం జరిగిందని.. ఆ తర్వాత ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకోవడం ఇద్దరు మృతి చెందారని.. మరొకరు గాయపడ్డారని ఎస్ఎస్పీ అమోద్ నాగ్‌పురే పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ వాహనంలో సోపోర్‌లోని ఎస్‌టీసీ తల్వారాకు వెళ్తుండగా ఈ ఘటన జరిగిందన్నారు. ఈ ఘటన వెనుక నిజానిజాలను తెలుసుకునేందుకు విచారణ జరుపుతున్నట్లు వివరించారు. ప్రాథమిక విచారణలో %ూఖ%-47 రైఫిల్ ఉపయోగించినట్లు తేలింది. గాయపడ్డ వ్యక్తి సురక్షితంగా ఉన్నారని.. పోస్టుమార్టం కోసం ఉదంపూర్ జీఎంసీకి తరలించినట్లు చెప్పారు.

## 'మమతా బెనర్జీ సమర్థురాలు'.. 'ఇండియా' బ్లాక్ లీడర్‌గా శరద్ పవార్ మద్దతు



**ముంబై-నవభూమి:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్‌కు నాయకత్వం వహిస్తానన్న పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ స్పందించారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి సమర్థ నాయకురాలని ఆయన ప్రశంసించారు. శనివారం కొల్హాపూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో శరద్ పవార్ మాట్లాడారు. ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించే ఉద్దేశం, హక్కు మమతా బెనర్జీకి ఉన్నాయని చెప్పారు. 'దేశంలో సమర్థ నాయకురాలు. కూటమికి నాయకత్వం గురించి చెప్పే హక్కు ఆమెకు ఉంది. ఆమె పార్లమెంటుకు పంపిన ఎంపీలు కష్టపడి పని చేయడంతోపాటు అవగాహన కలిగి ఉన్నవారు' అని అన్నారు. కాగా, హర్యానా, జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యాన్ని ఎదుర్కొంది. దీంతో ప్రతిపక్షాల 'ఇండియా' కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహించడంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ దీనిపై ఇటీవల స్పందించారు. 'ఇండియా' కూటమికి నాయకత్వం వహించడానికి సుముఖత వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా తన పాత్రను కొనసాగిస్తూనే ప్రతిపక్ష ఫ్రంట్‌ను నడిపే బాధ్యతను కూడా తాను నిర్వహించగలనని మీడియాతో అన్నారు.

## డిపాజిట్‌పై పన్ను విధించినందుకు.. బ్యాంక్ మేనేజర్‌ను కొట్టిన వ్యక్తి

**అహ్మదాబాద్-నవభూమి:** ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై పన్ను విధించి మినహాయించినందుకు బ్యాంక్ మేనేజర్‌పై ఒక వ్యక్తి ఆగ్రహం వ్యక్తం చేశాడు. వారి మధ్య వాగ్వాదం ఘర్షణకు దారితీసింది. దీంతో బ్యాంక్ మేనేజర్‌ను అతడు కొట్టాడు. అతడి తల్లితో పాటు అక్కడున్న వారు వారిని విడిపించేందుకు ప్రయత్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం వస్త్రాపూర్ ప్రాంతంలోని యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌కు కస్టమర్ జైమన్ రావల్ వెళ్లాడు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై పెరిగిన పన్ను మినహాయింపుపై ఆగ్రహం చెందాడు. దీని గురించి బ్యాంక్ మేనేజర్, అతడి మధ్య వాగ్వాదం జరిగింది. ఇది తీవ్ర ఘర్షణకు దారితీసింది. దీంతో వారిద్దరూ ఒకరినొకరు చొక్కా కాలర్ పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగి తలపై జైమన్ రావల్ కొట్టాడు.

# అచ్చం అఫ్ఘానిస్థాన్ లా.. మరో దేశం



**అఫ్ఘానిస్థాన్ -నవభూమి:** మూడేళ్ల కిందట అఫ్ఘానిస్థాన్ లో ఏం జరిగిందో అందరూ చూశారు.. ఎన్నో ఏళ్ల నుంచి అవకాశం కోసం ఎదురుచూస్తున్న తాలిబన్ మిలిటెంట్ గ్రూప్.. తమ దేశం నుంచి అమెరికా దళాలు వెళ్లిపోయిన మరుక్షణమే తమ జూలు విదిల్చాయి. దీంతో కాందహార్ తో మొదలుపెట్టి ఒక్కో నగరాన్ని వశం చేసుకుంటూ ముందుకు సాగాయి. చివరకు రాజధాని కాబూల్ చేరుకుని తుపాకీలతో గర్జన చేశాయి. దీనికిముందు తాలిబాన్ల పాలనను తలచుకుంటేనే భయమేసి వందల మంది అఫ్ఘాన్ ను వీడి పారిపోయారు. కొందరు విమానాల రెక్కలు పట్టుకుని మరీ 'ఎగిరిపోదామని' ప్రయత్నించారు. ఇప్పు అచ్చం ఇలాగే మరో దేశంలో పరిస్థితులు నెలకొన్నాయి. 15 ఏళ్ల అంతర్యుద్ధం.. అసలే కక్షలతో రగిలే పశ్చిమాసియాలో మరో కీలక పరిణామం. అక్కడి కీలక దేశమైన సిరియాలో అంతర్యుద్ధం ఇప్పుడు మరింత తీవ్రమైంది. తిరుగుబాటుదారులు ఒక్కో నగరాన్ని వశం చేసుకుంటున్నారు. గత వారం దేశంలో రెండో అతి పెద్ద నగరం అలెప్పోను ఆక్రమించిన వారు.. శనివారం రాత్రి సిరియా రాజధాని డమాస్కస్ ను సైతం ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ పరిణామాలు అచ్చం అఫ్ఘానిస్థాన్ పరిణామాలను తలపిస్తుండడం గమనార్హం. కాగా, అధ్యక్షుడు బషర్ అల్- అసద్ కు వ్యతిరేకంగా 2011లో సిరియాలో అంతర్యుద్ధం మొదలైంది. అయితే, దీనిని రష్యా, ఇరాన్ మద్దతుతో అసద్ అణచివేశారు. మొన్నటివరకు ఈ రెండు దేశాల దళాలు సిరియాలో ఉన్నాయి. అయితే, ఇటీవల ఇజ్రాయెల్ పై దాడి కోసం ఇరాన్, ఉక్రెయిన్ యుద్ధంతో రష్యా బలహీనపడ్డాయి. దీంతో సిరియా నుంచి క్రమంగా తప్పుకోసాగాయి. లేదా బలహీనం అయ్యాయి. ఇదే సమయంలో అమెరికా, ఇజ్రాయెల్ పరోక్ష మద్దతుతో తిరుగుబాటుదారులు పుంజుకున్నారు. ప్రభుత్వ దళాలను తరిమికొట్టారు. ఒక్కోటిగా నగరాలను వశం చేసుకుంటూ దేశ రాజధాని డమాస్కస్ నూ ఆధీనంలోకి తీసుకుకున్నారు. దీంతో దేశం అంతా రెబల్స్ చేతుల్లోకి వెళ్లిపోయింది. డమాస్కస్ ను చుట్టుముట్టడం ద్వారా.. ఆపరేషన్ చివరి దశను ప్రారంభించినట్లు 'హయాత్ తహరీర్ అల్ షమ్' (హెచ్‌టీఎస్) నేతృత్వంలోని తిరుగుబాటు దళాల ప్రతినిధి హసన్ అబ్దుల్ ఘనీ ఇప్పటికే ప్రకటించారు. అధ్యక్షుడు బషర్ అల్- అసద్ డమాస్కస్ ను విడిచి వెళ్లినట్లు ఓ సీనియర్ అధికారి కూడా స్పష్టం చేశారు.

## ఎక్స్ రే తీస్తే కనిపించింది... జైల్లో ఖైదీ ఫోన్ ఎక్కడ దాచుకున్నాడో తెలుసా?




**న్యూఢిల్లీ-నవభూమి:** సదరు వ్యక్తి వద్ద ఒంటిపై దుస్తులు తప్ప మరేమీ ఉండే అవకాశం ఇవ్వరు! అనంతరం లోపల కట్టుదిట్టమైన భద్రత, పూర్తి స్థాయి నిఘా ఉంటుంది. ఈ సమయంలో ఓ ఖైదీ దగ్గర మొబైల్ ఉండటం ఒకెత్తు అయితే.. అది దాచిన చోటు మరొకెత్తు అన్నట్లుగా ఉంది! . జైల్లో ఎంత కఠినమైన నిబంధనలు ఉంటాయనేది తెలిసిన విషయమే. జైల్లో ఉన్న వ్యక్తులు తమ వారు ఎవరితోనైనా మాట్లాడుకోవాలంటే ముందుగా దరఖాస్తు చేసుకోవాలి! అలాంటి జైల్లో ఒక వ్యక్తి సెల్ లో మొబైల్ ఛార్జర్ కనిపించింది. దీంతో... పోలీసులు సెర్చింగ్ మొదలుపెట్టారు. ఎక్కడ వెతికినా, ఎలా వెతికినా ఆ సెల్ ఫోన్ ఎక్కడుందో కనిపించలేదు. వివరాల్లోకి వెళ్తే... గుజరాత్ లోని భావ్ నగర్ జైల్లో రవి బరయ్య (33) అనే ఖైదీ పోక్సో కేసులో అరెస్టై.. ఈ ఏడాది అక్టోబర్ 19 నుంచి లోపలే ఉంటున్నాడు. ఈ క్రమంలో తాజాగా జైల్లో తనిఖీలు చేపట్టగా.. అక్కడ మొబైల్ ఫోన్ ఛార్జర్ కనిపించింది. దీంతో.. అధికారులకు సందేహం వచ్చి వెతుకులాట ప్రారంభించారు. వారు ఎంత వెతికినా ఫోన్ దొరకలేదు. అయితే... రవి బరయ్యపై అనుమానంతో అతడిని పూర్తిగా పరిశీలించారూ పోలీసులు. అయినప్పటికీ అతడి వద్ద సెల్ ఫోన్ దొరకలేదు! అయినప్పటికీ జైలు అధికారులకు సందేహం తీరలేదు.. ఇంకా అతడిని అనుమానిస్తూనే ఉన్నారు. ఈ సమయంలో అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లి ఎక్స్ రే తీయించారు. ఆ ఎక్స్ రే రిపోర్ట్ చూసి అధికారులు నివ్వెరపోయారు. ఒక్కసారిగా షాకైపోయారు. సదరు ఖైదీ సెల్ ఫోన్‌ను మలద్వారంలో దాచినట్లు గుర్తించారు. దీంతో అతడిపై బీ.ఎన్.ఎస్. 223, ఖైదీల చట్టంలోని సెక్షన్ 42, 43, 45 (12)ల కింద కేసు నమోదు చేశారు. మరోపక్క ఇతడి వద్దకు సెల్ ఫోన్ ఎలా వచ్చిందనే విషయంపైనా ఆరాతీస్తున్నారు.

## ఆఫీసుకు వెళ్లండి.. డేటింగ్ చేయండి.. డబ్బులు సంపాదించండి!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆఫీసుకు ఎవరైనా ఎందుకు వెళ్తారు? అని అడిగితే.. అదేమి పిచ్చి ప్రశ్న..? ఆఫీసుకు వెళ్లేది పని చేయడానికి అని సమాధానం వస్తుంది! కానీ... ఆఫీసుకు రండి, డేటింగ్ చేయండి, రివార్డులు కొట్టేయండి అని ప్రకటించింది ఓ కంపెనీ. ఈ సమయంలో ధరల పట్టిక కూడా అందుబాటులోకి తెచ్చింది. ఆ లెక్క ఏమిటి.. ఈ వ్యవహారం ఏమిటి అనేది ఇప్పుడు చూద్దాం..! చైనాలోని ఓ టెక్ కంపెనీ తాజాగా ఓ ఆసక్తికర డేటింగ్ ప్రోగ్రాం ను ప్రకటించింది. ఇందులో భాగంగా... ఉద్యోగులు బయట నుంచి సింగిల్స్ ను సంస్థకూ చెందిన డేటింగ్ ఫ్లాట్ ఫాంలో రిజిస్టర్ చేయించాలి. అలా చేస్తే.. ఒక్కో సింగిల్ కు రూ.770 చొప్పున సంస్థ సదరు ఉద్యోగికి చెల్లిస్తుంది. దీనికి కొనసాగింపు ఆఫర్ కూడా ఉంది. ఇందులో భాగంగా... డేటింగ్ ఫ్లాట్ ఫాంలో రిజిస్టర్ అయిన వారిలో ఎవరైనా ఉద్యోగులకు నచ్చి, కనీసం మూడు నెలల పాటు రిలేషన్ లో ఉంటే.. ఇటు సంస్థలోని ఉద్యోగికి, చేరిన సింగిల్‌కు, తనను ఫ్లాట్ ఫాంలో చేర్పించిన ఉద్యోగికి ఒక్కొక్కరికీ రు.11,700 చొప్పున రివార్డు కూడా ఇస్తారంట. దీంతో ఈ ఆఫర్ ఒక్కసారిగా సంచలనంగా మారింది. దీంతో.. ఆ కంపెనీలోని ఉద్యోగులు ఈ విషయంపై పూర్తి స్థాయిలో కాన్సంట్రేషన్ చేశారో ఏమో కానీ... కొద్ది రోజుల్లోనే సుమారు 500 వరకు సింగిల్స్ ని నమోదు చేయించారంట. ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్న సంస్థ యజమానులు.. దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని వెల్లడించారని అంటున్నారు. ఇది దేశం సమస్యకు ఓ పరిష్కారం అని చెబుతున్నారు. మరో దేశం తిరుగుబాటుదారుల వశం వాస్తవానికి చైనాలో జననాల రేటుతో పాటు పెళ్లిళ్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. ఒకప్పుడు ప్రపంచంలోని అత్యధిక జనాభా కలిగిన దేశాల్లో టాప్ లో ఉన్న చైనాకు ఇప్పుడు రివర్స్ సమస్య ఎదురైంది! ప్రధానంగా యువత పెళ్లి చేసుకునే విషయంపై ఆసక్తి చూపించడం లేదని.. ఇక పిల్లలకు సంబంధించిన ప్రస్థావనే తేవడం లేదని అంటున్నారు. 2024 మొదటి మూడు త్రైమాసికాల్లో 4.74 మిలియన్ల వివాహాలు నమోదు కాగా.. గత ఏడాది రిజిస్టర్ అయిన 5.69 మిలియన్లతో పోలిస్తే ఇది 16.6 శాతం తక్కువ. ఇక 2022లో ప్రతీ వెయ్యిమందికి సగటున 6.77 జననాలు నమోదైతే.. 2023లో ఆ సంఖ్య 6.39కి పడిపోయిందని గణాంకాలూ చెబుతున్నాయి. ఇలా సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గిపోతుండగా.. మరోవైపు వృద్ధ జనాభా పెరిగిపోతుంది. ఈ క్రమంలోనే 2030 నాటికి 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్య 30 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ సమస్యను పరిష్కరించడానికి ఇప్పటికే చైనా ప్రభుత్వం తో పాటు పలు సంస్థలు నడు బిగించాయి. ఇందులో భాగంగానే ఇప్పుడు చెప్పుకున్న ఒక ప్రయత్నం. ఏది ఏమైనా... ఈ టెక్ కంపెనీ చేసిన ప్రయత్నం బాగానే సక్సెస్ అవుతుంద్ని అంటున్నారు. మరి ముందు ముందు ఇంకా ఎలాంటి ఆఫర్లు వస్తాయనేది వేచి చూడాలి!

# అప్పగింత 'అంత' ఆలస్యమా?





**ముంబై - నవభూమి:** కొనుగోలుదారుకు ఫ్లాట్‌ను స్వాధీనం చేయడంలో తీవ్ర ఆలస్యం చేసిన బిల్డర్‌కు జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) గట్టిగా బుద్ధి చెప్పింది. ఫ్లాట్ నిర్మాణం పూర్తి కాకముందే కొనుగోలుదారు నుంచి తీసుకున్న సొమ్ముపై వడ్డీ పరిహారం చెల్లించాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళితే, మహారాష్ట్రలోని పన్వెల్‌లో ఫ్లాట్ కొనుగోలుదారుతో బిల్డర్ 2011 జూలైలో అమ్మకపు ఒప్పందం చేసుకున్నారు. దాని ప్రకారం ఫ్లాట్ విలువ రూ.64,56,768గా నిర్ణయించుకున్నారు. ఒప్పంద సమయంలో కొనుగోలుదారు నుంచి బిల్డర్ రూ.62,63,060 స్వీకరించారు. ఫ్లాట్‌ను 2013 మార్చిలో కొనుగోలుదారుకు స్వాధీనం చేస్తానని బిల్డర్ హామీ ఇచ్చారు. మిగిలిన సొమ్మును ఫ్లాట్‌ను స్వాధీనం చేసే సమయంలో చెల్లించేందుకు ఇద్దరి మధ్య అంగీకారం కుదిరింది. కానీ బిల్డర్ రకరకాల కారణాలు చెప్తూ ఫ్లాట్ నిర్మాణాన్ని పూర్తి చేయలేదు. గడువు లోగా ఫ్లాట్‌ను స్వాధీనం చేయకపోవడంతో కొనుగోలుదారు మహారాష్ట్ర రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో బిల్డర్ చివరికి 2019 ఫిబ్రవరిలో నిర్మాణం పూర్తి చేసి, ఫ్లాట్‌ను కొనుగోలుదారుకు ఇచ్చారు. అయితే ఆ సమయానికి కొనుగోలుదారు మరణించారు. అయితే కొనుగోలుదారు కొడుకు తండ్రి తరపున కమిషన్‌లో వాదనలు కొనసాగించారు.

ఈ కేసులో బిల్డర్ వాదనలు వినిపిస్తూ, తాను ఫ్లాట్ కొనుగోలుదారుకు పవర్ ఆఫ్ అటార్నీ రాశానని, ఆయన కుమారునికి కాదని వాదించారు. ఈ వాదనలను రాష్ట్ర కమిషన్ తోసిపుచ్చింది. కొనుగోలుదారు నుంచి తీసుకున్న సొమ్ముపై సంవత్సరానికి 20 శాతం వడ్డీని ఆయన కుమారునికి చెల్లించాలని ఆదేశించింది. అదే విధంగా, ఖర్చుల కింద రూ.25 వేలు, మానసిక వేదనకు పరిహారంగా రూ.1 లక్ష చెల్లించాలని తీర్పు చెప్పింది. ఫ్లాట్‌ను రెండు నెలల్లోగా అప్పగించాలని ఆదేశించింది. అయితే ఈలోగా బిల్డర్ కూడా మరణించడంతో ఈ కేసుపై ఆయన కుమారుడు జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్(ఎన్‌సీడీఆర్‌సీ)లో అప్పీల్ చేశారు. ఫ్లాట్ కొనుగోలుదారు ఎన్ఆర్ఐ అని, ఆయనకు భారత దేశంలో ఫ్లాట్‌ను కొనే అధికారం లేదని వాదించారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను బట్టి సంవత్సరానికి 20 శాతం వడ్డీ అంటే చాలా ఎక్కువ అని తెలిపారు. దీనిపై ఎన్‌సీడీఆర్‌సీ 2024 నవంబరు 6న తీర్పు చెప్తూ, ఎన్ఆర్ఐలు స్వదేశంలో ఇళ్లను కొనవచ్చునని చెప్పింది. ఫ్లాట్ నిర్మాణంలో ఆలస్యానికి బిల్డర్ చెప్తున్న కారణాలు పస లేనివని చెప్పింది.

ఫ్లాట్ స్వాధీనానికి హామీ ఇచ్చిన తేదీ నుంచి ఫ్లాట్‌ను వాస్తవంగా స్వాధీనం చేసిన తేదీ వరకు కొనుగోలుదారు చెల్లించిన సొమ్ముపై సంవత్సరానికి 6 శాతం చొప్పున వడ్డీ చెల్లించాలని ఆదేశించింది. ఈ వడ్డీని 8 వారాల్లోగా చెల్లించాలని, ఆ విధంగా చెల్లించడంలో విఫలమైతే, ఆ తర్వాత సంవత్సరానికి 9 శాతం వడ్డీ రేటుతో చెల్లించాలని స్పష్టం చేసింది. ఖర్చుల కింద రూ.20 వేలు చెల్లించాలని చెప్పింది. అయితే మానసిక వేదనకు పరిహారంగా రూ.1 లక్ష, ఖర్చుల కింద రూ.25 వేలు చెల్లించాలని రాష్ట్ర కమిషన్ ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసింది.

## బీజేపీ తీరు దేశాన్ని ఇబ్బందుల్లో పడేసేలా ఉంది : శశిథరూర్



**ముంబై - నవభూమి:** అమెరికా ప్రధాని మోదీని, వ్యాపారవేత్త గౌతమ్ అదానీని లక్ష్యంగా చేసుకుని భారత్‌ను అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తోందని బీజేపీ చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ స్పందించారు. అమెరికాపై బీజేపీ చేసిన ఆరోపణలు ఆ పార్టీ నేతల కుటిల మనస్తత్వాలను తెలియజేస్తున్నాయని ఆయన విమర్శించారు. బీజేపీ ప్రవర్తన భారత్‌కు ఇబ్బందికరంగా మారే ప్రమాదం ఉందన్నారు. బీజేపీకి ప్రజాస్వామ్యం, దౌత్యం అంటే ఏమిటో అర్థం కావడంలేదనే సంగతి స్పష్టమవుతోందని, వారు పూర్తిగా చిల్లర రాజకీయాల్లో కూరుకుపోయారని శశిథరూర్ మండిపడ్డారు. బీజేపీ నేతల దగ్గర ఇతర దేశాలతో సత్సంబంధాలను కొనసాగించే లక్షణాలు లేవని విమర్శించారు. బీజేపీ నేతలు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని, కీలక దేశాలతో బీజేపీ అనుసరిస్తున్న వైఖరి మన దేశానికి ఇబ్బందికరమని చెప్పారు. భారత దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు అమెరికాలోని కొన్ని శక్తులు కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీతో కుమ్మక్కయ్యాయని ఇటీవల బీజేపీ ఆరోపించింది. దీనిపై అమెరికా రాయబార కార్యాలయం స్పందిస్తూ.. బీజేపీ నుంచి ఇలాంటి ఆరోపణలు రావడం శోచనీయమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా మీడియా స్వేచ్ఛగా తమ దేశం మారుపేరుగా ఉందని తెలిపింది.


## రైతుల 'ఛలో ఢిల్లీ' ఉద్రిక్తం.. లాఠీ చార్జ్, టియర్‌గ్యాస్ ప్రయోగం..




**ముంబై - నవభూమి:** రైతుల 'ఢిల్లీ చలో ఆందోళన కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోని శంభు బార్డర్ నుంచి ర్యాలీగా ఢిల్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన రైతులను పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. లాఠీ చార్జ్ చేశారు.

అయితే తమ ఢిల్లీ ఛలో యాత్రకు ముందే పోలీసుల అనుమతి తీసుకున్నామని, ముందుగా అనుమతి ఇచ్చి, ఇప్పుడు అడ్డుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా ఢిల్లీ ఛలో ర్యాలీలో భాగంగా ఢిల్లీలోకి 101 మంది రైతులం వస్తామని అనుమతి తీసుకున్నారని, ఆ 101 మంది జాబితా ప్రకారం అనుమతి ఉన్న రైతులనే లోపలికి అనుమతిస్తామని పోలీసులు చెబుతున్నారు. అందరూ గుంపుగా వస్తే అనుమతించేది లేదని తెగేసి చెప్పారు.

## మహారాష్ట్ర స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నర్వేకర్ నామినేషన్..



**ముంబై - నవభూమి:** మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పదవికి బీజేపీ నేత రాహుల్ నర్వేకర్ నామినేషన్ దాఖలు చేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, చంద్రకాంత్ పాటిల్ సమక్షంలో నర్వేకర్ రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. షెడ్యూల్ ప్రకారం మహారాష్ట్ర అసెంబ్లీలో రేపు స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. రేపు మధ్యాహ్నం స్పీకర్ ఎన్నిక జరిగే అవకాశం ఉంది. కాగా ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి విజయం సాధించింది. ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా.. షిండే, అజిత్ పవార్‌లు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు.



## న్యాయాన్ని అవహేళన చేసిన రామజన్మభూమి తీర్పు

**న్యూఢిల్లీ, డిసెంబరు 7(నవభూమి):** రామజన్మభూమి-బాబ్రీ మసీదు వివాదంపై 2019లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు 'న్యాయానికి జరిగిన పెద్ద అవహేళన'లాంటిదని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎఫ్.నారిమన్ అభిప్రాయపడ్డారు. అది లౌకికవాదం అన్న సూత్రాన్ని ఏమాత్రం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. అయితే ఈ తీర్పులోనూ కాంతిరేఖలాంటి ఓ మంచి అంశం ఉందని, అది ప్రార్థనా స్థలాల చట్టం-1991ని ఆమోదించడమని స్పష్టం చేశారు. జస్టిస్ ఎ.ఎం.అహ్మది స్మారక ప్రథమ ఉపన్యాసంలో 'లౌకికవాదం-భారత రాజ్యాంగం' అన్న అంశంపై ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. వేయి తలల జలసర్పం (హైడ్రా) మాదిరిగా దేశమంతటా తలలు ఎగరవేస్తున్న ప్రార్థనా మందిరాల వివాదాలకు ముగింపు పలకాలంటే ప్రార్థనా స్థలాల చట్టాన్ని నిక్కచ్చిగా అమలు చేయడమే మార్గమని చెప్పారు."మసీదులపై, దర్గాలపై ఒక కేసు తరువాత మరో కేసు నమోదవుతునే ఉంది. ఇది మత విద్వేషాలకు దారి తీస్తుంది. దీన్ని అడ్డుకోవాలంటే రామజన్మభూమి-బాబ్రీ మసీదు తీర్పులోని అయిదు పేజీలే కీలకం. అది ప్రార్థనా మందిరాల ప్రత్యేక నిబంధనల చట్టాన్ని ఆమోదించింది. దాన్ని ప్రతి జిల్లా కోర్టులోను, హైకోర్టులోనూ చదివి వినిపించాలి. ఎందుకంటే అవి సుప్రీంకోర్టు ఆదేశాలు. అందరూ కట్టుబడి ఉండాలి" అని పేర్కొన్నారు. మరోవైపు, ప్రార్థనా స్థలాల చట్టం రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన ఆరు ప్రయోజన వ్యాజ్యాలపై ఈ నెల 12న సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ జరపనుంది. 1947 ఆగస్టు 15 నాటికి ఉన్న ప్రార్థనా మందిరాల స్వరూపాన్ని మార్చకూడదని ఈ చట్టం చెబుతోంది.

## భారత్-జర్మనీ హరిత భాగస్వామ్యం

జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ ఈ నెల 25, 26, 27 తేదీలలో భారత్‌లో పర్యటించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా పెంపొందించుకునే లక్ష్యంతో విస్తృత చర్చలు జరిపారు. ఆసియా-పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ 2024 సదస్సును ఇరువురూ సంయుక్తంగా ప్రారంభించారు. 7వ ఇండో-జర్మన్ కన్సల్టేషన్స్‌ను ఆరంభించారు. ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ నాయకత్వంలో జర్మన్ కేబినెట్ ఈ నెల 16న సమున్నత ఆశయాలు, లక్ష్యాలతో కూడిన 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహాన్ని ఆమోదించింది. ఇది భారత్-జర్మనీ సంబంధాలలో గుణాత్మక మార్పులకు దోహదం చేయగలదనే ఆశాభావం ఇరు దేశాలలోనూ వ్యక్తమవుతోంది. భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఈ ఏడాదితో 25 సంవత్సరాలు పూర్తవుతాయని, రాబోయే 25 ఏళ్లలో ఈ భాగస్వామ్యం మరిన్ని శిఖరాలను అధిరోహించి, మరింత ఔన్నత్యాన్ని సంతరించుకోగలదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు శక్తిమంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థలు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు ప్రపంచ శ్రేయస్సుకు పరస్పరం ఎలా సహకరించుకోగలవో 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహ ప్రణాళిక విశదం చేస్తుందని ఆయన అన్నారు. ధరిత్రి జీవ వైవిధ్యాన్ని, వాతావరణాన్ని సంరక్షించడంలోను ఐక్యరాజ్యసమితి 2020 ఎజెండా నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పరిపూర్తిలోను భారత్ ఒక కీలక పాత్ర నిర్వహించిందని 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహ ప్రణాళిక ముున్నుడి పేర్కొన్నది. అంతర్జాతీయ న్యాయ నియమాలు, శాసనవిహిత అంతర్జాతీయ వ్యవస్థ తీవ్ర ఒత్తిడికి లోనవుతున్న ప్రాంతంలో భారత్ ఒక స్థిరీకృత శక్తిగా ఉన్నదని ఆ వ్యూహ పత్రం పేర్కొంది. జర్మనీకి భారత్ నిపుణ కార్మికశక్తిని విశేష స్థాయిలో సమకూర్చుతుందని కూడా 'ఫోకస్ ఆన్ ఇండియా' ప్రశంసించింది. భారత్%-%జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యంలో, 2022లో ఇరుదేశాలు ఆమోదించిన భారత్-జర్మనీ హరిత, సుస్థిరాభివృద్ధి భాగస్వామ్యం ఒక ప్రధాన అంతర్భాగంగా ఉన్నది. ఈ హరిత భాగస్వామ్యంలో భాగంగా భారత్‌లో ఇంధన పరివర్తనకు గాను జర్మనీకి చెందిన కెఎఫ్‌డబ్ల్యు బ్యాంక్ 100 కోట్ల యూరోల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఫోటోవోల్టాయిక్ సిస్టమ్స్, పవర్ లైన్స్, ఓపెన్ స్పేస్ ఫెసిలిటీస్‌ను అభివృద్ధిపరిచేందుకు ఈ నిధులను మదుపు చేశారు. ఈ హరిత భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో ఇటీవల గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 'రి%-%ఇన్వెస్ట్' పునరుద్ధరణీయ ఇంధన మదుపుదారుల సమావేశం నొకదాన్ని నిర్వహించారు. జర్మనీతో సహా పలుదేశాల ఉన్నత స్థాయి రాజకీయ, పారిశ్రామిక ప్రతినిధులు ఆ సదస్సులో పాల్గొన్నారు. 'భారత్ ఒక అభివృద్ధి చెందుతున్న దేశమే అయినప్పటికీ తొమ్మిదేళ్ల క్రితం పారిస్ వాతావరణ సదస్సు నిర్దేశించిన వాతావరణ పరిరక్షణ లక్ష్యాల పరిపూర్తిలో ముందంజలో ఉందని' ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన ప్రారంభోపన్యాసంలో అన్నారు. హరిత పరివర్తనను ఒక ప్రజా ఉద్యమంగా భారత్ పరిగణిస్తుందని అంటూ పిఎమ్ సూర్యఘర్ మఫ్త్ బిజలి యోజనతో భారత్‌లో ప్రతి గృహమూ ఒక విద్యుత్ ఉత్పత్తిదారుగా రూపొందనున్నదని నరేంద్ర మోదీ అన్నారు. 'ఇంధన పరివర్తన లక్ష్యాలను భారత్ సాధించగలిగితే అంతిమంగా సమస్త ప్రపంచమూ లబ్ధి పొందుతుందని జర్మన్ ప్రభుత్వ ఆర్థిక సహకార మంత్రి స్వెన్జ షుల్జె అన్నారు. 140 కోట్ల మందికి పైగా ఉన్న భారతీయులు తమ విద్యుత్ అవసరాలను పవన, సౌరశక్తి నుంచి సమకూర్చుకోగలిగినప్పుడే వాతావరణ మార్పు సంక్షోభం నిలిచిపోగలదని జర్మన్ మంత్రి అన్నారు.

భారత్-జర్మనీ హరిత భాగస్వామ్యంలో భాగంగా వాతావరణ మార్పు సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక పాలనా సంస్థలు, మరీ ముఖ్యంగా పౌర సమాజ సంస్థలతో ప్రభావశీల, పారదర్శక చర్చలు జరపవలసిన అవసరమున్నది. శిలాజ ఇంధనాల వినియోగం వల్ల వాతావరణ సంక్షోభం ఏర్పడుతున్న నేపథ్యంలో ఇంధన వినియోగంలో మౌలిక మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ మార్పులు కర్బన ఉద్గారాలు సాధ్యమైనంత తక్కువ స్థాయిలో ఉండేందుకు తప్పక దోహదం చేయాలి. ఇందుకు అనేక రంగాలలో ముఖ్యంగా ఇంధన ఉత్పత్తి, చలనశీలత, ఆహారోత్పత్తి, చిన్న పరిశ్రమలు, గృహ అవసరాలకు ఇంధన వినియోగం, మరీ ముఖ్యంగా జీవనశైలీ రీతుల్లోను మౌలిక మార్పులు సాధించవలసిన అవసరమున్నది. ఇంధన వ్యవస్థల పరివర్తనలో పౌరులు చొరవతో కీలకపాత్ర వహించడం చాలా ముఖ్యం. పునరుద్ధరణీయ ఇంధన ఉత్పత్తిలో ప్రపంచంలో చైనా ప్రథమ స్థానంలో ఉండగా జర్మనీ ద్వితీయ స్థానంలో ఉన్నది. భారత్ ఈ విషయంలో జర్మనీకి దరిదాపుల్లో ఉన్నది. అయితే జర్మన్ విద్యుత్ వినియోగదారులు ప్రొజ్యూమర్స్ (ఇంధన వినియోగదారులే ఇంధనాన్ని ఉత్పత్తి చేసుకునేవారుగా ఉండడం)గా పరిణమించడం అంతకంతకూ అధికమవుతోంది. అంతే కాదు సమష్టిగా ఇంధనాన్ని ఉత్పత్తి చేసుకునే కార్యకలాపాలలో భాగస్వాములు అవుతున్నారు. జర్మనీలో ఇప్పుడు 847 ఇంధన సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో 2,20,000 మంది పౌరులు భాగస్వాములుగా ఉన్నారు. ఈ ఇంధన సహకార సంఘాలలో 80 శాతానికి పైగా ఫోటో వొల్టాయిక్ వ్యవస్థలను నిర్వహిస్తున్నారు

# గట్టమ్మ గుట్టపై పురాతన మూలం

### ఆధారాలతో నిరూపణ - నాయకపోడ్ తెగకే చెందుతుంది



ఆచార వ్యవహారాలతో కొన్ని వేల సంవత్సరాల నుండి ఇప్పటివరకు కూడా గట్టమ్మ చరిత్రను పరిశీలించి చూసినట్లయితే పూజా విధానం, కొలిచే పద్ధతులు అన్ని కూడా ఇప్పటికీ కూడా వీరు ప్రవేశపెట్టిన విధానమే నడుస్తుందని పరిశోధన బృందం నిర్ధారణ చేయడం జరిగింది. తాళపత్రం మూలలో ఉన్న ఆధారంగా నాలుగు కిలోమీటర్ల పాటు అడవిలో ప్రయాణం చేసిన తర్వాత పురాతన చరిత్ర కలిగిన ఐదు కొండలను, మూడు కొండ గుహలను, కొలనును, కోనేరును, పాత గద్దెను గుర్తించడం జరిగింది. గట్టమదేవర పూర్వ మేడారం సమ్మక్క తల్లికి ఉన్న ఐదుగురు వ్యక్తులలో ఒక్క మైన వ్యక్తి అని పరిశోధన బృందం తేల్చడం జరిగింది. ఇప్పటికీ కూడా నాయక పోడ్ తెగవారు రెండు సంవత్సరాలకి జరిగే శ్రీ సమ్మక్క తల్లి మేడారం జాతరలో తమ దేవరులతో ఆనవాయితీ ఇప్పటికీ కొనసాగుతుంది. అంటే గట్టమ్మ శ్రీ సమ్మక్క తల్లికి అత్యంత ముఖ్య అంగరక్షకులలో భాగం అని నిరూపణ అయినది. అలాగే లక్ష్మీ దేవర చరిత్ర చూసుకున్నట్లయితే ఆమెను కూడా శ్రీ మేడారం తల్లి జాతర సందర్భంగా సింగారం నుండి మేడారానికి తరలివచ్చే సందర్భము తీసుకువచ్చేటువంటి వారు కూడా నాయకపోడువారే అని గుర్తించడం జరిగింది. ఇక్కడ ఈ రెండు సందర్భాలలో కూడా గమనించినట్లయితే వీళ్లు సమ్మక్క తల్లి సన్నిధికి రావడం మనం గమనించవచ్చు. పూర్వ కాలంలో ములుగు గ్రామాన్ని మొట్టమొదటగా ఏర్పడే విధంగా అందించినవారు కొత్త అనే ఇంటి పేరు



గలవారు గట్టమ్మ జాతర నిర్వహణ కొండ ప్రాంతాలలో నడిపినట్టుగా ఘట్టమ గుట్టపై వీటిని సేకరణ చేయడం జరిగినది. నాయకుడు తెగలో పూర్తి వంశావృక్షం, గోత్రాల ఏర్పాటు, తెగలు ఇంటిపేరు ఎలా వచ్చారు, ఇది కూడా వివరంగా పరిశోధన చేయడం జరిగినది. పరిశోధనలో భాగంగా నాయక పోడు జాతి మొదటి వ్యక్తి అజారయ్య లక్ష్మీదేవి వారికి పుట్టిన కొడుకులు

1. ధర్మరాజు( అంజయ్య) నాకప్పుడు గోత్రం.
2. భీమరాజు( గట్టయ్య) కోర్ర గోత్రం
3. అర్జున్ రాజు( చెంచయ్య) మాధిల గోత్రం
4. నకల రాజు( గురువయ్య) పడుపునీల గోత్రం
5. సహదేవరాజు ( దారయ్య ) నల్ల నీల గోత్రం

ఇలా వీరి చరిత్ర నిర్మాణం ఉన్నది. గట్టు పెల్లి వాళ్ళ ఆడబిడ్డను గట్టమ్మ ని గట్టయ్య చేసుకోవడం వలన కొత్త ఏర్పడింది. అందుకే ఘటన తల్లి ఈ వంశస్థులే నేటికీ కొలుస్తున్నారు. ఎంత ఘనచరిత్ర కలిగిన వీరు బయట సమాజం వారికి చరిత్ర లేనివారీగా కనిపించవచ్చు. కానీ కొన్ని వేల సంవత్సరాల నుండి కూడా వీళ్లు తమ తెగ ఆచార వ్యవహారాలను పండగలను చేసుకుంటూ ఈ ఆధునిక యుగములో కూడా కొనసాగించగలుగుతున్నది. ఇప్పటి పరిస్థితులకు తమ తెగకు మనుగడ చాలా కష్టంగా మారింది అనే విషయం అవగతమవుతున్నది. వీళ్ళ యొక్క దేవుళ్ళు అన్యాక్రాంతానికి గురి అవుతున్న విషయం ఇక్కడ స్పష్టంగా కనబడుతున్నది. వేల సంవత్సరాలకు పూర్వం మైదాన ప్రాంతాల వారు నివసించడానికి అనువుగా లేనటువంటి ప్రాంతమని అనేక దట్టమైన అడవులతో ఉన్న ప్రాంతంగా బేరీజు వేసుకోవచ్చు. 50 సంవత్సరాల పూర్వం చూసినట్లయితే రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. మైదాన ప్రాంతాల వారు ఈ కీకరన్యాలలో నివసించడం దుర్లభంగానే భావిస్తారు. కాలక్రమేనా అడవుల అంతరించిపోతూ వలసలు పెరుగుతూ సౌకర్యాలు మెరుగుపడుతూ ఉంటే సౌకర్యవంతమైన ప్రాంతాలలో మాత్రమే నివసించడానికి ఇష్టపడతారు. కానీ అదిమ తెగలు నివసించే ప్రాంతాలలో కొండలు గుట్టలు వాగులు వంకలు దాటుకుంటూ వచ్చి ప్రకృతిలో మమేకమై జీవించే శక్తి సామర్థ్యాలు బయట వారికి లేవు. వలసలు పెరిగిన నేపథ్యంలో వారి యొక్క గుడులు కూడా ఆక్రమణకు గురవుతున్నాయని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఈ తెగ జరిపి గట్టమ జాతర శ్రీ మేడారం తల్లి సమ్మక్క జాతరకు సరి సమాన చరిత్రతో పాటు మేడారం జాతరలో భాగంగా ఇప్పటికీ కొనసాగించడం ఈ ఆదిమ తెగలకు మాత్రమే సాధ్యమవుతుందని మనం భావించవచ్చు. చిత్రలేపికే సృష్టికర్తలు, లోగో సిలబిక్ బొమ్మలు వేసే విధానాన్ని నేర్పింది నాయక పోడ్ తెగ అని తెలిసింది. గొంతెమ్మ గుట్ట కోటలు, గాంధారి ఖిల్లాగా పిలుస్తారని పరిశోధనలో భాగంగా బయటకు తెలిసింది. వీళ్ళు నివసించిన కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ అక్కడ ఆ పేరుతో పిలుస్తున్నప్పటికీ ఆ ప్రాంతంలో ఈ తెగ వారు మాత్రం పూర్తిగా బహిష్కరించబడ్డ అంశంగా చూడవచ్చు. వలసలు పెరిగిన నేపథ్యంలో వారు వేరే జాతులతో ఇమడలేక అడవుల్లోకి వెళ్లారని గమనించండి. భద్రాచలంలో గల కోర్రాజలగుట్ట. వీళ్లకు సంబంధించినదే అయినను అక్కడ ఇప్పుడు నాయక పోడు తెగవారు పూర్తిగా వెళ్లగొట్టబడ్డారు. అంటే వారి ప్రాంతం ఆక్రమించుకున్నట్లే కదా. ఇలా వారు తమ భూభాగాలను ఆధునిక కాలంలో ఇప్పటికి కోల్పోతూనే ఉన్నారు. కాబట్టి ప్రభుత్వం కూడా లక్ష్మీదేవరాల గుడులకు రక్షణతో పాటు సంస్కృతిని రక్షించాలని, ఘట్టమ సన్నిధిలో మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

**-కుర్సం రవి**
**అసిస్టెంట్ మ్యూజియం క్యూరేటర్**
**మేడారం**

# గ్రేడింగ్ లేదా మార్కులు? విద్యార్థులకు ఏది అవసరం?



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే విద్యా సంవత్సరం (2025-26) నుండి పదో తరగతి విద్యార్థుల అభ్యసన స్థాయి మూల్యాంకనం కోసం ప్రస్తుతం ఉన్న గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేసి, మార్కింగ్ విధానాన్ని పునరుద్ధరించడానికి నిర్ణయించినట్లు ఇటీవల ప్రకటించింది. దీంతో, పాఠశాల విద్యలో మూల్యాంకనం చేయడానికి మార్కులా, గ్రేడులా అన్న ప్రశ్న మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ రెండు విధానాల లాభాలు, లోపాలను పరిశీలిద్దాం.

వాస్తవానికి, ప్రభుత్వం 2005 సంవత్సరంలో గ్రేడింగ్ విధానాన్ని అవలంబించాలని నిర్ణయించింది. గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడానికి, ప్రశ్నపత్రాలను తగ్గించడానికి ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. కమిటీ తన నివేదికను 2006 సంవత్సరం లో సమర్పించింది. 2007, 2008 సంవత్సరాలకు ఒకటి నుండి ఏడు తరగతుల వరకు గ్రేడింగ్ విధానాన్ని అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

తర్వాత, 2009లో ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకు కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని, సిబిఎస్ఇ విధానాన్ని అనుసరించాలని ఆదేశాలు జారీ చేశారు.

దీనికి ప్రకారం, రిలేటివ్ గ్రేడింగ్ సిస్టమ్ 2010లో ప్రవేశపెట్టబడింది. తొమ్మిది పాయింట్ల రిలేటివ్ గ్రేడింగ్ విధానంలో పాస్ సర్టిఫికెట్లు జారీ చేయబడ్డాయి. సి బి ఎస్ ఇ సంస్కరణల ఆధారంగా, ప్రభుత్వం సంపూర్ణ గ్రేడింగ్ విధానాన్ని అనుసరించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి మే 2011లో ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. 2011 యొక్క ఎస్ ఎస్ సి ఫలితాలు సంపూర్ణ గ్రేడింగ్ విధానంతో విడుదల చేయబడ్డాయి, అయితే ఇది మార్కులను కూడా సూచించింది. ఆ తర్వాత ప్రభుత్వం మార్కులు ఇవ్వకుండా గ్రేడ్‌లు మాత్రమే ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో రిట్ పిటిషన్లు దాఖలయ్యాయి. మే 16, 2012న గౌరవ హైకోర్టు తన ఆదేశాలలో గ్రేడింగ్ విధానం ద్వారా మాత్రమే ఫలితాలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరింది. అప్పటి నుండి ఫలితాలు గ్రేడింగ్ విధానంలోనే వెలువడ్డాయి.

గ్రేడింగ్ విధానం విద్యార్థులపై ఒత్తిడి తగ్గిస్తుంది. ర్యాంకులు మరియు అధిక మార్కుల పోటీని తగ్గిస్తుంది. ఇది అగ్రశ్రేణి విద్యార్థుల మధ్య అనారోగ్యకరమైన పోటీని, సామాజిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఈ విధానం జవాబు పత్రాల వాల్యుయేషన్‌లో ఉన్న సబ్జెక్టివిటీ సమస్యను కూడా పరిష్కరిస్తుంది. 92, 98 మార్కులు సాధించిన విద్యార్థుల తెలివితేటలు ఒకే స్థాయిలో ఉంటాయని, అందువల్ల వారిని ఒకే గ్రేడింగ్‌లో ఉంచడం అవసరమని విద్యావేత్తలు సూచించారు. మార్కులు వివిధ అంశాలపై ఆధారపడి ఉంటాయి. అవి సాధారణంగా విద్యార్థుల తెలివితేటలను నిర్ణయించవు. ఈ సమస్యలు జాతీయ స్థాయిలో చర్చించబడ్డాయి. జాతీయ పాఠ్యప్రణాళిక ఫ్రేమ్‌వర్క్ కూడా దీనిని గట్టిగా సిఫార్సు చేసింది. గ్రేడింగ్ పద్ధతి:గ్రేడింగ్ అనేది విద్యార్థుల ప్రదర్శన స్థాయిని శ్రేణుల ద్వారా సూచించడం. ఉదాహరణకు, 91-100% శాతం సాధించిన విద్యార్థికి ఎ గ్రేడ్ ఇవ్వడం..

గ్రేడింగ్ పద్ధతి ప్రయోజనాలు:

గ్రేడింగ్ పద్ధతి విద్యార్థులపై ఒత్తిడిని గణనీయంగా తగ్గించే విద్యా విధానం. ఇది అధిక మార్కుల కోసం అనవసర పోటీని తొలగించి, ప్రశాంతమైన విద్యా వాతావరణాన్ని సృష్టిస్తుంది. విద్యార్థులు వారి సామర్థ్యాలను నిశితంగా అభ్యసించేలా చేస్తుంది.

గ్రేడింగ్ పద్ధతి విద్యార్థుల మెమరైజేషన్ ప్రక్రియకు వ్యతిరేకంగా, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఉపకరిస్తుంది. ఇది సమగ్ర విజ్ఞానం పొందేందుకు దోహదం చేస్తూ, వారిని ఆచరణాత్మక దృష్టికోణంలో తీర్చిదిద్దుతుంది. ఒకే గ్రేడ్ శ్రేణిలో ఉన్న విద్యార్థుల మధ్య పోలికను తగ్గించి, సమానతను బలపరుస్తుంది. అంతర్జాతీయ ప్రామాణికంగా, గ్రేడింగ్ పద్ధతి అమెరికా, ఫిన్లాండ్, కెనడా వంటి దేశాల్లో విజయవంతంగా అమలవుతోంది. ఈ విధానం విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు సమర్థమైన పరిష్కారంగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యకు చేరుకోవడానికి ఇది ప్రామాణిక పద్ధతిగా ఉపయోగపడుతోంది.

గ్రేడింగ్ పద్ధతి విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. సహజ అభ్యాసాన్ని ప్రోత్సహించే ఈ విధానం, తక్కువ ఒత్తిడితో నేర్చుకునే ప్రక్రియకు దోహదం చేస్తుంది. ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను సమగ్రంగా అర్థం చేసుకునే అవకాశం పొందేలా చేస్తుంది.

గ్రేడింగ్ పద్ధతిలో లోపాలు:

గ్రేడింగ్ పద్ధతిలో కొన్ని ముఖ్యమైన లోపాలు కనిపిస్తాయి, అవి విద్యార్థుల వ్యక్తిగత ప్రగతికి, ప్రతిభ గుర్తింపుకు అడ్డంకిగా నిలుస్తాయి.

పూర్తి ప్రేరణ లోపం:

గ్రేడింగ్ విధానం వల్ల, ఒకే గ్రేడ్ శ్రేణిలో ఉన్న విద్యార్థులు తమ వ్యక్తిగత మెరుగుదల కోసం కృషి చేయకపోవచ్చు. అందరూ ఒకే గ్రేడ్‌లో ఉండటం వల్ల, సాధారణ ప్రతిభ కలిగిన విద్యార్థులలో నూతన లక్ష్యాలను చేరుకునే ఆసక్తి తగ్గిపోతుంది. తద్వారా, మెరుగైన ప్రదర్శన కోసం పోటీ స్ఫూర్తి లేకుండా పోవడం సంభవిస్తుంది. ఈ పరిస్థితి, ప్రత్యేక ప్రతిభ కలిగిన విద్యార్థులకు నిరుత్సాహంగా అనిపించవచ్చు.

ప్రతిభ గుర్తింపు కష్టం: గ్రేడింగ్ విధానం విద్యార్థుల ప్రతిభను ఖచ్చితంగా గుర్తించడం కష్టతరం చేస్తుంది. ఒకే గ్రేడ్ శ్రేణిలో విద్యార్థులు ఉండటం వల్ల, వారి పనితీరు, మార్కులు వంటి అంశాల్లోని తేడాలను స్పష్టంగా తెలియజేయడం సాధ్యమవదు. ఉదాహరణకు, ఒక విద్యార్థి 91% మార్కులు సాధించినా, మరొక విద్యార్థి 98% సాధించినా, వారు ఇద్దరూ అదే గ్రేడ్‌లోకి వస్తారు. ఇది, అత్యుత్తమ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడంలో అడ్డంకిగా మారుతుంది. ఈ విధానం పోటీ పరీక్షలకు అవసరమైన సిద్ధతను కల్పించడంలో అసమర్థంగా ఉంటుంది. విద్యార్థుల వ్యక్తిగత పనితీరును వివరంగా విశ్లేషించే అవకాశం అందించదు. ఫలితంగా, విద్యార్థులలో నిరుత్సాహం పెరిగే అవకాశం ఉంది, ముఖ్యంగా అత్యుత్తమ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన సందర్భాల్లో ఇది అడ్డంకిగా మారుతుంది. మార్కుల పద్ధతి:మార్కుల పద్ధతి విద్యార్థుల ప్రతిభను ఖచ్చిత సంఖ్యా విలువల రూపంలో అంచనా వేస్తుంది. ఇది విద్యార్థి యొక్క పనితీరు, నేర్చుకున్న విషయాలపై వారి అవగాహన, ప్రశ్నలపై సమాధానాలు మరియు ప్రతిస్పందనలను అంచనా వేయడంలో ఉపయోగపడుతుంది. మార్కుల పద్ధతిలో ప్రయోజనాలు: మార్కుల పద్ధతి ద్వారా విద్యార్థుల ప్రతిభ స్పష్టంగా అంచనా వేయవచ్చు. ఇది పరీక్షలలో సాధించిన మార్కులు, అవగాహన స్థాయిలను సరైన విధంగా ప్రతిబింబిస్తుంది.

పోటీ పరీక్షలకు అనుకూలం:

జేఈఈ, నీట్ వంటి ముఖ్యమైన పోటీ పరీక్షలలో విజయం సాధించడంలో మార్కుల పద్ధతి ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ విధానం విద్యార్థులకు స్పష్టమైన లక్ష్యాలను ప్రాథమికంగా నిర్ణయించుకోడానికి, వాటి సాధన కోసం క్రమశిక్షణతో కృషి చేయడానికి ప్రేరణను అందిస్తుంది. మార్కుల ఆధారంగా మెరుగైన పనితీరు యొక్క అంచనాలు కూడా మరింత నిశితమైన అధ్యయనాన్ని ప్రేరేపిస్తాయి, తద్వారా విద్యార్థులు ప్రామాణిక పరీక్షల ప్రమాణాలకు అనుగుణంగా తయారవుతారు. ఇది విద్యార్థులకు ఫోకస్ మరియు లక్ష్యాన్ని ఏర్పరచుకునే అవకాశం ఇస్తుంది.

ప్రతిభకు గుర్తింపు:మార్కుల ద్వారా విద్యార్థుల ప్రతిభను స్పష్టంగా గుర్తించవచ్చు. ఉత్తమ ప్రతిభను మరింత గుర్తించేందుకు ఇది సహాయపడుతుంది.

మార్కుల పద్ధతిలో లోపాలు:

మానసిక ఒత్తిడి: ఖచ్చితమైన మార్కులు సాధించడంపై ఒత్తిడి అధికంగా ఉంటుంది. ఇది విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడిని కలిగించడమే కాకుండా, వారి ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. ఈ ఒత్తిడి విద్యార్థుల మనోభావాలు, ఆత్మవిశ్వాసం, సామాజిక సంబంధాలను కూడా ప్రభావితం చేస్తుంది.

మెమరైజేషన్‌కు ప్రోత్సాహం:


మార్కులు సాధించడానికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల, విద్యార్థులు ముఖ్యంగా మెమరైజేషన్ (పాఠ్యాంశాలను కేవలం బట్టి పట్టడం) దిశగా ఎక్కువగా దృష్టి పెడతారు. ఈ విధానం మౌలిక అవగాహన, సృజనాత్మక ఆలోచనలపై అడ్డంకిగా మారవచ్చు. ఇది విద్యార్థుల బేసిక్స్ లో లోపాలు,అవగాహన లోపాలను పెంచుతుంది.

పోటీ వాతావరణం: మార్కుల ఆధారంగా ఇతరులతో పోల్చి పోటీ వాతావరణం ఏర్పడుతుంది. ఇది విద్యార్థుల మధ్య అనవసరమైన ఒత్తిడిని పెంచి, వారి వ్యక్తిగత అభివృద్ధికి అడ్డంకిగా మారుతుంది. కొంతమంది విద్యార్థులు ఈ పోటీ వాతావరణంలో తమ స్వతంత్ర ఆలోచనలు, సృజనాత్మకతను కోల్పోతారు.

**-మహమ్మద్ అక్బర్**
**జర్నలిస్ట్, నవభూమి దినపత్రిక**
**మహబూబాబాద్**

# అంతర్గతంగా ప్రకాశించాలి

**ప్రార్థన**



మన ప్రాచీన సంప్రదాయాలు, సంస్కృతి ఎంతో జ్ఞానాన్ని, వివేకాన్ని ప్రతిబింబిస్తాయి. దీపావళి పండుగ అనంతరం ప్రారంభమయ్యే కార్తీక మాసమంతా... ప్రజలు తమ ఇళ్లను దీపాలతో అలంకరిస్తారు. అంతర్గతంగా మనలోని చీకటిని తొలగించుకోవడానికి జ్ఞానమనే దీపం కావాలని ఇది సూచిస్తుంది. రావణ వధ అనంతరం శ్రీరాముడు అయోధ్యకు, స్వదేశానికి తిరిగివచ్చినందుకు గుర్తుగా దీపావళి జరుపుకుంటారు. అంతేకాదు, మరొక రాక్షస రాజు నరకాసురుని మరణాన్ని కూడా దీపావళి పండుగ సూచిస్తుంది. అతనితో ముడిపడిన అందమైన కథ ఒక ఒకటి ఉంది.

శ్రీ కృష్ణుని చేతిలో ఓడిపోయి చనిపోబోతుండగా, జీవితాంతమూ తాను చేసిన పాపాలు గుర్తుకువచ్చి నరకాసురునికి పశ్చాత్తాపం కలిగింది. అప్పుడతడు, తాను జీవించినంత కాలమూ అష్టకష్టాలూ అనుభవించిన ప్రజలు, తాను చనిపోతున్నందుకు గుర్తుగా దీపాలు వెలిగించి ఆనందంగా గడపాలని శ్రీకృష్ణుడిని కోరుకున్నాడు. కృష్ణుడు అనుగ్రహించాడు. ఆ విధంగా శ్రీకృష్ణుని వరం వలన నరక చతుర్దశి పండుగరోజు అయింది. నరకాసురుడు పదహారు వేలమంది స్త్రీలను తన వద్ద బందీలుగా ఉంచుకున్నాడు. అతని మరణానంతరం వారందరికీ దిక్కు తోచక ప్రాణత్యాగానికి నిశ్చయించుకున్నారు. తమ ఇంటిపేరు ఇప్పుడు నరకాసురుడితో ముడిపడి ఉన్నందున, తాము పుట్టినింటికి తిరిగివెళ్లినా ప్రజలు ఆదరించరని, తమపై రాళ్లు రువ్వుతారని, కాబట్టి చనిపోవడమే మేలని వారు రోదించారు. అపుడు శ్రీకృష్ణుడు వారిని ఓదార్చి, 'ఆనాటి నుంచి మిమ్మల్ని నా భార్యలుగా స్వీకరిస్తున్నాను. మీరు నన్ను మీ భర్తగా చెప్పుకోండి. ఆ విధంగా నా ఇంటి పేరు మీకు వస్తుంది. మీరు సురక్షితంగా ఉంటారు' అని చెప్పాడు. అలా నరకాసురుడి రాణులంతా గోపికలుగా మారి శ్రీకృష్ణుని మహిమలను గానం చేస్తూ జీవించారు.

దీపావళి అంటే కేవలం దీపాలు వెలిగించడం మాత్రమే కాదు, దానిలో అంతకు మించిన అర్థం ఉంది. బుద్ధ భగవానుడు చెప్పినట్లుగా, 'మీకు మీరే వెలుగుగా ఉండండి. మనలో ప్రతి ఒక్కరమూ ఒక దీపం మాత్రమే వెలిగిస్తే సరిపోదు. ప్రపంచంలోని చీకటిని ఒక్కరే తొలగించలేరు. ఈ చీకటిని పారద్రోలేందుకు, ప్రతి ఒక్కరూ తమ లోపలి నుంచి ప్రకాశించాలి. తమలోని అంతర్గత కాంతిని ఇతరులతో పంచుకోవాలి. మీరే ప్రకాశం, వెలుగు అని గుర్తించడమే దీపావళి యొక్క సారాంశం. అందుకే బుద్ధుడు సంఘాన్ని సృజించాడు. జ్ఞానంతో వెలిగిపోతాయి. ఎక్కువమంది ప్రజలు జ్ఞానంలోకి మేల్కొన్నప్పుడు, మనం సంతోషకరమైన, దివ్యమైన సమాజాన్ని సృష్టించగలుగుతాము. దాని కోసం మనం ప్రపంచంలోని నలుమూలలకూ జ్ఞానాన్ని వ్యాపింపజేయాలి. జీవితంలో మనం వివిధ రకాల వ్యక్తులతో సంభాషిస్తాము. కొందరితో మనం కలిసిపోతాం, మరికొందరితో కలవము. కొందరు మీకు వ్యతిరేకంగా మారవచ్చు. లేదా మీరే వారికి వ్యతిరేకంగా మారవచ్చు. ఏదేమైనా, చివరికి మీరు వారిని ఇష్టపడకపోవచ్చు. ఈ విధంగా మనస్సు రాగద్వేషాలలో చిక్కుకుపోతుంది. అందుకే ఈనాటికీ చాలా గ్రామాల్లో, అందరికీ, బద్ధ శత్రువులకు కూడా ఈ రోజున మిఠాయిలు పంచే సంప్రదాయం ఉండటం మీరు చూడవచ్చు. కాబట్టి మీరు ఎవరినైనా మీ శత్రువుగా, లేదా మీకు నచ్చని వ్యక్తి అని భావిస్తే, వారితో మీరు మిఠాయిలు పంచుకున్నప్పుడు, మీరు వారిని కలిసినప్పుడు, ఆ చేదు భావన కరిగిపోతుంది. హృదయం మృదువుగా మారుతుంది. మనస్సు... ప్రేమ, సానుకూలత, వేడుకలతో నిండిపోతుంది. దీపావళి అంటే మనకు గతంలో ఇతరులపై కలిగిన బాధను, కోపాన్ని, ద్వేషాన్ని సమష్టిగా విడిచిపెట్టి, చీకటి నుంచి వెలుగులోకి వెళ్లడం.

## అత్తర్లు రాసుకుందాం




మానసిక ఆనందం కోసం సువాసన భరితమైన పరిమళ ద్రవ్యాలను శరీరానికి రాసుకోవాలని ఆయుర్వేదం చెబుతోంది. ప్రతిరోజూ ఉదయం వృత్తి సంబంధిత పనులు ప్రారంభించే ముందు... అలాగే రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు కూడా అత్తర్లు రాసుకోవడం భారతీయ సంప్రదాయం. ఇది వ్యక్తిగత శ్రద్ధకు నిదర్శనం. నలుగురిలో ప్రత్యేకంగా నిలిపేందుకు, వ్యక్తిత్వాన్ని అంచనా వేసేందుకు అత్తర్ల సువాసనలు కొలమానంగా పని చేస్తాయి. ప్రకృతిలో సహజంగా దొరికే పూలు, మూలికలు, సుగంధ ద్రవ్యాల నుంచి తయారు చేసిన అత్తర్లు రాసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం!

ఒత్తిడిని తగ్గిస్తూ...తేలికపాటి సువాసన గల అత్తర్లు రాసుకోవడం వల్ల శరీరంలో ఒత్తిడి హార్మోన్ల స్థాయి తగ్గుతుంది. నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి సువాసన గల అత్తర్లని చేతి మణికట్టుమీద రాసుకుంటే రోజంతా మనసు ఉత్సాహభరితంగా ఉంటుంది. మెదడు ఉత్తేజితం అవుతుంది. ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. ఈ అత్తర్లు ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంటాయి. వేసుకున్న బట్టల మీద వీటిని కొద్దిగా రాసినా కూడా రోజంతా సువాసన నిలిచి ఉంటుంది.

ఆందోళన లేకుండా...మల్లె, గులాబీ, చమేలీ వంటి పూల పరిమళాలతో ఉన్న అత్తర్లు రాసుకోవడం వల్ల ఆందోళన తగ్గి మనసు ప్రశాంతంగా మారుతుంది. వీటిని మహిళలు ఎక్కువగా ఇష్టపడుతుంటారు. చేతులమీద, మెడమీద, బట్టలమీద కొద్దిగా రాసుకుంటే రోజంతా తాజా అనుభూతితో ఉండవచ్చు. విసుగు, కోపం, చిరాకు, అలసట వంటి భావనలు దరిచేరవు.

# తోలుబొమ్మలతో తిరుగులేని మార్పు



వర్ణ, లింగ వివక్షను ప్రదర్శించే సమాజంలో మార్పు తీసుకురావడం కోసం వినూత్న ప్రయత్నానికి పూనుకుంది తమిళనాడుకు చెందిన రతి. కథలు,

తక్కువ కాబట్టి నాకిలాంటి ప్రశ్నలు మామూలే! ఆ మాటలు విన్న టీచర్ తర్వాత ఆ విద్యార్థిని దండించబోతుంటే, నేను వారించాను. ఆ తర్వాత వర్ణ వివక్ష గురించి 40 నిమిషాల నిడివి గల కథను వినిపించాను. ఆ కథ విన్న తర్వాత, తరగతిలోని కొందరు ఆడపిల్లలు నా దగ్గరకొచ్చి, వాళ్లెలా వర్ణవివక్షకు గురయ్యారో వివరిస్తూ, వాళ్ల అనుభవాలను పంచుకున్నారు. నా కథ వాళ్ల మీద ప్రభావం చూపించగలిగినందుకు ఎంతో సంతోషించాను. ఆ తర్వాత కొన్నాళ్లకు మళ్లీ అదే బడికి వెళ్లినప్పుడు, ఆ ఆడపిల్లలందరూ నా దగ్గరకు పరుగున వచ్చి, అందరూ వాళ్లను నల్ల పిల్లా అని పిలవడం మానేశారని ఎంతో హుషారుగా చెప్తుంటే ఆనందంతో పొంగిపోయాను” అంటూ చెప్పుకొచ్చింది రతి. అయితే అందరు కళాకారుల్లాగే ప్రారంభంలో రతి కూడా సవాళ్లను ఎదుర్కొంది.

**సవాళ్లను స్వీకరించి...**

“వృత్తిలోకి అడుగుపెట్టిన మొదట్లో ప్రదర్శనలకు వేదికలు దొరికేవి కావు. 30వ ఏటలోకి అడుగుపెట్టగానే నేను మానసిక కుంగుబాటుకు గురయ్యాను. దాన్నుంచి అతి కష్టం మీద కోలుకుని పట్టుదలగా ప్రదర్శనలివ్వడం



తోలుబొమ్మలాటలతో విద్యార్థులను చైతన్యపరుస్తూ, సమూల మార్పుకు దోహదపడుతున్న 39 ఏళ్ల ఆమె కథనమిది.

తమిళనాడు, తిరునల్వేలిలోని కీలతెంకాలం గ్రామానికి చెందిన రతికి తోలుబొమ్మలు, కథలతో అనుబంధం ఐదేళ్ల వయసులోనే ఏర్పడింది. తండ్రితో పాటు తోలుబొమ్మలాటలకు హాజరైన రతి వాటితో ప్రేమలో పడిపోయింది. బొమ్మల ద్వారా మనోభావాలను వ్యక్తీకరిస్తూ, వినోదాన్ని పంచే ఆ కళనే వృత్తిగా మలుచుకోవాలని కూడా భావించింది. కానీ చివరకు జీవనభృతి కోసం తోలు పరిశ్రమను ఎంచుకోక తప్పలేదు. 99.9 శాతం పురుషాధిక్యతలో కొనసాగే తోలు పరిశ్రమ మహిళలకు తగని రంగమని రతి ఆలస్యంగా గ్రహించింది. అక్కడి వాతావరణం ఇబ్బందికరంగా మారడంతో ఉద్యోగానికి స్వస్తి చెప్పి, 2009లో తనకెంతో ఆసక్తి ఉన్న నటనారంగంలోకి అడుగుపెట్టింది. అలాగే 2014లో కథలు చెప్పి అలరించే అభిరుచిని కూడా అలవాటు చేసుకుంది. అలా రతి స్టేజి యాక్టర్‌గా, స్టోరీ టెల్లర్‌గా, పప్పెటీర్‌గా 2010 నుంచి ఈరోడ్‌లోని పాఠశాలల్లో ప్రదర్శనలు ఇవ్వడం మొదలుపెట్టింది.

**మార్పు సాధ్యమే...**

ఒక సందర్భంలో తనకెదురైన ఒక అనుభవం గురించి ప్రస్తావిస్తూ... “ఒక బడిలో ప్రదర్శన ఇస్తున్న సమయంలో ఒక విద్యార్థి ‘మీరు ఆఫ్రికా నుంచి వచ్చారా?’ అని అడిగింది. రంగు

మొదలుపెట్టాను. చెన్నైకి చెందిన నటి, దర్శకురాలు సుకన్యా ఉమేష్, తాను రచించిన ఒక స్క్రిప్ట్‌ను నాటకంగా ప్రదర్శించమని నన్ను ఆహ్వానించారు. ఆ స్క్రిప్ట్ అచ్చంగా నా జీవితాన్నే తలపించింది. చెన్నైలో పెరిగే క్రమంలో రంగు తక్కువ అమ్మాయి ఎదుర్కొన్న అవమానాలకు సంబంధించిన కథ అది. రిహార్సల్స్ సమయంలో భోరున ఏడ్చేసేదాన్ని. ఆ నాటకానికి నాకెంతో మంచి పేరొచ్చింది. అప్పటి నుంచి నాటక ప్రదర్శననే నా వృత్తిగా ఎంచుకోవాలని నిర్ణయించుకున్నాను. అలా ఒక స్టోరీ టెల్లింగ్ కంపెనీ కోసం పని చేయడం మొదలుపెట్టాను. ఆహార, ప్రయాణ ఖర్చులు పోను, వాళ్లు నాకు రెండు వేల రూపాయలు పారితోషికంగా ఇచ్చేవారు.

ఆ తర్వాత కొవిడ్‌తో కంపెనీ మూతపడింది. లాక్‌డౌన్ కాలంలో కళాకారులందరం ఇబ్బంది పడ్డాం. ప్రదర్శనలకు అవకాశాలే లేకుండా పోయాయి. దాంతో స్టోరీ టెల్లింగ్‌తో పాటు తోలుబొమ్మలాటలను వృత్తిగా మలుకుని కొత్త జీవితం మొదలుపెట్టాను.


**వెయ్యి ప్రదర్శనలతో...**

కథలు చెప్పడం ఆషామాషీ వ్యవహారం కాదు. అందుకోసం శిక్షణ

తీసుకోవాలి. అయితే రతి యూట్యూబ్ ద్వారా శిక్షణ తీసుకుంది. ఎన్నో పుస్తకాలు చదివింది. ఆన్‌లైన్ సెషన్లకు హాజరైంది. “పిల్లల బుక్ ట్రస్ట్ నుంచి నేనెన్నో పుస్తకాలను సేకరించాను. ప్రారంభంలో అవి నాకెంతో ఉపయోగపడ్డాయి. అలాగే నేను 100 వరకూ తోలుబొమ్మలను సంపాదించుకోగలిగాను. జైపూర్ నుంచి తీగలకు వేలాడే తోలుబొమ్మలు, టిలోనియా నుంచి చేతి తొడుగుల తోలుబొమ్మలు, హంపి, తెలంగాణాల నుంచి తోలుతో తయారైన బొమ్మలు సేకరించాను. అలా వాటితో 40 నుంచి 50 నిమిషాల నిడివి కలిగిన ప్రదర్శనలను రూపొందుకుని ప్రదర్శించడం మొదలుపెట్టాను” అంటూ తన ప్రస్థానాన్ని వివరించిన రతి, ప్రత్యేక అవసరతలు కలిగిన వారికి టిక్కెట్ రుసుములో ప్రత్యేక రాయితీ కూడా అందిస్తూ ఉంటుంది. ఇప్పటివరకూ తాను వెయ్యి తోలుబొమ్మలాటలను ప్రదర్శించాననీ, ఈ కళ ద్వారా తన మనోభావాలను వ్యక్తం చేయగలగడంతో పాటు వర్ణ, లింగ వ్యవక్షల పట్ల చైతన్యం తీసుకురాగలిగాననీ అంటోంది రతి.

# లైంగిక శక్తిని పెంచే దొండకాయ కూర!

పాక శాస్త్రవేత్త క్షేమశర్మ కూరగాయల్లో రెండో స్థానాన్ని బింబీఫలం... అంటే దొండకాయకు ఇచ్చాడు. మనం కూడా వంకాయ తరువాత అంతటి ప్రాముఖ్యతని దొండకాయకే ఇస్తాం. ఆరోగ్యం విషయంలో వంకాయంటే కొందరికి భయం ఉండవచ్చు... పడుతుందో పడదో అని! కానీ, దొండకాయతో



**అలాంటి భయం ఎవరికీ ఉండదు.**

**బింబీ ఫలం స్వాదు శీతం రక్తపిత్తప్రణాశనం!**

**స్తంభనం లేఖనం చాతివిబంధాధ్మానకారకమ్!!**

అంటే దొండకాయ వల్ల ఎటువంటి హాని ఉండదని ఈ శ్లోకార్థం. లేత దొండకాయల్నే కూరకి ఎంచుకోండి. ఉప్పు కలిపిన నీళ్లలో కొద్దిసేపు నానబెట్టి, బాగా కడగండి. పొడి వస్త్రంతో తుడిచాకే ముక్కలు తరగండి. చక్రాల్లా, నిలువుగా, చిన్నచిన్న ముక్కల్లా... కూర వండే తీరునుబట్టి దొండను ఎలాగైనా తరగొచ్చు. అలా తరిగిన ముక్కల్ని ఉప్పు వేసి పిండితే అందులో నీరు పోయి, కూర పొడిపొడిగా ఉంటుంది. నీటిని తీసేయటం అనేది తప్పనిసరేమీ కాదు. నేతిలోనో, నూనెలోనో వేయించేటప్పుడు నీటిని పిండిన ముక్కలైతే నూనెని పీల్చుకుండా, మెత్తగా తినడానికి అనుకూలంగా ఉంటాయి. పిండకుండా వేయిస్తే నూనె పీలుస్తాయి. గట్టి చెక్కల్లా ఉంటాయి. ఇలాంటి ఇంకొన్ని కూరలు ఎలా చేయాలో చూద్దాం...

**ఇంగువ- మిరియాలతో కూర...**

బాండీలో కాగుతున్న నూనెలో కొద్దిగా ఇంగువనీ, లేత దొండ ముక్కల్ని వేసి దోరగా పైపైన వేగనివ్వండి. నల్లగా మాడేలా వేగితే అది అనారోగ్యకరం. బ్లాటింగ్ పేపర్ లేదా టిష్యూ పేపర్ మీద ఈ ముక్కలుంచి నూనెని తుడిచేస్తే మరీ మంచిది. ఈ ముక్కల్ని మళ్లీ బాండీలోకి తీసుకుని కొద్దిగా నెయ్యి వేసి, మిరియాల పొడి, ఉప్పు ఈ ముక్కల మీద చల్లి, తేలికగా వేయించి దించేయండి. ఇలా వండిన దొండకాయ వేపుడు కూర జీర్ణ శక్తిని పెంచుతుంది.

ఏ కూరగాయనైనా దానికి మించిన ఉష్ణోగ్రత ఇచ్చి వేయించినా, ఉడికించినా అది హానికరం అవుతుందని, సన్న సెగన తేలికగా వండాలని గుర్తుంచుకోవాలి.

**మజ్జిగతో ముద్ద కూర...**

ఒక చిన్న కప్పులోకి వేడివేడి నెయ్యి తీసుకుని, అందులో ఒక్కొక్క దొండకాయని రెండుమూడుసార్లు ముంచి తీయండి. బాండీలోకి ఈ నేతి దొండకాయల్ని తీసుకుని, సన్న సెగన కలియబెడుతూ పైపైన వేగనివ్వండి. మూడు వంతులు వేగిన తరువాత మీకు కావలసిన సుగంధ ద్రవ్యాలు, సైంధవ లవణం తగు మోతాదులో కలిపి మరికొద్దిసేపు వేయించండి. ఇప్పుడు చక్కగా చిలికిన చిక్కటి మజ్జిగని ఈ ముక్కలు మునిగేవరకూ పోసి, తడి ఆరేదాకా ఉడకనివ్వండి. ముద్ద కూరలాగా దగ్గరకు వచ్చాక కొత్తిమీర వగైరా కలిపి పొయ్యి మీద నుంచి దించేయండి. ఇలా చేసిన దొండ కాయకూర జాఠరాగ్నిని పెంచుతుందన్నాడు క్షేమశర్మ.

**దొండకాయ పెరుగుపచ్చడి..**

వంకాయతో బజ్జీ పెరుగు పచ్చడి చేసుకున్నట్టే లేత దొండకాయతోనూ చేసుకోవచ్చు. దొండకాయల తల, తోక భాగాలు తరిగి, నూనె లేదా నెయ్యి పట్టించి ‘అంగారభర్జితం బింబీఫలం’... అంటే ఈ దొండకాయల్ని నిప్పుల మీద లేదా గ్రిల్ సాయంతో గ్యాసు పొయ్యి మంట మీద ఉంచి, మరీ నల్లగా మాడకుండా లోపలి భాగం సమంగా ఉడికేలా తిప్పుతూ కాల్చండి. ఉడికిన తరువాత మెత్తగా నూరి, పెరుగులో ఉంచి తగినంత ఉప్పు, కొత్తిమీర, ఆవపిండి వగైరా కలిపి, ఇంగువ తాలింపు పెట్టిన కమ్మని పెరుగు పచ్చడి జీర్ణశక్తిని పెంచుతుంది. అమీబియాసిస్ లాంటి వ్యాధులు, అల్సర్లతో బాధపడేవారికి ఇది మేలు చేస్తుంది.

నిప్పుల మీద కాల్చే అవసరం లేకుండా దొండకాయ ముక్కల్ని ఉప్పు కలిపిన నీళ్లలో ఉడికించి, పెరుగులో కలిపి కొద్దిగా ఆవపిండి, కొత్తిమీర వగైరా చేర్చి, ఇంగువ తాలింపు పెట్టిన పెరుగు పచ్చడి కూడా కమ్మగా ఉంటుంది. పై గుణాలనే కలిగి ఉంటుంది. దొండకాయ కూరకు నెయ్యి, ఇంగువ, పెరుగు... ఈ మూడూ ఆరోగ్యదాయక సహచరులు.

దొండకాయ చాలా రుచిగా ఉంటుంది. చలవనిస్తుంది. రక్తస్రావం అయ్యే జబ్బుల్లో తప్పనిసరిగా తినదగిన ఔషధం. పురుషుల్లో లైంగిక శక్తిని పెంచుతుంది. దీనికి లేఖనం (జిడ్డుని తొలగించే) గుణం ఉంది. అంటే, రక్తనాళాల్లో కొవ్వు పేరకుండా చేస్తుంది. గుండె జబ్బులున్నవారు, బీపీ, మధుమేహం వ్యాధులున్నవారికి మేలు చేస్తుంది. అతిగా తింటే విరేచనాన్ని బంధిస్తుంది... ఉబ్బరాన్ని కలిగిస్తుందని క్షేమశర్మ హెచ్చరించాడు. చింతపండు, అల్లంవెల్లుల్లి మసాలాలు లేకుండా క్షేమశర్మ చెప్పిన పద్ధతిలో దొండకాయల్ని వండుకుంటే ఉబ్బరంలాంటి చెడు కలగకుండా ఉంటుంది.

# అందానికి డ్రాగన్ ఫ్రూట్!



ప్రతి ముప్పై సంవత్సరాలకూ బతుకు తాలూకు ఆలోచన మారుతుంది. సినిమావాళ్లు దాన్ని ట్రెండ్ అంటారు. వ్యాపారవేత్తలు ఫ్యాషన్ అంటారు. రాజకీయ నాయకులు తరం అంటారు, మామూలు జనం జనరేషన్ గ్యాప్ అంటారు. అయితే, ప్రతీ జనరేషన్‌లోనూ ఓ ఆలోచనను ముందుకు తీసుకెళ్లేవారు అతికొద్దిమందే ఉంటారు. వాళ్లనే టార్చ్‌బేరర్స్‌గా అభివర్ణిస్తారు. ఈ సినిమా డైలాగ్ ఇప్పుడెందుకు? అంటే.. డ్రాగన్ ఫ్రూట్ పుట్టిన దేశాల్లోనూ ఆ ఫలానికి సంబంధించిన ఉప ఉత్పత్తులు లేవు. తొలిసారిగా తెలంగాణకు చెందిన మనస్విని రెడ్డి డ్రాగన్ ఫ్రూట్స్‌తో సౌందర్య సాధనాలు తయారు చేస్తున్నారు. ఆ గులాబీ ఫలం (డ్రాగన్ ఫ్రూట్) తొక్క, తోలు, గుజ్జు, రసం.. ఏదీ వృథా కానివ్వకుండా రైతన్నలకు అండగా నిలుస్తున్నారు.మనస్విని తండ్రి శ్రీనివాస రెడ్డి దేశంలోనే తొలిసారిగా ఆరుట్లలో డ్రాగన్ ఫ్రూట్స్ (గులాబీపండు) పండించి రికార్డు సృష్టించారు. ఓ ఆరోగ్య ఫలాన్ని జనానికి పరిచయం చేశారు. క్రమంగా ఈ పండువల్ల లాభాలు అందరికీ తెలిశాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది రైతులు సాగు చేస్తున్నారు. అయితే, ఇది కాయ నుంచి పండుగా రంగు మారేందుకు నాలుగైదు రోజుల సమయమే తీసుకుంటుంది. ఆ లోగా మార్కెట్ చేసుకోవాల్సిందే. లేకపోతే పగుళు వస్తాయి. ఇక విక్రయానికి పనికిరావు. దీంతో కొన్నిసార్లు వృథా ఎక్కువగా ఉండేది. తండ్రితోపాటు మిగిలిన రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలనే ఉద్దేశంతో.. డ్రాగన్ ఫ్రూట్‌తో ప్రయోగాలు ప్రారంభించారు మనస్విని. ఆ ప్రయత్నంలో విజయం సాధించారు కూడా. ఆ ప్రయోగాల ఫలితమే.. ‘నేచురల్ హ్యూస్ బై మనస్సూ’ స్టార్టప్.

**రైతుల కోసమే**

రంగారెడ్డి జిల్లా ఆరుట్ల గ్రామానికి చెందిన వనిపల్లి మనస్విని రెడ్డికి చిన్నప్పటి నుంచీ వ్యవసాయంపై మక్కువ. క్లినికల్ న్యూట్రిషన్‌లో పీజీ చేశారు. కరోనా సమయంలో ఆమె తండ్రి సేద్యం సంక్షోభంలో పడింది. మిగిలిన రైతుల పరిస్థితీ అంతంతమాత్రమే. ఆయన పండించిన డ్రాగన్ ఫ్రూట్స్ ఎగుమతులు నిలిచిపోయాయి. దీంతో తీవ్ర నష్టం వాటిల్లింది. చెట్టు మీద పండు చెట్టు మీదే పగిలిపోతుంటే.. రైతుకు గుండె పగిలినంత పనయ్యేది. దీంతో తనే రంగంలోకి దిగారామె. ఆ పండ్లతో సౌందర్య సాధనాలు తయారు చేయాలని నిర్ణయించుకున్నారు. తన ఫామ్‌హౌస్‌లో ఓ ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నారు. తొలి దశలో ఇబ్బందులు ఎదురైనా.. వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకున్నారు. ప్రొఫెసర్ల సాయం తీసుకున్నారు. అందరి ప్రోత్సాహంతో అనుకున్నది సాధించారు మనస్విని. విస్తృత పరిశోధనల ఫలితంగా.. డ్రాగన్ ఫ్రూట్‌తో సబ్బులు, ఫేస్‌స్క్రబ్, బాత్‌సాల్ట్, లిప్ స్క్రబ్, లిప్‌బామ్, జామ్, వైన్, క్లీనింగ్ మాస్క్ వంటి అనేక ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. నిజానికి, డ్రాగన్ ఫ్రూట్‌ను ఎక్కువగా పండించే థాయిలాండ్, తైవాన్‌లలోనూ ఇలాంటి ఉత్పత్తులు లేవు. తన ఆవిష్కరణలకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడంతో మార్కెటింగ్ మొదలుపెట్టారు. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో డ్రాగన్ ఫ్రూట్ ఉత్పత్తులు విక్రయిస్తున్నారు. తన తండ్రితో పాటు చుట్టుపక్కల గ్రామాల డ్రాగన్ ఫ్రూట్ రైతులకు మేలు చేసే ఉద్దేశంతో తమ ఫామ్‌హౌస్‌లో కోల్డ్ స్టోరేజ్ వసతిని కల్పిస్తున్నారు మనస్విని. దీనిద్వారా చుట్టు పక్కల గ్రామాల్లో ఓ వందమందికి ఉపాధి లభిస్తుంది. వందల టన్నుల పంటను నిల్వ చేయొచ్చు. గిట్టుబాటు ధర ఉన్నప్పుడే అమ్ముకోవచ్చు. గుజరాత్‌కు చెందిన ఆరోచ్ ఆగ్రో ప్రొడక్ట్స్‌వారు కూడా ఆరుట్ల వచ్చి మనస్విని ఉత్పత్తులను పరిశీలించారు. ‘మార్పును అర్థం చేసుకోగలిగితేనే మార్కెట్‌లో నిలబడతాం. కొత్త ఆలోచనలే ఆంత్రప్రెన్యూర్‌కు ప్రాణం’ అంటారు మనస్విని.

**కార్పొరేట్ స్థాయిలో**

ముందుగా మా ఉత్పత్తులకు విస్తృతంగా ప్రచారం కల్పిస్తాం. ఆ తర్వాత కార్పొరేట్ స్థాయిలో స్టోర్స్ ఏర్పాటు చెయ్యాలనే ఆలోచన ఉంది. ఇప్పటి వరకూ చాలా ఖర్చు చేశాం. త్వరలోనే వీహబ్‌ను సంప్రదిస్తాం. ఆ సంస్థ ఆర్థికంగా సాయం చేస్తే.. మా పని మరింత సులువు అవుతుంది. ప్రజలకు నాణ్యమైన, సేంద్రియ సౌందర్య సాధనాలు అందించడమే మా లక్ష్యం. డ్రాగన్ ఫ్రూట్‌కే పరిమితం కాకుండా మరిన్ని పండ్లపై ప్రయోగాలు చేసే ఆలోచన ఉంది. ఆ ప్రయత్నాలు కూడా ఫలిస్తే.. రైతులకు మరింత మేలు చేసినదాన్ని అవుతాను.

# నేను సగం.. నువ్వు సగం!



ఆభరణాలు ధరించడంలో అందం ఉంది, ఆనందమూ ఉంది. స్నేహితులు, ప్రేమికులు, భార్యాభర్తలు, తల్లీకొడుకులు, తండ్రీకూతుళ్లు.. ఒక్కో బంధానిది ఓ ప్రత్యేకత. ఆ అనుబంధంతో ముడిపడిన జ్ఞాపకాలను ఆభరణాలుగా మలుచుకుంటున్నారు చాలామంది. ఈ నగలు ఫ్రెండ్స్ జువెలరీ, కపుల్ జువెలరీ, బెస్టీ జువెలరీ పేరున అలరిస్తున్నాయి.

పెండ్లి, ఉద్యోగం, వ్యాపారం.. ఇలా రకరకాల కారణాలతో స్నేహితులు, తోబుట్టువులు, ప్రేమికులు, కొన్నిసార్లు దంపతులు కూడా దూరంగా బతకాల్సి వస్తున్నది. ‘భౌతికంగా మనమధ్య ఎడబాటు అనివార్యమైనా, మానసికంగా మాత్రం అతిదగ్గరగా ఉంటున్నాం’ అని చాటుకోవడానికి ‘సగం..సగం’ తరహా నగలను ఎంచుకుంటున్నారు చాలామంది. నువ్వు సగం, నేను సగం.. అన్న విషయాన్ని ప్రతీకాత్మకంగా చాటుకోవడానికి ఒకే నగను రెండు ముక్కలుగా చేసుకుని.. చెరొకటి ధరిస్తున్నారు. పేర్లు, పదాల లాకెట్స్ కూడా వస్తున్నాయి.

సీతాకోక చిలుక, తాళంచెవి, పూలు, ఆకులు.. ఇలా రకరకాల డిజైన్లతో పెండెంట్లు వస్తున్నాయి. ఎన్ని ఉన్నా ఈ జువెలరీలో హృదయాకారానిదే హవా. స్నేహితులంటే ఇద్దరే కాకపోవచ్చు. ముగ్గురు, నలుగురు కూడా ఉండవచ్చు. ఆ మిత్రబృందం కోసం కూడా అందమైన పెండెంట్లు లభిస్తున్నాయి. ఉంగరాలు, బ్రేస్‌లెట్లు, గాజుల్లోనూ ఈ చిహ్నాలు ఒదిగిపోతున్నాయి. బంగారం, వెండి, ప్లాటినం వంటి ఖరీదైన లోహాల్లోనే కాదు, ఈతరానికి నచ్చేలా.. త్రెడ్, ఫ్యాబ్రిక్, లైట్‌వెయిట్, వన్‌గ్రామ్ గోల్డ్ వంటి వాటిలోనూ అందుబాటులో ఉన్నాయి.. ఫిఫ్టీ ఫిఫ్టీ ఆభరణాలు.

## కృత్రిమ మేధ స్టార్ట్‌పల హవా!



**చెన్నై-నవభూమి:** కృత్రిమ మేధ (ఏఐ).. టెక్నాలజీ ప్రపంచంలో ప్రస్తుతం అందరి నోటా ఇదే మాట. స్టార్టప్‌ల రంగానికి 2024 'ఏఐ నామ సంవత్సరమే'నని చెప్పాలి. ఎందుకంటే, ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 110 స్టార్టప్‌లు యూనికార్న్ హోదాను సాధించగా.. అందులో 40 శాతం ఏఐ కంపెనీలే. స్టార్టప్‌ల రంగం నిధుల కొరతతో సతమతం అవుతున్న నేపథ్యంలోనూ కొత్త పెట్టుబడుల ఆకర్షణ విషయంలో ఏఐ అంకురాలు హవా కనబరిచాయి. కనీసం బిలియన్ డాలర్ల (100 కోట్ల డాలర్లు=రూ.8,475 కోట్లు) విలువ కలిగిన స్టార్టప్‌లను యూనికార్న్‌లుగా పిలుస్తారు. పిచ్‌బుక్ యూనికార్న్ ట్రాకర్ డేటా ప్రకారం..

2023లో ప్రపంచవ్యాప్తంగా 103 స్టార్టప్‌లు యూనికార్న్ హోదాను సాధించగా.. 2024లో సంఖ్య 110కు చేరుకుంది. అందులో అమెరికాకు చెందిన ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లైమెట్ టెక్నాలజీ, ఫిన్‌టెక్, క్రిప్టో స్టార్టప్‌లే అధికం. మొత్తం 63 యూఎస్ స్టార్టప్‌లు యూనికార్న్‌లుగా మారాయి. చైనాలో 16, ఇజ్రాయెల్ నుంచి 3, ఒక సింగపూర్ సంస్థ, 4 యూకే కంపెనీలూ ఈ హోదా దక్కించుకున్నాయి. భారత్ నుంచి 5: ఓలా వ్యవస్థాపకుడు భవీశ్ అగర్వాల్‌కు చెందిన ఏఐ స్టార్టప్ కృత్రిమ్ సహా 5 భారత కంపెనీలు ఈ ఏడాది యూనికార్న్‌లుగా అవతరించాయి. బైక్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ ర్యాపిడో, ఎన్‌ఏఏఎస్ కంపెనీ పెర్ఫియోస్, ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఏథర్, ఫిన్‌టెక్ సంస్థ మనీవ్యూ కూడా ఈ జాబితాలో ఉన్నాయి.




## బంగ్లాలో ఇస్కాన్ ఆలయానికి నిప్పు! మంటల్లో కాలిపోయిన విగ్రహాలు




**కోల్‌కతా-నవభూమి:** బంగ్లాదేశ్‌లోని ఢాకా జిల్లాలో ఉన్న తమ కేంద్రం ఆలయాన్ని శనివారం తెల్లవారుజామున ముష్కరులు దగ్ధం చేసినట్లు ఇస్కాన్ ఆరోపించింది. తమ సంస్థ సభ్యుల పైన, హిందూ మతస్తుల పైన బంగ్లాదేశ్‌లో దాడులు నిర్నిరోధంగా కొనసాగుతున్నాయని ఇస్కాన్ కోల్‌కతా ఉపాధ్యక్షుడు రాధారమణ్ దాస్ తెలిపారు. ధౌర్ గ్రామంలో హరే కృష్ణ నంహట్ట సంఘం నిర్వహిస్తున్న శ్రీ రాధాకృష్ణ ఆలయం, శ్రీ మహాభాగ్య లక్ష్మీనారాయణ ఆలయంలోని విగ్రహాలను ముష్కరులు తగలబెట్టారని ఆయన తెలిపారు.

ఆలయం వెనుక భాగంలో పై కప్పును తొలగించిన దుండగులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారని, ఈ ఘటనలో ఆలయంలోని విగ్రహాలతోపాటు ఇతర వస్తువులన్నీ కాలి బూడిదై పోయాయని ఆయన తెలిపారు. తమ సభ్యులపై జరుగుతున్న దాడుల గురించి బంగ్లాదేశ్‌లోని ఆపద్ధర్మ ప్రభుత్వానికి తమ ఆందోళనను తెలియచేసినప్పటికీ అక్కడి పోలీసులు, పాలకుల నుంచి తగినంత స్పందన రావడం లేదని రమణ దాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

**బంగ్లా దాడులపై అమెరికాలో నేడు నిరసన ర్యాలీ**

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా అమెరికాలో శాంతియుత ర్యాలీలు నిర్వహించాలని పలు హిందూ సంఘాలు నిర్ణయించాయి. ఆదివారం చికాగోలో 'జాతి విధ్వంసం ఆపండి: బంగ్లాదేశ్‌లో హిందువుల ప్రాణాలు కాపాడండి' పేరుతో హిందువులు ర్యాలీ నిర్వహించనున్నారు. సోమవారం వాషింగ్టన్‌లోని వైట్ హౌస్ వద్ద మరో ర్యాలీ నిర్వహించనున్నట్టు హిందూ యాక్షన్ అనే సంస్థ ప్రకటించింది.

## 50 లక్షలు ఇవ్వాలంటూ కేంద్రమంత్రికి బెదిరింపులు



**న్యూఢిల్లీ-నవభూమి:** రూ.50 లక్షలు చెల్లించాలంటూ రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ మొబైల్ ఫోన్‌కు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి శనివారం సందేశం రావటం కలకలం రేపింది. మూడు రోజుల్లో డబ్బులు పంపకపోతే.. తీవ్ర పరిణామాలుంటాయని కొందరు ఆయనపై బెదిరింపులకు పాల్పడ్డారు. తన మొబైల్‌కు బెదిరింపులు రావటం నిజమేనని, దీనిపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారని సంజయ్ సేథ్ మీడియాకు తెలిపారు. రాంచీలోని కాంకే నుంచి ఈ బెదిరింపు సందేశం వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. మరోవైపు ప్రధాని మోదీని అంతమొందించేందుకు ఇద్దరు ఐఎస్ఐ ఉగ్రవాదులు బాంబు దాడికి పాల్పడుతున్నారంటూ శనివారం ముంబై ట్రాఫిక్ పోలీసుల హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఓ సందేశం వచ్చింది. రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి ఈ బెదిరింపు వచ్చిందని పోలీసులు చెప్పారు.

## సువెన్ ఫార్మా చేతికి అమెరికా సంస్థ!




**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్రానికి చెందిన సువెన్ ఫార్మాస్యూటికల్.. అమెరికా కేంద్రస్థానంగా కార్యకలాపాలు అందిస్తున్న ఎన్‌జే బియో ఇండస్ట్రీలో మెజార్టీ వాటాను కొనుగోలు చేయబోతున్నది. 64.4 మిలియన్ డాలర్లతో(రూ.500 కోట్లకు పైమాటే) ప్రింజెక్షన్, ఎన్‌జే బియోలో 56 శాతం వాటాను కొనుగోలు చేస్తున్నట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది.

ఈ లావాదేవీ ఏడీసీ వంటి అభివృద్ధి చెందుతున్న పద్ధతుల్లో ఎండ్-టు-ఎండ్ సొల్యూషన్‌లను అందించే టెక్నాలజీకి అనుగుణంగా ఉన్నదని సువెన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ వివేక్ శర్మ తెలిపారు. ఈ ఒప్పందం ఈ నెల చివరినాటికి పూర్తికాగలదన్న విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.

## బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

**న్యూఢిల్లీ-నవభూమి:** మీరు ఏదైనా ఫంక్షన్ లేదా పండుగల కోసం బంగారం, వెండిని కొనుగోలు చేయాలని చూస్తున్నారా. అయితే మార్కెట్‌కి వెళ్లే ముందు ఒక్కసారి వీటి ధరల గురించి తెలుసుకుని వెళ్లండి. ఎందుకంటే వీటి ధరలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి. కానీ ఈరోజు(ఆదివారం) ఉదయం బంగారం, వెండి ధరల్లో పెద్దగా మార్పులు లేవు. కొత్త రేట్ల ప్రకారం 24 క్యారెట్ల బంగారం ధర స్వల్పంగా 10 గ్రాములకు 10 రూపాయలు మాత్రమే పెరిగి రూ.77,620కి చేరుకుంది. మరోవైపు వెండి రేటు కూడా కిలోకు 100 రూపాయలు పెరిగింది. (డిసెంబర్ 8న) ఉదయం 6.25 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,620కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 71,150కు చేరింది. ఇక ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 77, 770కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 71,300కి చేరుకుంది.

# బిలియనీర్స్@ భారత్



**న్యూఢిల్లీ-నవభూమి:** శ్రీమంతులు అడ్డాగా భారత్ మారిపోతున్నది. ప్రతియేటా దేశవ్యాప్తంగా బిలియనీర్లు గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరానికిగాను భారత్‌లో 185 మంది అగర్భ శ్రీమంతులు ఉన్నట్లు యూబీఎస్ తన నివేదికలో వెల్లడించింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే సంపన్నవర్గాలు 21 శాతం మంది పెరిగారని, వీరి మొత్తం సంపద 905.6 బిలియన్ డాలర్లు లేదా రూ.75.19 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నదని పేర్కొంది. నికరంగా వీరి సంపద 42 శాతం ఎగబాకిందని తెలిపింది. ప్రపంచ దేశాల శ్రీమంతుల జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉన్నదని వెల్లడించింది. 835 మందితో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానంలో చైనా 427 మంది ఉన్నట్లు యూబీఎస్ తన తాజా బిలియనీర్ల నివేదికలో తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో కొత్తగా 32 మంది బిలియనీర్ల జాబితాలోకి చేరారని తెలిపింది. 2015 నుంచి శ్రీమంతుల సంఖ్య 123 శాతం చొప్పున పెరగడం విశేషం. కుటుంబ వ్యాపారాలు వారి సంపద పెరగడానికి కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భారత్‌లో ఇంచుమించు అన్ని వ్యాపారాల్లో కుటుంబ బిజినెస్‌లు అధికంగా ఉన్నాయని వెల్లడించింది.

**చైనాలో తగ్గుముఖం**

అగ్రగామి దేశాలైన అమెరికా, భారత్‌లో బిలియనీర్లు పెరుగుతుండగా, అదే చైనాలో మాత్రం తగ్గుముఖం పడుతున్నారు. చైనాలో కుబేరుల సంఖ్య 93 మంది తగ్గారని నివేదిక పేర్కొంది. మొత్తం సంపద 1.8 ట్రిలియన్ డాలర్ల నుంచి 1.4 ట్రిలియన్ డాలర్లకు పడిపోయింది. కానీ, అమెరికాలో బిలియనీర్ల సంపద 4.6 ట్రిలియన్ డాలర్ల నుంచి 5.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. మరోవైపు, 2015లో అంతర్జాతీయంగా 1,757 మంది బిలియనీర్లు ఉండగా, ప్రస్తుతం వీరి సంఖ్య 2,682కి చేరుకున్నారు. మొత్తంగా వీరి సంపద 6.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది.

2015 నుంచి 2020 వరకు బిలియనీర్ల సంపద 10 శాతం పెరగగా, 2020 నుంచి ఒక్క శాతానికి పరిమితమైందని తెలిపింది. గడిచిన పదేండ్లలో టెక్ బిలియనీర్లు భారీగా సంపదను సృష్టించారని, 2015లో 788.9 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద, 2024 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్, 3డీ ప్రింటింగ్, రోబోటిక్స్ వంటి విభాగాలు దూసుకుపోవడం వీరికి కలిసొచ్చింది. అలాగే పారిశ్రామికవేత్తల సంపద కూడా 480.4 బిలియన్ డాలర్ల నుంచి 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగా, రియల్ ఎస్టేట్‌కు చెందిన కుబేరుల సంపద కూడా 534 బిలియన్ డాలర్ల నుంచి 692.3 బిలియన్ డాలర్లకు చేరింది.

**ఆర్థిక అసమానతలతో ఎఫ్‌ఎంసీజీకి దెబ్బ**

పట్టణాల్లో ఆర్థిక అసమానతల మధ్య అంతరం అంతకంతకు పెరుగుతున్నది. ఒకవైపు మధ్యతరగతి కుటుంబాలు తగ్గిపోతుండగా, మరోవైపు సంపన్న వర్గాలు అంతకంతకు పెరుగుతున్నారని నివేదిక వెల్లడించింది. 2019తో పోలిస్తే 2024లో సంపన్న వర్గాలు 86 శాతం మంది పెరగగా, ఇదే సమయంలో దిగువ, దిగువ మధ్యతరగతి కుటుంబాలు 25 శాతం తగ్గుముఖం పట్టారు. ఈ ప్రభావంతో ఎఫ్‌ఎంసీజీ రంగంపై తీవ్ర స్థాయిలోప్రభావం చూపుతున్నదని కాంతార ఇండియా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. లగ్జరీ, మధ్యతరగతి కుటుంబాల మధ్య పెరుగుతున్న అంతరంతో ఎఫ్‌ఎంసీజీ అమ్మకాలు భారీగా పడిపోయాయని తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారి ఆదాయం తగ్గుముఖం పడుతుండటంతో వినియోగదారులు విశ్వాసం సన్నగిల్లుతున్నదని, దీంతో పట్టణ ప్రాంతాల్లో అమ్మకాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో సేల్స్ గణనీయంగా పడిపోయాయని ఇన్‌సైట్స్, దక్షిణాసియా ఎండీ సౌమ్య మోహంతీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లోనే అమ్మకాలు గణనీయంగా తగ్గాయని దేశీయ ఎఫ్‌ఎంసీజీ దిగ్గజాలైన హెచ్‌యూఎల్, బ్రిటానియా, టాటా కన్స్యూమర్ వర్గాలు ఆందోళన వ్యక్తంచేశాయి. పట్టణాల్లో సంపన్న వర్గాలు పెరిగినప్పటికీ కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉంటున్నాయని, అదే గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం తగ్గుముఖం పట్టినప్పటికీ గత త్రైమాసికంలో ఇక్కడ అమ్మకాలు పెరిగాయని పేర్కొన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తలకు చేయూత



**అమీర్‌పేట్-నవభూమి:** మహిళా పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనందిస్తున్నదని ఉపముఖ్య మంత్రి డాక్టర్ మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (టెక్కి) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళా సంఘాలచే రూపొందించిన ఉత్పత్తుల ప్రదర్శనను మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డీ సీతక్కతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. సౌరశక్తి విద్యుత్ యూనిట్ మొదలు వస్త్ర, ఆహార, ఆరోగ్యం వంటి 17 విభాగాలకు చెందిన 70 పైగా స్టాళ్లు కొలువుదీరాయి. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. మహిళా పారిశ్రామికవేత్తలు రూపొందిస్తున్న ఉత్పత్తులకు మార్కెటింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనందిస్తున్నదని, ఇందుకోసం ప్రతి యేటా వడ్డీ లేని రుణంగా రూ.20 వేల కోట్ల ఆర్థిక చేయూతను మహిళల కోసం వెచ్చించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఆ విధంగా వచ్చే ఐదేండ్లలో రూ.లక్ష కోట్లతో రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు ఆర్థిక ప్రగతి బాటలో పయనించి కోటీశ్వరులుగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రకృతి సహజమైన వస్తువుల వినియోగంతో మహిళలు రూపొందించిన ఈ ఉత్పత్తులకు డిమాండ్ నెలకొన్నదని, మహిళలు ఈ తరహా ఉత్పత్తుల తయారీని మరింత విస్తృతం చేసేందుకు ప్రభుత్వం ద్వారా అందివస్తున్న వడ్డీలేని రుణాలను అందిపుచ్చుకోవాలని, తాము ఉపాధి పొందుతూ మరింత మందికి ఉపాధి కల్పిస్తున్న తీరు ఆదర్శమని సీతక్క చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బండ్రు శోభారాణి, ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కల్వ సుజాత హాజరయ్యారు.

## మూడేళ్లలో ప్రకటనలపై 73 ఫిర్యాదులు.. పార్లమెంట్‌లో కేంద్రం..!



**న్యూఢిల్లీ-నవభూమి:** గత మూడేళ్లలో ప్రైవేట్ టెలివిజన్ ఛానెల్స్‌లో అసభ్యకరమైన, అభ్యంతరకమైన ప్రకటనలపై 73 ఫిర్యాదులు వచ్చాయని కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసారశాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆయా ఫిర్యాదుల మూడంచెల వ్యవస్థ ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు. కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్స్ (సవరణ) నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసిన యంత్రాంగంలో ప్రసారకర్తల స్వీయ నియంత్రణ, ప్రసారకుల స్వీయ నియంత్రణ సంస్థల స్వీయ నియంత్రణ.. కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణ వ్యవస్థ వంటివి ఉన్నాయని మురుగన్ పేర్కొన్నారు. అడ్వర్టయిజ్‌మెంట్ కోడ్ ఉల్లంఘనలు ఎక్కడ కనిపించినా అడ్వైజ్, వార్నింగ్, అపాలజీ ఆర్డర్, ఏయిర్ ఆర్డర్ ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. మరో ప్రత్యేక ప్రశ్నకు బదులిచారు. ఓటీటీ ప్లాట్ ఫారమ్స్ ఐటీ రూల్స్, 2021లోని పార్ట్-%xxx% ప్రకారం ప్రవర్తనా నియమావళిని అనుసరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. చట్టం ద్వారా నిషేధించిన కంటెంట్‌ను ఎవరూ ప్రసారం చేయరని.. నిబంధనల్లో ఇచ్చిన సాధారణ మార్గదర్శకాల ఆధారంగా కంటెంట్‌ని ఐదువర్గాలుగా వయసు ఆధారిత స్వీయ వర్గీకరణ చేయాల్సి ఉంటుందన్నారు. ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు పిల్లలకు వయసుతో సరిపడని కంటెంట్‌ని పరిమితం చేయడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంటాయని కూడా ఈ కోడ్ చెబుతోందని మురుగన్ పేర్కొన్నారు.

# షాపింగ్ మాయలో పడొద్దు!




**న్యూఢిల్లీ-నవభూమి:** క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి... మరోవైపు పెళ్లిళ్ళ సీజన్. మార్కెట్లో షాపింగ్ సందడి మొదలైంది. షాపులే కాదు... ఆన్‌లైన్‌లో కూడా షాపింగ్ జాతరే. దుకాణాల్లో షాపింగ్ సంగతి అలా ఉంచితే... ఆన్‌లైన్ షాపింగ్‌లో మాత్రం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిందే అంటున్నారు మార్కెట్ నిపుణులు. అందుకోసం వాళ్లు చెబుతున్న చిట్కాలు ఏమిటంటే...

**షాపింగ్ మాయలో పడొద్దు!**

క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతి... మరోవైపు పెళ్లిళ్ళ సీజన్. మార్కెట్లో షాపింగ్ సందడి మొదలైంది. షాపులే కాదు... ఆన్‌లైన్‌లో కూడా షాపింగ్ జాతరే. దుకాణాల్లో షాపింగ్ సంగతి అలా ఉంచితే... ఆన్‌లైన్ షాపింగ్‌లో మాత్రం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిందే అంటున్నారు మార్కెట్ నిపుణులు. అందుకోసం వాళ్లు చెబుతున్న చిట్కాలు ఏమిటంటే...

- 'ఇయర్ ఎండ్ సేల్' పేరుతో ఈ కామర్స్ కంపెనీలు ఊదరగొడతాయి. దేన్ని ఎంచుకోవాలి?

టిప్: ఈ-కామర్స్ యాప్స్ కొనే ప్రతి వస్తువునూ విశ్లేషిస్తాయి. దాని ఆధారంగానే ప్రకటనలు చూపిస్తాయి. అందుకే నిజంగా మీకు కావాల్సిన మోడల్స్ సదరు ఆఫర్‌లో ఉన్నాయా? అని ముందుగా చెక్ చేసుకోవాలి. నిజంగా మీకు కావాల్సిన వస్తువు, డ్రెస్ ఉంటే తక్షణమే ఇతర ఈ కామర్స్ కంపెనీలతో పోల్చి చూడండి. ఒరిజినల్ రిటైలర్స్ మెయిల్స్‌కు పంపించే నోటిఫికేషన్స్ ఆన్ చేసుకున్నట్లయితే సదరు బ్రాండ్‌కు సంబంధించినదో, కాదో తెలుస్తుంది. అలాగే కచ్చితమైన రేటు అర్థమవుతుంది. ఆయా బ్రాండ్స్‌ను సోషల్ మీడియాలో ఫాలో అవ్వండి. అప్పుడే సేల్స్ విషయాలు అర్థమవుతాయి.

- పేరున్న బ్రాండ్స్ స్పెషల్ డిస్కౌంట్స్, లాయల్టీ ప్రోగ్రామ్స్, కూపన్స్ లాంటివి ఆఫర్ చేస్తుంటాయి. వీటినుంచి తప్పించుకోవడం ఎలా?

టిప్: అవసరం లేకున్నా డిస్కౌంట్స్, కూపన్స్ ఉన్నాయని కొనవద్దు. దానివల్ల తెలియకుండా నష్టపోతారు. క్రెడిట్ కార్డు షాపింగ్ ఆధారంగానో... రిటైల్ షాప్‌లో మీరు ఇచ్చిన ఫోన్ నంబరు ఆధారంగానో నోటిఫికేషన్స్ వస్తుంటాయి. పైగా యాప్స్ ద్వారా మీరు ఉండే లొకేషన్, క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డుతో ఫలానా బ్రాండ్స్ కొంటున్నారనే సమాచారం ఆ కంపెనీతో పాటు ఇతర కంపెనీలకు తెలుస్తుంది. కాబట్టి ఫోన్‌నెంబర్స్ లేదా ఈమెయిల్స్‌ను షాపింగ్‌మాల్స్‌లో ఇవ్వొద్దు.

- కొన్ని ఈ కామర్స్ సంస్థలు మెంబర్ షిప్ తీసుకుంటే... గ్రాసరీస్ డెలివరీ, ఫుడ్ డెలివరీ ఫ్రీగా ఇస్తాం. ఫ్రీ మ్యూజిక్, మూవీస్ చూసుకునే వీలుంటుంది అని చెబుతుంటాయి. వాటిని నమ్మొచ్చా?

టిప్: నిజంగా మీరు తరచూ షాపింగ్ చేస్తున్నట్లయితే మెంబర్‌షిప్స్‌తో కచ్చితంగా లాభపడతారు. ఉచితంగానే ఆయా సంస్థల ఇతర సర్వీసులనూ పొందుతారు. అయితే ఫ్రీ మ్యూజిక్, సినిమాలను ఎన్నిసార్లు చూస్తారనే విషయాన్ని మీకు మీరే అనాలసిస్ చేసుకోవాలి. ఒకటికి రెండు సార్లు ఆలోచించాలి. మెంబర్‌షిప్ ఫీజు చెల్లించాక ఆయా సర్వీసులను ఉపయోగించుకోకపోతే మీ సొమ్ము వృథా అయినట్లే.

- కొన్ని సంస్థల రివ్యూలను ఎంతవరకు నమ్మొచ్చు. కొందరు యూట్యూబర్స్ 'ఆహా.. అద్భుతం' అని చెబుతుంటారు. అవి ఎంత వరకు సరియైనవి?

టిప్: ఫలానా ప్యాంట్ అద్భుతంగా ఉంది. ఈ షూ తొడిగితే భలే కంఫర్ట్.. ఇలాంటి ఫేక్ రివ్యూలను నమ్మవద్దు. ఫలానా కంపెనీ వస్తువు బావుంటుందో లేదో మీకైనా అనుభవం ఉండాలి లేదా మీ స్నేహితులు వాడితే దాని గురించి తెలుసుకొని ఉండాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్సీ రోజుల్లో ఫేక్ రివ్యూలు ఇచ్చే సంస్థలు పుట్టగొడుగుల్లా వచ్చాయి అనే విషయం గుర్తుంచుకోవాలి. ఫాక్ట్ చెకప్ ఉండాలి. నాణ్యత గురించి యూట్యూబర్స్, ఇన్‌స్టాలో పెయిడ్ ప్రమోషన్స్ చేస్తుంటారు. వాటికి దూరంగా ఉంటేనే మేలు.

## ఉచిత పథకాలపై ఆందోళన వ్యక్తం చేసిన ఆర్థిక శాఖ.. కారణమిదే..




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుతం దేశంలో ఎన్నికల్లో గెలుపొందేందుకు ఉచిత పథకాలను ప్రకటించడం రాజకీయ పార్టీలకు సర్వసాధారణంగా మారింది. ఈ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీలు కృషి చేస్తున్నాయి. ఈ వ్యూహం ఎన్నికల విజయానికి దారితీసినప్పటికీ, ఆయా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాత్రం తీవ్ర ప్రభావం చూపుతుందని ఆర్థిక శాఖ హెచ్చరిస్తోంది. అవసరమైతే ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవచ్చని ఆర్థిక శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

**ప్రతి మహిళలకు..**

మహారాష్ట్ర ఎన్నికలే ఇందుకు తాజా ఉదాహరణ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ దీని మిత్రపక్షాలు 2.5 కోట్ల మంది మహిళలకు నెలవారీ రూ. 1,500 సహాయం అందించే పథకాన్ని ప్రారంభించాయి. గ్రామీణ, ఆర్థికంగా బలహీన వర్గాల నుంచి మద్దతు పొందడం ఈ స్కీం లక్ష్యం. దీంతో లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత భారీ పునరాగమనం చేసిన బీజేపీ కూటమి ఘనవిజయం సాధించింది. మరోవైపు ఢిల్లీ ప్రభుత్వం కూడా ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన' కింద మహిళలకు ప్రతి నెలా రూ. 1,000 ఇవ్వాలని యోచిస్తోంది. 18 ఏళ్లు పైబడిన మహిళలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతారు.

కేంద్ర ప్రభుత్వ జోక్యం..అయితే దీనిపై ఢిల్లీ ఆర్థిక శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ పథకం కోసం ఏటా రూ. 4,560 కోట్లు ఖర్చవుతుందని తెలిపింది. ఇప్పటికే సబ్సిడీలపై రూ. 11,000 కోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వ బడ్జెట్‌పై ఇది మరింత భారం పడనుందని అంటున్నారు. ఈ పథకం అమలైతే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఢిల్లీ ప్రభుత్వ లోటు బడ్జెట్ పెరగవచ్చని ఆర్థిక శాఖ భావిస్తోంది. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవలసి ఉంటుందని చెబుతోంది. ఇది ఢిల్లీ ఆర్థిక స్వయంప్రతిపత్తిపై ప్రభావం చూపుతుంది. ఢిల్లీ ఇతర రాష్ట్రాల మాదిరిగా మార్కెట్ నుంచి రుణం తీసుకోవడానికి అనుమతి ఉండదు. ఆర్థిక భారం..జాతీయ చిన్న పొదుపు నిధిని ఆశ్రయించవలసి ఉంటుంది. మరోవైపు అదనంగా ఢిల్లీ జల్ బోర్డు కోసం రూ. 2,500 కోట్ల గ్రాంట్ అవసరం. %వీవీమీ%కి సంబంధించిన ఖర్చులు రాష్ట్రంపై రూ. 7,000 కోట్ల అదనపు భారాన్ని మోపుతాయి. ఇలాంటి పథకాలు స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాలను అందిస్తూనే, రాష్ట్ర దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతోపాటు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న పలు ఉచిత స్కీంల గురించి కూడా ఆర్థిక నిపుణులు ప్రస్తావించారు. ఇలాంటి స్కీం వల్ల ఆయా రాష్ట్రాలపై ఆర్థిక భారం ఎక్కువగా పడటంతోపాటు వృద్ధిపై కూడా ప్రభావం చూపుతుందని అంటున్నారు.

## ఆ కారు క్రాష్ టెస్ట్ ఎందుకు చేయరో తెలుసా.. ప్రపంచంలో సేఫ్టీ రేటింగ్ లేని కారు అదే..

**న్యూఢిల్లీ-నవభూమి:** కారు లేదా మరేదైనా వస్తువును కొనుగోలు చేసేటప్పుడు దాని నాణ్యతను కచ్చితంగా చూస్తారు. కారు కొనుగోలు చేసే ముందు దాని సేఫ్టీ రేటింగ్‌ని చూడడం ఎంతో ముఖ్యం. ప్రతి సంవత్సరం అనేక కార్లు క్రాష్ టెస్ట్ పూర్తిచేసుకున్న తర్వాత వాటికి సేఫ్టీ రేటింగ్స్ ఇస్తారు. కానీ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కార్ల తయారీ కంపెనీ రోల్స్ రాయిస్ కు చెందిన లగ్జరీ కార్లకు సేఫ్టీ రేటింగ్ ఎందుకు ఉండదని ఎప్పుడైనా ఆలోచించారా.. ఈ కార్లు ఎందుకు క్రాష్ టెస్ట్ చేయబడవు అనే ప్రశ్న చాలా మంది మదిలో మెదులుతోంది. ఈ మిస్టరీ వెనుక ఉన్న కారణాలు ఏమిటో తెలుసుకుందాం. రోల్స్ రాయిస్ కార్లు ప్రత్యేకమైన డిజైన్లు కలిగి ఉంటాయి. విలాసవంతమైన ఇంటీరియర్స్, అధిక నాణ్యతతో పాటు లగ్జరీ కార్లకు రోల్స్ రాయిస్ ప్రసిద్ధి. ఈ కార్లు ప్రపంచంలోని అత్యంత ధనవంతులు మాత్రమే వినియోగిస్తారు. వ్యక్తుల ఆర్థిక స్థోమత ఆధారంగానే ఈ కంపెనీ తమ కార్లను విక్రయిస్తుంది. ఆర్డర్ తీసుకున్న తర్వాత కొనుగోలుదారుడి అభిరుచులకు అనుగుణంగా ఈ కార్లను తయారుచేస్తారు.

# నవభూమి

www.navabhoomi.in
www.epaper.navabhoomi.in

7 హైదరాబాద్ సోమవారం 09 । డిసెంబర్ । 2024




## 'మహా' అసెంబ్లీ స్పీకర్‌గా రాహుల్ నార్వేకర్ ఏకగ్రీవం




**న్యూఢిల్లీ-నవభూమి:** 'మహా' అసెంబ్లీ స్పీకర్‌గా రాహుల్ నార్వేకర్ ఏకగ్రీవం

ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ కొత్త స్పీకర్‌గా బీజేపీ ఎమ్మెల్యే రాహుల్ నార్వేకర్ ఎలాంటి పోటీ లేకుండా ఎన్నికయ్యారు. స్పీకర్ పదవికి పోటీ చేయరాదని విపక్ష 'మహా వికాస్ అఘాడి' నిర్ణయించడం, నామినేషన్ వేయకపోవడంతో స్పీకర్‌గా రాహుల్ నార్వేకర్ ఎన్నిక ఏకగ్రీవమైంది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 9న స్పీకర్ ఎన్నిక జరగాల్సి ఉండగా, బీజేపీ నుంచి రాహుల్ నార్వేకర్ ఆదివారంనాడు నామినేషన్ వేశారు. ఇతరులెవరూ నామినేషన్ వేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. అయితే, అధికారికంగా సోమవారంనాడు ఆయన ఎన్నికను ప్రకటిస్తారు.మవారంనాడు తన నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఆయన వెంట ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, చంద్రకాంత్ పాటిల్ తదితరులు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**డిప్యూటీ స్పీకర్ పదవిని ఆశిస్తున్న ఎంవీఏ**

కాగా, స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నేందుకు తాము సహకరిస్తామని, ప్రోటాకాల్ ప్రకారం విపక్ష కూటమి పార్టీల్లో ఒకరికి డిప్యూటీ స్పీకర్ పదవి కేటాయించాలని సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ను 'మహా వికాస్ అఘాడి' కోరింది. ఈ మేరకు ఎంవీఏ ప్రతిధుల బృందం ఫడ్నవిస్‌ను ఆదివారం కలిసింది.

## కువైట్ బ్యాంక్‌కు 700 కోట్లు ఎగ్గొట్టారు



**ముంబై-నవభూమి:** కువైట్ ఆరోగ్య శాఖలో పనిచేసిన కేరళ నర్సులపై తీవ్ర ఆరోపణలు వెలువడ్డాయి. వాళ్లు కువైట్‌కు చెందిన 'గల్ఫ్ బ్యాంక్' నుంచి దాదాపు రూ.700 కోట్ల రుణం తీసుకొని ఉడాయించినట్టు కేరళలో ఫిర్యాదు నమోదైంది.

1,425 మంది మలయాళీలు 2020 నుంచి 2022 మధ్య కాలంలో గల్ఫ్ బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో రుణాలు తీసుకొని ఆ దేశాన్ని వీడారు. ఈ నేపథ్యంలో బ్యాంకు డిప్యూటీ మేనేజర్ కేరళకు చేరుకొని ఆ రాష్ట్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## సీఎంను కలిసిన విపక్ష నేతలు.. ఆ పదవి తమకు కేటాయించాలని విజ్ఞప్తి



**ముంబై-నవభూమి:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ు విపక్ష 'మహా వికాస్ అఘాడి' నేతలు ఆదివారంనాడు కలిసారు. విపక్ష కూటమిలోని పార్టీల్లో ఒకరికి డిప్యూటీ స్పీకర్ పోస్ట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు విపక్షం సహకరిస్తుందని, ప్రోటోకాల్ ప్రకారం తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని సీఎంను వారు కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన ఎంవీఏ ప్రతినిధి బృందానికి శివసేన (యూబీటీ) నేత భాస్కర్ జాదవ్ నాయకత్వం వహించారు.మరోవైపు, శనివారంనాడు ప్రారంభమైన మహారాష్ట్ర అసెంబ్లీ మూడు రోజుల ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, ఉప ముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ సహా 171 మంది ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఈవీఏంల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తూ ప్రమాణస్వీకారాన్ని 'మహా వికాస్ అఘాడి' నేతలు బహిష్కరించారు. ఎన్నికల్లో వెలువడిన ఫలితాలు ప్రజాతీర్పే అయితే ప్రజలు సంబరాలు చేసుకునే వారని, ప్రజలు ఎక్కడా అలాంటి సంబరాలు చేసుకోవడం లేదని విపక్ష నిర్ణయంపై శివసేన యూబీటీ నేత ఆదిత్య థాకరే వివరణ ఇచ్చారు.కాగా, ప్రమాణస్వీకారాన్ని ఎంవీఏ బహిష్కరించడాన్ని ఎన్‌సీపీ నేత ఛగన్ భుజ్‌బల్ విమర్శించారు. సభలో ప్రమాణస్వీకారం చేసినప్పుడే సభా కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు పాల్గొనగలుగుతారని అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక డిసెంబర్ 9న జరుగనుంది.

## కదులుతున్న కారు టాపుపై కూర్చుని పోలీసు అధికారి కుమారుడి పోజులు!




**ముంబై-నవభూమి:** కదులుతున్న కారు టాపుపై కూర్చుని వీడియోలకు పోజిచ్చిన ఓ పోలీసు అధికారి కుమారుడి వీడియో ప్రస్తుతం నెట్టింట ట్రెండింగ్‌లో ఉంది. హర్యానాలో వెలుగు చూసిన ఈ ఘటన హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి రక్షిత్ బేనివాల్ అనే యువకుడు ఇలా నిబంధనలు ఉల్లంఘిస్తూ కారు టాపుపై కూర్చుని ప్రయాణం చేశాడట. స్థానిక మీడియా కథనాల ప్రకారం, రక్షిత్‌కు ఇన్‌స్టాలో 40 వేల మంది, యూట్యూబ్‌లో 70 వేల మంది ఫాలోవర్లు ఉన్నారు. అతడు తరచూ తన వీడియోలను నెట్టింట షేర్ చేస్తూ ఉంటాడు. తాజా వీడియోలో అతడు కారు టాపుపై కూర్చుని రద్దీగా ఉన్న రోడ్డుపై ప్రయాణించాడు.

రక్షిత్ కూర్చున్న మహీంద్రా థార్ కారు మధ్య ఉండగా ఇతర కార్లు చుట్టూ ఎస్కార్ట్‌లా ప్రయాణించాయి. ఇదంతా అతడు వీడియోలో రికార్డు చేసి సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ఇది చాలదన్నట్టు.. వీడియోలోని మరో సీన్‌లో మా నాన్న అంతా చూసుకుంటాడు అన్న క్యాప్షన్ జత చేశాడు. "నువ్వు కానీ.. అంతా నేను చూసుకుంటా అని చెప్పే నాన్న నాకున్నాడు" అని ఆ క్యాప్షన్‌పై రాసుంది.సుమారు వారం క్రితం షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం ట్రెండింగ్‌లో కొనసాగుతోంది. ఇప్పటివరకూ మూడు మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. రక్షిత్ ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌లో ఇలాంటి అనేక వీడియోలో ఉన్నాయి. తన ప్రొఫైల్‌కు పిన్ చేసి ఉన్న ఓ వీడియోకు ఏకంగా 35 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోలు ఇతర సామాజిక మాధ్యమాల్లో కూడా వైరల్ అవుతూ జనాలకు ఆగ్రహం తెప్పిస్తున్నాయి.

ఈ ఘటనపై పూణెకు చెందిన ఓ వ్యక్తి ఘాటుగా స్పందించారు. "అసలు హర్యానాలో ఏం జరుగుతోంది. ఓ పోలీసు అధికారి కుమారుడు వాహనం టాపుపై కూర్చుని ప్రయాణిస్తూ అంతా మా నాన్న చూసుకుంటాడని అనడమేంటి? ఆయన చూసేది ఏంటి? ఇలాంటి వాళ్ల కార్లు సీజ్ చేయాలి" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రమాదకరమైన ఒరవడి అని అనేక మంది అభిప్రాయపడ్డారు. ఉన్నత వర్గాలకు చెందిన కొందరు ఎంజాయ్ చేసే ప్రత్యేక అధికారాలు, సామాజిక బాధ్యత గురించి కొందరు ప్రస్తావించారు. ఇలాంటి వివిధ రకాల కామెంట్స్ మధ్య వీడియో ప్రస్తుతం ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.

# మళ్ళీ బ్యాలెట్ ఎన్నికలకు వెళ్దామా ?

**న్యూఢిల్లీ-నవభూమి:**టెక్నాలజీని విరివిగా వాడేసుకుంటున్న దేశం మనది. దేశంలో అన్నీ ముందుకు సాగుతున్నాయి. టెక్నాలజీని విరివిగా వాడేసుకుంటున్న దేశం మనది. ఒకపుడు పక్క ఊరుకు ఫోన్ చేయాలన్నా ట్రంకాలు బుక్ చేసుకుని వేచి ఉండి ఆనక మాట్లాడే పరిస్థితి. ఇపుడు చేతిలో స్మార్ట్ ఫోన్. అమెరికాలో ఉన్న మాట్లాడే చాన్స్. కేవలం ఇదే కాదు అన్ని రంగాలల్లోనూ మార్పులు వచ్చేశాయి. ఈ క్రమలోనే గత రెండు దశాబ్దాలుగా దేశంలో ఈవీఎంల ద్వారా పోలింగ్ జరుగుతోంది. ఈవీఎంలు వచ్చిన కొత్తలో అదొక మోజుగా చూశారు. వెంటవెంటనే ఫలితాలు రావడంతో అంతా సంబరపడ్డారు. బ్యాలెట్ పేపర్ వల్ల రెండు మూడు రోజుల పాటు ఫలితాలు లెక్కించడంతో ఉన్న టెన్షన్ పోయిందని ఫుల్ రిలీఫ్ ఫీల్ అయ్యారు. అయితే అది కాస్తా ఇపుడు రివర్స్ అవుతోంది. గెలుపు ఓటములు జనాలు డిసైడ్ చేయడం లేదని ఈవీఎంలలోనే మహిమ ఉందని ఓడిన పార్టీలు భావిస్తున్నాయి. అది ఎంతవరకూ వెళ్ళింది అంటే తాజాగా మహారాష్ట్ర ఎన్నికల్లో మహా యుతి కూటమి బంపర్ విక్టరీ కొట్టింది విపక్షానికి విపక్ష హోదా లేకుండా సీట్లను ఊడ్చి పారేసింది. దాంతో మరోమారు ఈవీఎంల మీద చర్చ మొదలైంది. అసలు ఇంతలా థంపింగ్ మెజారిటీ ఎలా బీజేపీ నాయకత్వం లోని కూటమికి వస్తుంది అంటూ అంతా డౌట్లు వెలిబుచ్చుతున్నారు. అంతే కాదు ఈవీఎంలలో ఏదో జరిగిందని అక్కడ మహా వికాస్ ఘాడీ నేతలు ఆరోపిస్తున్నారు. మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి కూడా విపక్షాలు బాయ్ కాట్ చేయడానికి ఇదే కారణం. ఈ నేపథ్యంలో మరాఠా యోధుడు దిగ్గజ నేత శరద్ పవార్ అయితే అభివృద్ధి చెందిన దేశాలలో లేని ఈవీఎంలు ఒక్క భారత్ లోనే ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు ఈవీఎంలను ఏదో చేసి గెలిచారు అన్న భావన మహారాష్ట్ర ప్రజలలో ఉందని ఆయన అతి పెద్ద ఆరోపణే చేశారు. ఈవీఎంల మీద ప్రజలకు నమ్మకం లేదని అయినా ఎన్నికల్లో ఓటింగ్ కి పాల్గొన్నారు అని ఆయన ఆసక్తికరమైన చర్చనే ముందు పెట్టారు. అంతకు ముందు ఇదే రకమైన వాదన ఏపీలో వైసీపీ వ్యక్తం చేసింది. 2019లో టీడీపీ అధినేత చంద్రబాబు వ్యక్తం చేశారు. రీసెంట్ గా హర్యానా ఎన్నికల్లో ఓటమి తరువాత కాంగ్రెస్ వ్యక్తం చేసింది. ఇలా ఓడిన పార్టీలు అన్నీ ఈవీఎంలను నిందించడం జరుగుతోం ది. అదే గెలిచిన పార్టీలు మాత్రం ఈవీఎంల ఊసే ఎత్తడం లేదు.అంటే ఈవీఎంల ద్వారా గెలుపు దక్కితే ఓకే. ఓడితేనే ఈ సమస్య అన్నది కూడా జనాలలో చర్చ వస్తోంది. మరి గెలిచాక కూడా ఈవీఎంలదే తప్పు అక్కడ ఏదో పొరపాటు ఉందని అంటే వాలీడ్ పాయింట్ అని జనాలు అనవచ్చు. ఇవన్నీ పక్కన పెడితే నిజమే శరద్ పవార్ చెప్పినట్లుగా అభివృద్ధి చెందిన దేశాలలో ఈవీఎంల వాడకం ఉండక పోవచ్చు. కానీ అక్కడ ఈవీఎంలను అనుమానంతో వాడడం లేదా లేక వేరే కారణాలా అన్నది తెలియడం లేదు. మరో వైపు చూస్తే ఆయన దేశాల జనాభా కూడా తక్కువ. భారత్ లో వంద కోట్లకు తక్కువ లేకుండా ఓటర్లు ఉన్నారు. అంతకంతకు వారు పెరుగుతున్నారు. అలాంటపుడు ఈవీఎంలతోనే ఎన్నికలు పెడితే అయ్యే దానికీ బ్యాలెట్ పేపర్ మీద ఎన్నికలకు అయ్యే ఖర్చు కూడా చూసుకోవాల్సి ఉంది. బ్యాలెట్ పేపర్ మీద పోనీ ఏమైనా పద్ధతిగా ఎన్నికలు సాగుతాయా అంటే పోలింగ్ బూతులను ఆక్రమించి ఓట్లు గుద్దుకోవడం, తమకు నచ్చని పార్టీలకు ఓట్లు వేస్తే ఆ బాక్సులను తెచ్చి బావులలో గోతులలో వేయడం కూడా గతంలో జరిగిన సంఘటనలు చూసారు. అదే ఈవీఎంలలో అయితే వాటిని ధ్వంసం చేసినా అందులో కంటెంట్ మాత్రం అలాగే ఉంటుంది. ఇది ప్లస్ పాయింట్. ఇక ఈవీఎంలను హ్యాక్ చేయవచ్చు అని అంటున్నారు. మరి దానిని ఇప్పటిదాకా నిరూపించడం అయితే చేయలేదు అంటున్నారు.

# ఢిల్లీ వైపు కొనసాగుతున్న రైతుల నిరసన..



**న్యూఢిల్లీ-నవభూమి:**ఈరోజు కూడా దేశ రాజధాని ఢిల్లీ వైపు రైతుల పాదయాత్ర ప్రారంభమైంది. 101 మంది రైతుల బృందం శంభు సరిహద్దు నుంచి బయలుదేరినప్పుడు, వారు భద్రతా దళాలను ఎదుర్కొన్నారు. ఆ క్రమంలో రైతులు, భద్రతా దళాల మధ్య పరిస్థితి ఆందోళకరంగా మారింది. రైతుల గుర్తింపు కార్డులు చూపిం చాలని హర్యానా పోలీసులు కోరారు. 101 మంది రైతులు ఢిల్లీ వెళ్ళేందుకు అభ్యంతరం లేదు. కానీ ఢిల్లీ వెళ్లే రైతులు కాకుండా ఎక్కువమంది వెళ్తున్నారని పేర్కొన్నారు. ఆ క్రమంలో అనేక మంది ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో రైతులపై పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. దీంతో శంభు సరిహద్దు వద్ద పరిస్థితి చాలా ఉద్రిక్తంగా మారిపోయింది.

**డిమాండ్లు ఇవే**

హర్యానా భద్రతా సిబ్బంది టియర్ గ్యాస్ షెల్స్ కారణంగా 16 మంది రైతులు గాయపడ్డారని రైతు నేతలు పేర్కొన్నారు. వారిలో ఒకరు వినికిడి శక్తి కోల్పోయారని అన్నారు. పంటల మద్దతు ధరకు చట్టబద్ధత, రైతు రుణమాఫీ, రైతులకు, రైతు కులీలకు పెన్షన్లు, విద్యుత్ చార్జీల పెంపు నిలుపుదల వంటి డిమాండ్లను రైతులు కోరుతున్నారు. దీంతోపాటు భూసేకరణ చట్టంలో మార్పులు, 2021 లఖీమ్ పూర్ ఖేరి ఘటనలో మృతి చెందిన రైతులకు పరిహారం ఇవ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో తమ సమస్యల పరిష్కారానికి చర్చలు ప్రారంభించాలని రైతు నేతలు కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు.

**కేంద్రం స్పందించదా..**

పంజాబ్ భగవంత్ మాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కయ్యిందని ఈ సందర్భంగా రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ అన్నారు. ఇప్పుడు అరవింద్ కేజ్రీవాల్ రావాలని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. మరోవైపు కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టిన నిరసన 300వ రోజుకు చేరింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఇంకా చర్చలకు సిద్ధంగా లేదని పంధేర్ వెల్లడించారు. రైతుల నిరసన నేపథ్యంలో శంభు సరిహద్దు, %NH% 44 వద్ద హర్యానా, పంజాబ్ పోలీసులు అదనపు బలగాలను మోహరించారు.

**ఇనుప బారిగేట్ల ఏర్పాటు**

దీంతోపాటు అంబాల జిల్లాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 విధించారు. 101 మంది రైతుల బృందం ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఢిల్లీ వైపు పాదయాత్రను ప్రారంభించింది. శంభు సరిహద్దు వద్ద రైతులను అడ్డుకునేందుకు కాంక్రీట్ దిమ్మలు, ఇనుప బారిగేట్లను ఇప్పటికే ఏర్పాటు చేయించారు. ఢిల్లీ వైపు నిరసనకు అనుమతి లేకపోవడంతో పోలీసులు, నిరసనకారుల మధ్య వాగ్వాదం మొదలై, క్రమంగా టియర్ గ్యాస్ ప్రయోగించే స్థాయికి చేరుకుంది. ఈ పరిస్థితి క్రమంగా పెరుగుతోంది.

# నిరసనకు సిద్ధమైన రైతులు.. మేకులు కొట్టించిన పోలీసులు



**న్యూఢిల్లీ-నవభూమి:**పంజాబ్‌కు చెందిన 101 మంది రైతుల బృందం ఆదివారం మధ్యాహ్నం శంభు సరిహద్దు వద్ద కట్టుదిట్టమైన భద్రత మధ్య ఢిల్లీకి బయలుదేరనుంది. శుక్రవారం పోలీసులు లాఠీ చార్జ్ చేయడంతో దేశ రాజధాని వైపు తమ పాదయాత్రను రైతులు వాయిదా వేశారు. శనివారం కూడా రైతులు తమ డిమాండ్లకు మద్దతుగా శంభు సరిహద్దులో నిలబడి తమ ఆందోళనను కొనసాగించారు. మరోవైపు రైతుల పాదయాత్ర దృష్ట్యా ఢిల్లీ-హర్యానా శంభు సరిహద్దు వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. రైతులు ఢిల్లీకి వెళ్లకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.నిరసనకారులు ఢిల్లీ వైపు వెళ్లకుండా సరిహద్దులో బారికేడింగ్ పటిష్టంగా ఏర్పాటు చేశారు. దీంతో పాటు రోడ్లపై ఇనుప మేకులను కూడా ఏర్పాటు చేశారు. చర్చల కోసం ఎదురుచూస్తున్నామని, ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందలేదని, అందుకే పాదయాత్ర చేసేందుకు సిద్ధమైనట్లు రైతు నాయకుడు సర్వన్‌సింగ్ పంధేర్ శనివారం అన్నారు. ఇదిలా ఉండగా అంబాలా జిల్లాలోని 11 గ్రామాల్లో బల్క్ ఎస్ఎంఎస్ సర్వీస్‌తో పాటు మొబైల్ ఇంటర్నెట్‌ను నిలిపివేయాలని హర్యానా ప్రభుత్వం ఆదేశించింది. ఈ సస్పెన్షన్ డిసెంబర్ 9 వరకు అమల్లో ఉంటుంది.

**సరిహద్దు వద్ద**

యునైటెడ్ కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా డిసెంబర్ 8న 101 మంది రైతులతో శాంతియుతంగా పాదయాత్రను పునఃప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు రైతు నేతలు తెలిపారు. రైతులు శుక్రవారం ఢిల్లీ వైపు తమ పాదయాత్రను ప్రారంభించారు. కానీ హర్యానా అంబాలా జిల్లాలోని శంభు సరిహద్దు వద్ద భద్రతా దళాల నుంచి టియర్ గ్యాస్ ప్రతిఘటనను ఎదుర్కొన్నారు. అక్కడ %దీమీూ% సెక్షన్ 163 విధించారు. సెక్షన్ 163 ప్రకారం ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు చట్టవిరుద్ధంగా సమావేశాన్ని నిర్వహించకూడదు.

**పాదయాత్ర వాయిదా**

16 మంది రైతులు గాయపడటంతో పాటు హర్యానా భద్రతా సిబ్బంది బాష్పవాయువు షెల్స్ కారణంగా వారిలో ఒకరికి వినికిడి శక్తి కోల్పోవడంతో పాదయాత్రను తాత్కాలికంగా నిలిపివేసినట్లు పంధేర్ తెలిపారు. ఈ మార్చ్‌లో రైతులతో పాటు, మరో రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లెవాల్ ఖానౌరీ సరిహద్దులో ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ తన నిరసనను తెలిపారు. దల్లెవాల్ ఇప్పటివరకు ఎనిమిది కిలోల బరువు తగ్గినట్లు రైతులు పేర్కొన్నారు.

**ఇది నాలుగో ప్రయత్నం**

డిసెంబరు 8న మళ్లీ ఢిల్లీ వైపు పాదయాత్ర చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. రైతులు ఢిల్లీకి పాదయాత్ర చేయడం ఇది నాలుగోసారి. అంతకుముందు ఫిబ్రవరి 13, ఫిబ్రవరి 21 తేదీల్లో రైతులు ట్రాలీలు, ట్రాక్టర్లతో ఢిల్లీ చలో మార్చ్‌ను చేపట్టేందుకు ప్రయత్నించారు. కానీ అవి విజయవంతం కాకపోవడంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

**రైతుల డిమాండ్లు**

2020-21లో గతంలో జరిగిన నిరసనల సందర్భంగా చనిపోయిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం, పంటలకు కనీస మద్దతు ధర (%మీూ%)కి చట్టపరమైన హామీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో పాటు 2021 నాటి లఖింపూర్ ఖేరీ హింసాకాండ బాధితులకు "న్యాయం" కోసం రైతు సంస్థలు కూడా వేడుకుంటున్నాయి. రైతులు, రైతు కూలీలకు పింఛన్లు అమలు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కరెంటు రేట్లు పెంచవద్దనే డిమాండ్ కూడా ఉంది. భూసేకరణ నిబంధనలపై రైతు సంఘాలు కూడా అభ్యంతరం వ్యక్తం చేశాయి.

# పుష్ప సినిమా స్టైల్లో బంగాళా దుంపల స్మగ్లింగ్.. అడ్డుకున్న పోలీసులు



**న్యూఢిల్లీ-నవభూమి:**పశ్చిమ బెంగాల్లో బంగాళ దుంపల ధరలు ఆకాశాన్నం టుతున్నాయి. దీంతో బంగాళాదుంపల ధరలను నియంత్రించడానికి అక్కడి సీఎం మమతా బెంగాల్ నుంచి ఇతర రాష్ట్రాలకు బంగాళాదుంపల ఎగుమతి నిషేధించారు. అయినప్పటికీ పలువురు మాత్రం బంగాళదుంపలను స్మగ్లింగ్ చేస్తూ దందా నిర్వహిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు పలు ప్రాంతాల్లో నిఘా ఉంచారు. ఇతర రాష్ట్రాలకు బంగాళాదుంపలను సరఫరా చేసే ప్రయత్నాన్ని నిలిపివేస్తున్నారు. అలాంటి ట్రక్కులను తిరిగి ఆ రాష్ట్రానికి పంపుతున్నారు. పోలీసులకు తెలియడంతో కొంత మంది మాత్రం పుష్ప సినిమా స్టైల్లో బంగాళదుంపలను స్మగ్లింగ్ చేస్తున్నారు. అది కాస్తా పోలీసులకు తెలియడంతో అడ్డంగా దొరికిపోయారు. పశుగ్రాసం కోసం ఇన్‌వాయిస్ తీసుకుని వాటిలో బంగాళాదుంపలను అక్రమంగా తరలిస్తున్నారు. ఆ చలాన్లతో లారీలను రహస్యంగా వేరే రాష్ట్రానికి తీసుకెళుతున్నట్లు గుర్తించారు. పోలీసులు వారిని గుర్తించి పట్టుకున్నారు. ఇంకొంత మంది కూడా చాలా ట్రక్కులకు నకిలీ ఇన్‌వాయిస్‌లు వేసి బంగాళాదుంపలను స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నించారు. ఇలా చాలా లారీలను పట్టుకుని పశ్చిమ బెంగాల్ వైపు మళ్లించారు.

డ్రైవర్లు ఏం చెప్పారంటే..

పశ్చిమ బెంగాల్-జార?ండ్ సరిహద్దులోని డబుర్దిహ్ చెక్‌పోస్టు పార్కింగ్ సమీపంలో ఓ ట్రక్ డ్రైవర్ తాము మట్టిని లోడ్ చేయాలనుకుంటున్నామని పేర్కొన్నాడు. కానీ మా ఓనర్ మాత్రం మమ్మల్ని బంగాళాదుంపలను లోడ్ చేయమని బలవంతం చేశాడని వెల్లడించారు. చలాన్ గురించి మాకు ఏం చెప్పలేదన్నారు. ఈ క్రమంలో లారీలను పట్టుకున్న పోలీసులు బెంగాల్ నుంచి ఇతర రాష్ట్రానికి ఏ విధంగానూ బంగాళదుంపలు తీసుకెళ్లకూడదని పేర్కొన్నారు. ఈ దందా ఎక్కువైన క్రమంలో బంగాళాదుంపల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు. శుక్రవారం రాత్రి నుంచి ఇప్పటివరకు 20 ట్రక్కుల నిండా బంగాళాదుంపలను వెనక్కి పంపించారు.

అనుమానం వచ్చి..

ఇదే సమయంలో కొంత మంది అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నకిలీ చలాన్ల ద్వారా బంగాళదుంపలు లోడ్ చేసిన ట్రక్కులను రాష్ట్రం నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రాత్రి సమయాల్లో గత కొన్ని రోజులుగా బంగాళాదుంపలతో కూడిన అనేక ట్రక్కులను రాష్ట్రం నుంచి పంపిస్తున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో అదుపులోకి తీసుకున్న ట్రక్ డ్రైవర్ల నుంచి ముఠా గురించి సమాచారం తెలుసుకుంటున్నారు. దీంతోపాటు అనుమానం వచ్చిన లారీల టార్పాలిన్ కూడా తీసి పరిశీలిస్తున్నారు.

## ఆ శాఖకు మంత్రి లేరు.. సోరెన్ ఎత్తుగడ అదేనా..



**న్యూఢిల్లీ-నవభూమి:** జార్కండ్‌లో హేమంత్ సోరెన్ ప్రభుత్వం వరుసగా రెండోసారి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం మహిళా ఓటర్లు. మహిళల కోసం అమలు చేసిన ముఖ్యమంత్రి మైయన్ సమ్మాన్ యోజన కాంగ్రెస్, జెఎంఎం కూటమి అధికారంలోకి రావడానికి కీలకంగా చెప్పుకుంటారు. అటువంటి సమయంలో మహిళా అభివృద్ధి, సంక్షేమ శాఖకు ప్రత్యేక మంత్రిని నియమించక పోవడం జార?ండ్‌లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. హేమంత్ సోరెన్ కొత్త కేబినెట్‌లోని ఏ ప్రత్యేక మంత్రికి మహిళా అభివృద్ధి శాఖ బాధ్యతను అప్పగించలేదు. సీఎం తన వద్దనే ప్రస్తుతానికి ఆశాఖను పెట్టుకున్నారు. గత ప్రభుత్వంలో జోబా మాంఝీ, ఆ తర్వాత బేబీ దేవి మహిళా అభివృద్ధి, సంక్షేమ శాఖ మంత్రులుగా చేశారు. ఈసారి ఈ శాఖను ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ స్వయంగా చూసుకుంటున్నారు.

**24 ఏళ్లలో తొలిసారి..**

24 ఏళ్ల జార్కండ్ చరిత్రలో మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ బాధ్యతలను ప్రత్యేకంగా ఏ మంత్రికి ఇవ్వకపోవడం ఇదే తొలిసారి. బాబు లాల్ మరాండీ తొలి ప్రభుత్వంలో జోబా మాంఝీకి మహిళా శిశు అభివృద్ధి శాఖ బాధ్యతలు అప్పగించారు. మరాండి తర్వాత అర్జున్ ముండా జార్కండ్ ముఖ్యమంత్రి అయ్యారు. అర్జున్ ముండా ప్రభుత్వంలో విమలా ప్రధాన్‌కి మహిళా అభివృద్ధి శాఖ బాధ్యతలు అప్పగించారు. మధు కోడా ప్రభుత్వంలోనూ జోబా మహిళా అభివృద్ధి, సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటంతో రఘుబర్ దాస్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. దాస్ ప్రభుత్వంలో లూయిస్ మరాండీ మహిళా అభివృద్ధి మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించారు. మహిళలు, శిశువుల అభివృద్ధి కోసం పనిచేసే ఈశాఖ కింద జార?ండ్‌లో 30కి పైగా పథకాలు అమలుచేస్తున్నారు. వీటిలో ప్రముఖమైనది ముఖ్యమంత్రి మైయన్ సమ్మాన్ యోజన. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి సోరెన్ ప్రభుత్వం ఏర్పడటంలో ఈ పథకం కీలక పాత్ర పోషించింది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత, హేమంత్ సోరెన్ ఈ పథకాన్ని ప్రారంభించారు. దీని కింద 18 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళలందరికీ సామాజిక భద్రత కింద నెలకు రూ వెయ్యి లబ్ధిదారులకు అందిస్తున్నారు.

**మంత్రిని ఎందుకు నియమించలేదు..**

హేమంత్ సోరెన్ తన మంత్రివర్గంలో మంత్రులకు శాఖల విభజన సందర్భంగా ఆర్థిక, హోం, రెవెన్యూ, రోడ్ల నిర్మాణం, ప్రొహిబిషన్, ఎడ్యుకేషన్ వంటి శాఖలను విభజించగా.. మహిళాభివృద్ధి శాఖను ఎవరికీ కేటాయించకపోవడంపై చర్చ జరుగుతోంది. ఈ శాఖను ఎవరికీ ఎందుకు అప్పగించలేదన్నదే ప్రశ్న తలెత్తుతోంది. ప్రధానంగా ముఖ్యమంత్రి మైయన్ సమ్మాన్ యోజన పథకాన్నిజార?ండ్‌లో గేమ్ ఛేంజర్‌గా పిలుస్తారు. ఈ పథకం కారణంగా 24 ఏళ్ల తర్వాత తొలిసారిగా జార?ండ్‌లో వరుసగా రెండోసారి ఒకే ప్రభుత్వం ఎన్నికైంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని హేమంత్ సోరెన్ మహిళలకు అందించే ఆర్థిక సాయం మొత్తాన్ని పెంచుతున్నారు. ప్రకటించారు. డిసెంబర్ 11 నుంచి మహిళల ఖాతాల్లోకి నెలకు రూ.2500 జమ చేస్తామని ప్రకటించారు. ఇదొక్కటే కాదు సోరెన్ ప్రభుత్వం మహిళల కోసం మరిన్ని పథకాలు తీసుకురావడానికి సిద్ధమవుతోంది. దీంతో మహిళకోసం పథకాలు అందించడంతో పాటు మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇచ్చే ఉద్దేశంతో పాటు.. పథకాల అమలు క్రెడిట్ తన ఖాతాలో వేసుకునేందుకు ఆ శాఖను సీఎం సోరెన్ తన వద్ద పెట్టుకున్నారనే చర్చ జరుగుతోంది. మరోవైపు కొన్ని నెలల తర్వాత మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో తన భార్య కల్పనా సోరెన్‌కు మంత్రిత్వశాఖ బాధ్యతలు అప్పగించే ఉద్దేశంతోనే మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖను సోరెన్ ఎవరికీ కేటాయించలేదనే చర్చ నడుస్తోంది. సోరెన్ నిర్ణయం వెనుక అసలు ఉద్దేశం ఏమిటో తెలియాలంటే మరికొన్ని నెలలు వేచిచూడాలని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## బీజాపూర్ జిల్లాలో పోలీస్ బేస్ క్యాంప్‌పై మావోయిస్టుల దాడి

**ఛత్తీస్‌గడ్: -నవభూమి:**వరుస ఎన్‌కౌంటర్లలో సహచరులను కోల్పో తూ తీవ్ర ఆగ్రహంతో ఉన్న మావోయిస్టులు . ప్రతి చర్యగా బీజాపూర్ జిల్లాలో పోలీస్ బేస్ క్యాంప్ పై మరో సారి మావోయిస్టులు విరుచుకుపడ్డారు. ఆదివారం తెల్లవారుజామున పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడిపల్లి 2 పోలీస్ క్యాంప్‌పై మావోయిస్టులు దాడి చేశారు. ఈ క్రమంలో పోలీసులు.. మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు భారీగా కొనసాగాయి. రాకెట్ లాంచర్‌లతో మావోయిస్టులు.. క్యాంప్‌పై దాడి చేశారు. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. తోటి జవాన్లు వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. కాగా ఆ రెండు రోజుల వ్యవధిలోనే మరోసారి దాడి చేశారు. ఈ దాడుల వెనుక కేంద్ర కమిటీ అగ్రనాయకుడు హిడ్మా ఉన్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో తెలంగాణ ఛత్తీస్‌గడ్ సరిహద్దులో హై అలర్ట్ ప్రకటించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.కాగా శుక్రవారం (డిసెంబర్ 6వ తేదీ) రాత్రి ఛత్తీసగఢ్.. బీజాపూర్ పామేడు సమీపంలోని జీడిపల్లి సీఆర్‌పీఎఫ్ క్యాంపుపై మావోయిస్టులు దాడి చేశారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్ నాయకుడు మాద్వి హిడ్మా ఆధ్వర్యంలో జరిగినట్లుగా భావిస్తున్నారు.

# ఘనంగా మలయాళ నటుడు జయరాం కొడుకు పెళ్లి.. ఫోటోలు వైరల్



మలయాళ స్టార్ నటుడు జయరాం ఇంట్లో పెళ్లి బాజాలు మోగాయి. జయరాం కుమారుడు, యువ నటుడు కాళిదాస్ జయరాం ఓ ఇంటివాడయ్యాడు. తన స్నేహితురాలు మోడల్ తరిణీ కళింగరాయర్‌ను కాళిదాస్ పెళ్లి చేసుకున్నాడు. కేరళలోని గురువాయూర్ శ్రీకృష్ణ దేవాలయంలో ఆదివారం ఉదయం ఈ పెళ్లి జరుగగా.. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులతో పాటు కేంద్ర పర్యాటక సహాయ మంత్రి సురేశ్‌గోపి దంపతులు.. పలువురు సినీ ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫొటోలు చూసిన అందరూ కాళిదాస్, తరిణీ కళింగరాయర్‌లకు శుభాకాంక్షలు చెబుతున్నారు. పావ కద్రైగల్ (2020) హ్యాపీ సర్దార్ (2019) విక్రమ్ (2022), 'ఇండియన్ 2', 'ధనుష్ 50' చిత్రాలతో కాళిదాస్ జయరాం మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' సినిమాలో ప్రభంజన్ పాత్రలో కాళిదాస్ అలరించారు. విక్రమ్ సినిమాలో కాళిదాస్ క్యారెక్టర్ ఉండేది కొద్దిసేపే అయిన తన నటనతో మంచి మార్కులు సంపాదించాడు. మరోవైపు తరణీ మోడల్‌గా రాణిస్తుంది. మిస్ యూనివర్స్ ఇండియా 2021 పోటీల్లో ఆమె మూడో రన్నరప్‌గా నిలిచింది.






# అఫిషియల్ : విజయ్ దేవరకొండ గర్ల్ ఫ్రెండ్..!

రష్మిక మందన్న హీరోయిన్‌గా దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న 'గర్ల్ ఫ్రెండ్' సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్ పోస్టర్ వచ్చి ఆకట్టుకుంది. సినిమా పై అంచనాలు పెంచే విధంగా టీజర్ రాబోతుంది. గత రెండు మూడు రోజులుగా గర్ల్ ఫ్రెండ్ టీజర్‌ను విజయ్ దేవరకొండ చేతుల మీదుగా విడుదల చేయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి అంటూ వార్తలు వచ్చాయి. ఇప్పుడు అదే విషయాన్ని నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు.

విజయ్ దేవరకొండ చేతుల మీదుగా డిసెంబర్ 9వ తారీకు గర్ల్ ఫ్రెండ్ టీజర్ రాబోతుంది అంటూ పోస్టర్‌ను విడుదల చేసి మరీ మేకర్స్ అఫిషియల్ అనౌన్స్మెంట్ చేయడం జరిగింది. గత కొన్నాళ్లుగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారు అంటూ ప్రచారం జరుగుతోంది. ఇద్దరూ ఆ విషయాన్ని గురించి బాహాటంగా స్పందించకుండా ముసుగులో గుద్దులాట అన్నట్లుగా చేస్తున్నారు. ఇటీవల పుష్ప 2 సినిమాకి విజయ్ దేవరకొండ ఫ్యామిలీతో కలిసి రష్మిక వెళ్లడం జరిగింది. ఆ మధ్య ఇద్దరూ ఒక డిన్నర్ డేట్‌కి వెళ్లడం తెలిసిందే. మొత్తానికి ఇద్దరి మధ్య వ్యవహారం నడవడం లేదు పరిగెడుతోందని అంతా బలంగా నమ్ముతున్నారు. ఈ సమయంలో విజయ్ దేవరకొండ చేతుల మీదుగా తన గర్ల్ ఫ్రెండ్ రష్మిక మందన్న సినిమా అయిన 'గర్ల్ ఫ్రెండ్' టీజర్‌ను విడుదల చేయడం అనేది కచ్చితంగా అందరి దృష్టిని ఆకర్షించడం ఖాయం. గర్ల్ ఫ్రెండ్ సినిమా గురించి పుష్ప 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ లో సుకుమార్ మాట్లాడుతూ కొన్ని సీన్స్ చూశాను, చాలా బాగా వచ్చాయి. బెస్ట్ యాక్టింగ్ స్కిల్స్‌ను రష్మిక ప్రదర్శించింది అంటూ చెప్పుకొచ్చిన విషయం తెల్సిందే. సుకుమార్ వ్యాఖ్యలతో గర్ల్ ఫ్రెండ్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. ఇప్పుడు విజయ్ దేవరకొండ చేతుల మీదుగా టీజర్ రాబోతున్న కారణంగా అంచనాలు మరింత పెరగడం ఖాయం.

టీజర్ విడుదల తర్వాత ఇన్నాళ్లు శ్రీవల్లి అంటూ పిలవబడిన రష్మిక మందన్న ఆ తర్వాత నుంచి గర్ల్ ఫ్రెండ్ అంటూ అందరితో పిలిపించుకుంటుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఇప్పటికే పుష్ప 2 కి గాను రష్మికకి జాతీయ అవార్డు రావడం ఖాయం అంటూ ప్రచారం చేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రష్మిక మందన్న పుష్ప 2 లో డాన్సలతో కుమ్మేసింది. అల్లు అర్జున్‌తో పోటీ పడి మరీ డాన్సలు వేసినట్లుగా ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. గత ఏడాది గీతాంజలిగా, ఈ ఏడాది శ్రీవల్లిగా ఉమెన్ పవర్‌ను చూపించిన రష్మిక మందన్న గర్ల్ ఫ్రెండ్ సినిమాతో మరింత విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

అల్లు అర్జున్ సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప 2 సినిమా సెన్సేషనల్ హిట్ అందుకుంది. ఈ సందర్భంగా సక్సెస్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ ప్రెస్ మీట్ లో అల్లు అర్జున్, సుకుమార్ ఇద్దరు కూడా సినిమా ప్రేక్షకులను అలరించిన విధానం.. సినిమా రిలీజ్ నాడు జరిగిన ఇన్సిడెంట్ గురించి మాట్లాడారు. ఐతే పుష్ప 2 కథ పూర్తి కాలేదు. పార్ట్ 3 కూడా ఉంది. అదేంటో తెలియదు కానీ పుష్ప 3 గురించి అటు డైరెక్టర్ సుకుమార్, ఇటు హీరో అల్లు అర్జున్ ఇద్దరు కూడా ప్రస్తావించలేదు. పుష్ప సినిమా గురించి మాట్లాడిన సుకుమార్ ఇలా పాన్ ఇండియా సక్సెస్ వెనక రాజమౌళి ప్రోత్సాహం గురించి చెప్పారు. ఆయన చెప్పడం వల్లే ఈ సినిమా నేషనల్ వైడ్ రిలీజ్ చేశామని అన్నారు. ఇక ఈ సినిమాకు పనిచేసిన తన డైరెక్షన్ డిపార్ట్మెంట్ లో పనిచేసిన ప్రతి ఒక్కరి గురించి చెప్పాడు సుకుమార్. ఒక్క సుకుమార్ కాదు ఇంతమంది

## పుష్ప 3 స్కిప్ వెనక రీజన్ ఏంటి..?



సుకుమార్ లు కలిసి పనిచేశాడని అన్నారు. ఐతే పుష్ప 3 గురించి మాత్రం సుకుమార్ ప్రస్తావించలేదు. మరోపక్క అల్లు అర్జున్ కూడా సినిమా విజయోత్సాహం ఇంకా ప్రీమియర్స్ నాడు జరిగిన ఇన్సిడెంట్, సినిమాకు సపోర్ట్ చేసిన వారి గురించి మాట్లాడాడు. ఐతే పుష్ప 3 గురించి మాట్లాడటం మర్చిపోయారు. కావాలని చేశారో లేదా అలా జరిగిందో కానీ పుష్ప 3 పై ఇప్పుడు పెద్ద డిస్కషన్ మొదలైంది. ఐతే ఇన్ సైడ్ వర్గాల టాక్ ప్రకారం పుష్ప 3 ఉంటుంది కానీ ఇప్పుడప్పుడే కాదని అంటున్నారు. పుష్ప 1, 2 సినిమాల కోసం సుకుమార్ కు ఐదేళ్లు డేట్స్ ఇచ్చాడు అల్లు అర్జున్. ఐతే ఈ సినిమా తర్వాత త్రివిక్రం తో అల్లు అర్జున్ సినిమా ఉంది. ఆ సినిమా కూడా నెవర్ బిఫోర్ అనే రేంజ్ లో ఉంటుందని తెలుస్తుంది. ఇదివరకు ఎవరు టచ్ చేయని ఒక కాన్సెప్ట్ ఓరియెంటెడ్ గా ఈ సినిమా వస్తుంది. పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ అదే పర్ఫెక్ట్ సినిమా అనుకుంటున్నారు. ఆ సినిమా తర్వాత పుష్ప 3 చేస్తాడని తెలుస్తుంది. అంటే దాదాపు పుష్ప 3 కోసం ఎలా లేదన్నా మరో నాలుగైదేళ్లు వెయిట్ చేయాల్సి ఉంటుంది. సుకుమార్ కూడా ఈలోగా చరణ్ తో సినిమా చేయాల్సి ఉంది. నెక్స్ట్ విజయ్ దేవరకొండ కూడా లైన్ లో ఉన్నాడు. సో అల్లు అర్జున్, సుకుమార్ ఇద్దరు వారి వారి సినిమాలు చేసి ఆ తర్వాత మళ్లీ కలిసి పుష్ప 3 చేస్తారు. కాకపోతే పుష్ప 3 తీసేందుకు చాలా టైం పడుతుందని తెలుస్తుంది.

# ఇంద్రుడి పెద్దకూతురు శ్రీలీల.. రెండో కూతురు జాన్వి..!



యువ హీరోల్లో సంథింగ్ స్పెషల్ అనిపించుకుంటున్నాడు నవీన్ పొలిశెట్టి. అతనికి ఉన్న సెన్సాఫ్ హ్యూమర్ ఎలాంటిదో అందరికీ తెలిసిందే. అప్పుడెప్పుడో లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాలో చిన్న పాత్ర చేసిన అతను ముంబై వెళ్లి అక్కడ మల్టీ టాలెంటెడ్ గా ప్రూవ్ చేసుకున్నాడు. ఆ క్రేజ్‌తో తెలుగులో లీడ్ రోల్ ఛాన్స్ అందుకున్నాడు. ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఇలా వరుస సక్సెస్‌లతో దూసుకెళ్తున్నాడు. ఆన్ స్క్రీన్ మీదే కాదు ఆఫ్ స్క్రీన్ మీద ఎప్పుడు సరదాగా ఉంటూ ఆడియన్స్‌ని ఎంటర్టైన్ చేస్తున్నాడు నవీన్ పొలిశెట్టి. స్టార్ నటుడి వారసుడి పెళ్లి సందడి లేటెస్ట్ గా నవీన్ పొలిశెట్టి బాలకృష్ణ అన్ స్టాపబుల్ షోలో పాల్గొన్నాడు. అతనితో పాటు శ్రీలీల కూడా వచ్చింది. తనతో ఉన్న శ్రీలీలను ఇంప్రెస్ చేసేందుకు నవీన్ చాలా ప్రయత్నాలు చేశాడు. ముఖ్యంగా శ్రీలీల మదర్ వచ్చి వెళ్లగా మిగతా విషయాలు ఆమెతో మాట్లాడుతా అన్నారు. కాబోయే అమ్మాయికి శ్రీలీలలో ఉన్న క్వాలిటీస్ ఉండాలని అన్నాడు. ఐతే ఈ షోలో భాగంగా నవీన్ బాలకృష్ణ తోని బతక నేర్చిన వాడివి అనేలా చేసుకున్నాడు. అలా ఎందుకు అన్నారంటే.. ఇంటర్వ్యూలో భాగంగా జాన్వి కపూర్, శ్రీలీలలో ఇష్టమైన హీరోయిన్ ఎవరు అని బాలకృష్ణ అడిగారు. దానికి నవీన్ సమాధానం ఇస్తూ ఇంద్రుడి కూతురు లాంటి శ్రీలీల అని సమాధానం ఇస్తాడు. ఐతే బాలకృష్ణ మరి జాన్వి అంటే ఇంద్రుడి రెండో కూతురు అంటాడు. అప్పుడు అవాక్కయిన బాలయ్య ముంబై వెళ్లి బతక నేర్చిన వాడివని.. గాడ్ బ్లెస్ యు అని అన్నారు. అంతేకాదు ఈ షో ఎంట్రీతోనే బాలయ్య మీద ఒక కవిత చెప్పి ఆయన్ను ఇంప్రెస్ చేశాడు. షో మొత్తం తన కామెడీతో మెప్పించాడు. అతను హీరో అయ్యాక తన మదర్ ఫంక్షన్‌కి వెళ్లి కావాలని జాతిరత్నాలు పాట పెట్టి ఇది మా వాడి పాటే అని చెబుతుందని ఎలాంటి ఫిల్టర్స్ లేకుండా మాట్లాడాడు. ఏది ఏమైనా నవీన్, శ్రీలీల అటెండ్ అయిన ఈ అన్ స్టాపబుల్ ఎపిసోడ్ ప్రేక్షకులను సూపర్ ఎంటర్టైన్ చేసింది. నవీన్ నెక్స్ట్ సినిమా అనగనగా ఒకరోజు సినిమా చేస్తున్నానని ఐతే ఆడియన్స్ పెట్టే మొత్తానికి ఒక మంచి సినిమా అందించాలని కాస్త లేట్ చేస్తున్నానని అన్నాడు నవీన్. అంతేకాదు తనకు జరిగిన యాక్సిడెంట్ వల్ల 8 నెలలు బెడ్ మీద ఉన్నానని చెప్పి ఆడియన్స్‌కు షాక్ ఇచ్చాడు.

# రామ్ చరణ్ ఆటపై ఏంటీ కన్ఫ్యూజన్!



ఆర్సీ 16 షూటింగ్ పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మైసూర్ లో పది రోజుల షెడ్యూల్ కూడా పూర్తయింది. ఇందులో రామ్ చరణ్-జాన్వీ కపూర్ లపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. తాజాగా తదుపరి మరో చిన్న షెడ్యూల్ హైదరాబాద్ బూత్ బంగ్లాలో ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. వచ్చే వారం నుంచి ఈ షూట్ ఉంటుందని తెలిసింది. ఇందులోనూ రామ్ చరణ్ పాల్గొండాటు. ఇదే సమయంలో క్రికెట్ గ్రౌండ్ లాంటి సెట్ కూడా రెడీ చేస్తున్నారుట. స్టార్ నటుడి వారసుడి పెళ్లి సందడి ఇప్పటికే ఈ సినిమా స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ స్టోరీ అని చాలా కాలంగా ప్రచారంలో ఉంది. కబడ్డీ, కుస్తీ ఆట నేపథ్యమని ప్రచారంలో ఉంది. తాజాగా క్రికెట్ స్టేడియం సెట్ అనడంతో? క్రికెట్ బ్యాక్ డ్రాపా? అన్న సందేహం వ్యక్తమ వుతుంది. అయితే ఆ స్టేడియం కేవలం ఒక సీన్ కోసం మాత్రమేనని..క్రికెట్ నేపథ్యం కాదని వినిపిస్తుంది. మరి ఇందులో వాస్తవం తెలియాల్సి ఉంది. బూత్ బంగ్లాలో డిసెంబర్ 10 నుంచి ఈ చిన్న షెడ్యూల్ స్టార్ట్ అవుతుందిట. అటుపై క్రికెట్ స్టేడియం సీన్ తీస్తారని సమాచారం. బూత్ బంగ్లా షెడ్యూల్ అనంతరం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' ప్రచారం పనుల్లో పాల్గొంటాడని తెలిసింది. 'గేమ్ ఛేంజర్' జనవరి 10న రిలీజ్ చేస్తున్నారు. ఈలోగా చరణ్ ఆ సినిమా డబ్బింగ్ పనులు కూడా పూర్తిచేయాలి. అలాగే రిలీజ్ వరకూ ప్రచారంలోనూ పాల్గొనాలి. అయితే ఈ సినిమా ప్రచారం ఎక్కడెక్కడ నిర్వహిస్తారు? అన్నది తెలియాలి. 'గేమ్ ఛేంజర్' రిలీజ్ అనంతరం చరణ్ పూర్తి స్థాయిలో ఆర్సీ 16కి డేట్లు కేటాయిస్తాడని అప్పటి నుంచి బుచ్చిబాబు లాంగ్ షెడ్యూల్స్ వేస్తున్నట్లు సమాచారం. ఆర్సీ 16 కూడా వచ్చే ఏడాది రిలీజ్ చేయాలన్నది బుచ్చిబాబు ప్లాన్. ఇప్పటికే రెహమాన్ నుంచి నాలుగు పాటల్ని తీసుకున్నాడని సమాచారం. రెహమాన్ మరో వైపు మ్యూజిక్, ఆర్ఆర్ పనుల్ని కూడా మొదలు పెట్టారని తెలిసింది. ఈ చిత్రం తరువాత మళ్లీ సుకుమార్‌తో రామ్ చరణ్ చిత్రం పట్టాలెక్కుతుంది.

# ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లలో మూడో స్థానానికి దిగజారిన టీమిండియా..!



**ఆస్ట్రేలియా-నవభూమి:** ఆస్ట్రేలియాతో జరిగిన అడిలైడ్ టెస్టులో టీమిండియా ఘోర పరాజయం పాలైంది. దాంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టిక జట్టు మూడో స్థానానికి పడిపోయింది. పెర్త్ టెస్ట్‌లో విజయం అనంతరం టీమిండియా అగ్రస్థానంలో కొనసాగిన విషయం తెలిసిందే. ఓవల్ మైదానంలో జరిగిన టెస్ట్‌లో రోహిత్ సేన 10 వికెట్ల తేడాతో ఓటమిపాలై మూడో స్థానానికి చేరింది. పెర్త్ టెస్ట్‌లో ఓటమి తర్వాత ఆసిస్ అద్భుతంగా పునరాగమనం చేసింది. డే-నైట్ టెస్టులో భారత్‌ను ఓడించి ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. రెండో టెస్టు మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 180 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 337 పరుగులు చేసి 157 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. భారత్ రెండో ఇన్నింగ్స్ 175 పరుగులకు కుప్పకూలిపోయింది. రోహిత్ సేన 18 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. 19 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా సాధించింది. ఆస్ట్రేలియాపై భారత్ ఓటమి తర్వాత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనరల్ రేసు ఆసక్తికరంగా మారింది. ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ముందు.. న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 0-3తో సొంతగడ్డపై కోల్పోయింది. ఈ క్రమంలోనే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరాలంటే టీమిండియా 4-0 తేడాతో ఆస్ట్రేలియాను ఓడించాల్సిన అవసరం ఏర్పడింది. పెర్త్ టెస్ట్‌లో విజయంతో అవకాశాలు మెరుగయ్యాయి.

# అడిలైడ్ టెస్ట్‌లో 10 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం..



**న్యూదిల్లీ-నవభూమి:** అడిలైడ్ టెస్ట్‌లో ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా పది వికెట్ల తేడాతో టీమిండియాపై ఘన విజయం సాధించింది. ఐదు టెస్ట్‌లో సిరీస్‌లో 1-1తో సమం చేసింది. తొలి టెస్ట్‌లో అద్భుతమైన ఆటతీరుతో గెలుపొందిన జట్టు.. రెండో డే-నైట్ టెస్ట్‌లో అటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోను టీమిండియా చేతులెత్తేసింది. అయితే, ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య కేవలం రికార్డు స్థాయిలో అత్యంత తక్కువ సమయంలోనే ఈ మ్యాచ్ ముగిసింది. ఈ టెస్ట్‌లో అటు బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌తోనూ అద్భుత ప్రదర్శన చేసిన ఆస్ట్రేలియా.. టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఇక మూడో టెస్ట్ డిసెంబర్ 14 నుంచి బ్రిస్బేన్‌లో జరగనుంది. రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 18 పరుగుల లక్ష్యం బరిలోకి దిగింది. వికెట్ నష్టపోకుండా 19 పరుగులు చేసి.. లక్ష్యాన్ని చేరుకున్నది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా (9), నాథన్ మెక్‌స్వీనీ (10) పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. ఇదిలా ఉండగా.. భారత్ రెండో ఇన్నింగ్స్ 175 పరుగులకే కుప్పకూలింది.

# అడిలైడ్ టెస్ట్‌లో కుప్పకూలిన టీమిండియా.. 175 పరుగులకే రోహిత్ సేన ఆలౌట్..



**ఆస్ట్రేలియా-నవభూమి:** బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా ఆలౌట్ అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకు ఆలౌట్ అయిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో 175 పరుగులకు రోహిత్ సేన కుప్పకూలింది. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ మరోసారి బాల్‌తో అద్భుత ప్రదర్శన చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఐదువికెట్ల కూల్చి టీమిండియాను హడలెత్తించాడు. ప్రస్తుతం టీమిండియా ప్రస్తుతం ఆస్ట్రేలియా ముందు కేవలం 18 పరుగులు విజయ లక్ష్యం నిర్దేశించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 128 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయిన విషయం తెలిసిందే. మూడోరోజు ఆట మొదలయ్యే సరికి.. భారత జట్టు ఇంకా ఆస్ట్రేలియా కంటే 29 పరుగులు వెనుకబడి ఉంది. ఆట ముగిసే సమయానికి రిషబ్ పంత్ 28 పరుగులతో, నితీష్ రెడ్డి 15 పరుగులతో క్రీజులో ఉన్నారు.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**